వాసిలి నా రచనలకు పై విద్యార్థుల

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 203 పేజీలు : 10+4 వెల : 6.50

కృష్ణనీరు సాగుకు వద్దు.. తాగడానికే: కెఆర్ఎంబి

2598 మద్యం దుకాణాలకు ముగిసిన లక్కీ డ్రా

7లో

## కామారెడ్డి పారిపోయిన సిఎంకు ఓటమి ఖాయం



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో రేవంత్‌రెడ్డి

### ఇక విజయం కాంగ్రెస్‌దే..

### మూడింట రెండు వంతుల సీట్లు వస్తాయి: రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరుగబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట రెండొంతుల స్థానాలలో ఖచ్చితంగా విజయం సాధిస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం గాంధీ భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో ఓడిపోతానని సింఎ కెసిఆర్ బలంగా నమ్ముతున్నారని అందుకే కామారెడ్డికి పారిపోయి పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు.. ఆయన రెండు నియోజకవర్గాల్లో ఓడిపోతారని జోస్యం చెప్పారు. ఒక మైనార్టీ షబ్బీర్ అలి ని టార్గెట్ చేయడం కుట్ర అని ఆయన ఆరోపించారు. మైనార్టీల పట్ల ఆయన ఎంతటి వ్యతిరేకత వైఖరి వుందో రాష్ట్రంలోని మైనార్టీలు గమనించాలని రేవంత్ కోరారు. చింతమడక ఉన్న సిద్దిపేటకు వెళ్ళకుండా, పక్కనే ఉన్న కొడుకు సిరిసిల్ల నియోజకవర్గం కు పోయి పోటీ చేయకుండా కామారెడ్డికి వెళ్ళి పోటీ చేయడం మైనార్టీలను అవమాన పరచడమే కదా అని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మైనార్టీలు ఈ విషయం నిశితంగా గమనిస్తున్నారని రేవంత్ అన్నారు. షబ్బీర్ అలీ 1989 నుంచి చెన్నారెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ మంత్రి వర్గంలో పనిచేసి రాష్ట్రంలో ఎనలేని సేవ చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులం అందరం కలిసి నాతో సహా కామారెడ్డి వెళ్ళి షబ్బీర్ అలీ విజయం కోసం కృషిచేస్తామని గతంలో కల్వకుర్తిలో ఎన్‌టిఆర్‌కు పట్టిన గతే ఇక్కడ కెసిఆర్‌కు పడుతుందని మైనార్టీనేత షబ్బీర్ అలీ చేతిలో ఓటమి పాలవడం ఖాయమని ఆయన చెప్పారు. 12.03కు మంచి ముహుర్తం జాబితా ≫2

## రేపు కేబినెట్ విస్తరణ? రేసులో మహేందర్‌రెడ్డి

3లో



సోమవారం తెలంగాణ భవన్‌లో అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

# రెండు చోట్ల పోటీకి కెసిఆర్ రెడీ

### 95 నుంచి 105 స్థానాలు మావే..

### గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కూడా పోటీచేస్తున్న సిఎం కెసిఆర్

### అక్టోబర్ 16న వరంగల్‌లో సింహగర్జన సభ.. అక్కడే మేనిఫెస్టో విడుదల

### 115 మంది అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** రాష్ట్ర ప్రగతిని కొనసాగించాలనే అజెండాతోనే ఎన్నికలకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఇతర పార్టీలకు ఎన్నికలు పొలిటికల్ గేమ్ అని, బిఆర్ఎస్‌కు మాత్రం పవిత్ర యజ్ఞమని పునరుద్ఘాటించారు. 95 నుంచి 105 స్థానాలు గెలిచి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో అసెంబ్లీ ఎన్నికలకు 115 స్థానాల్లో అభ్యర్థుల్ని ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్... పార్టీ అజెండా,ఎన్నికల మేనిఫెస్టో విడుదలపై స్పష్టత ఇచ్చారు. ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థులను తెలంగాణ ప్రజలు గెలిపించాలన్నారు. ఉజ్వలమైన ఉత్కృష్టమైన తెలంగాణ సాధనలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థుల్ని స్వీకరించాలని ప్రజల్ని కోరారు. అక్టోబర్ 16న వరంగల్‌లో జరిగే సింహగర్జన వేదిక ఎన్నికల ప్రణాళిక విడుదల చేస్తామని ప్రకటించారు. మజ్లిస్‌తో స్నేహం కొనసాగుతుంది, చెట్టాపట్టాలేసుకుని ఉంటాం అని కెసిఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలాగో గెలుస్తాం, 17 పార్లమెంట్ స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. బిఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు 2014 నుంచి స్నేహ భావంతో ఉన్నాయని,కలిసి పోటీ చేస్తామన్నారు. హైదరాబాద్,రంగారెడ్డి జిలాల్లో 29 సీట్లు క్వీన్ స్వీప్ చేస్తామని పేర్కొన్నారు. కొత్త రాష్ట్రమైనప్పటికీ, వనరులు ≫2

### టిక్కెట్లు రానివారికి వేరే అవకాశాలు ఉంటాయి..

మిగిలిన 4 సీట్లు నాలుగు రోజుల్లో ఖరారు: ముఖ్యమంత్రి 7లో

### సిద్దిపేటలో హరీష్ అడ్రస్ గల్లంతు చేస్తా

మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ.. లేకుంటే స్వతంత్రంగా బరిలోకి: మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హెచ్చరిక 6లో

### బరిలోకి గెలుపు గుర్రాలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు21:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమర శంఖం పూరించారు. తమ పార్టీ తరఫున బరిలో నిలవబోయే గెలుపు గుర్రాల మొదటి జాబితాను సోమవారం మధ్యాహ్నం తర్వాత ముహూర్త సమయం ప్రకారం విడుదల చేశారు. తొలి జాబితాలోనే ఏకంగా 115 మంది అభ్యర్థులకు టిక్కెట్లు ఖరారు చేశారు. కెసిఆర్ జాబితా ప్రకటనతో... రాష్ట్రంలో ఎలక్షన్ సైరన్ మోగినట్లయింది. ఈ దఫా సిట్టింగ్‌ల్లో చాలా మందికి చోటు దక్కనే అంచనాలను తారుమారు చేస్తూ స్వల్ప మూర్పులు ≫2



## చంద్రుని దక్షిణ ధృవం ఇలా ఉంది..

### విక్రమ్ లాండర్ తీసిన చిత్రాలు

### ఎక్కడ దిగాలని అన్వేషణ

**శ్రీహరికోట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ 3 లోని విక్రమ్ లాండర్ జాబిల్లి దక్షిణ ధృవం మీద దిగక ముందే పరిశోధన మొదలు పెట్టింది. చీకటి ప్రదేశంలో ఫోటోలుతీసి భూ కేంద్రాలకు పంపించింది. అక్కడ గోతులు, మిట్ట ప్రాంతాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుతం సాఫీగా వున్న ప్రదేశాన్ని అన్వేషిస్తోంది. మిట్ట పల్లాలు లేని సురక్షిత ప్రదేశంలో దిగడానికి సిద్ధమవుతోంది. అలా క్షేమంగా దిగితే రష్యా వారి లూనా 25 లాగా కాకుండా మనం చరిత్ర సృష్టించడం ఖాయంగా ఇస్రో వర్గాలు అంటున్నాయి.

## 'రియల్' వ్యాపారిగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వం



నిర్మల్‌లో సోమవారం మహేశ్వర్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు

### నిమ్మరసం ఇచ్చి మహేశ్వర్ రెడ్డి దీక్ష విరమింపజేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలో వారం రోజులుగా బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జీవో 220కి వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దీక్షను కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వర్ రెడ్డితో పాటు నిర్మల్ జిల్లా యువత, రైతులు చేస్తున్న పోరాటం అభినందనీయం మీ కృషి కారణంగానే ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది. మిత్రుడు మహేశ్వర్ రెడ్డి ధైర్యంగా నిర్మల్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను ఎదిరించేందుకు అమరణ నిరహార దీక్ష చేపట్టారు. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నిర్మల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ భూమి ఎమ్మెల్యే కుటుంబసభ్యుల భూ వ్యాపారానికి కావాలా? నిర్మల్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కొన్ని రోజులు వెనక్కు తీసుకున్నట్లు నాటకాలాడి మళ్లీ.. తెరపైకి తీసుకొచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు వాళ్ళ ప్రభుత్వం మరోసారి రాదని అర్థం కవడంతోనే ఆదరబాదరాగా ఈ జీవోను తీసుకొచ్చి ఆర్థికంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రమంతా ఇదే సమస్య కొనసాగుతుంది. అధికార పార్టీ నాయకుల అక్రమ భూదంధాలు కొనసాగుతున్నాయి. అసైన్డ్ భూములు, గ్రామ కమతాలు.. ఇలా ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేస్తున్నారు. ధరణి పోర్టల్‌లో అక్రమంగా ఇలాంటి భూములను తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ధరణి పోర్టల్ ప్రజలకు గుదిబండగా మారింది. ధరణి కారణంగా అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇవన్నీ కేసిఆర్ కుటుంబం చేసిన హత్యలే. కేసిఆర్ కుట్రపూరిత ఆలోచనలతోనే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నిర్మల్‌లో కూడా 260 ఎకరాల ప్రభుత్వ భూమిని మంత్రి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అమ్మేసిందా ప్రభుత్వమే చెప్పాలి. ఎవరి జాగీరని అమ్మారు. ఇదేమైనా నిజాం రాజ్యామా? ఇష్టారాజ్యాంగా అమ్మేస్తారా? వేలాది కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధిక ధరలకు బడా పారిశ్రామివేత్తలకు అమ్మేస్తున్నారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ పేరుతో ఎలా రైతులకు అన్యాయం చేయాలనుకుంటే అన్నదాతలు ఎలా తిరగబడ్డారో మనం చూశాం నిర్మల్‌లోనూ మంత్రి కనుసన్నలో జరుగుతున్న అన్యాయాన్ని నిర్మల్ ప్రజలు ఎదిరించారు. రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ కంపెనీలుగా మార్చారు. తండ్రి కొడుకులు, బ్రోకర్లుగా మారి ఈ భూములను అమ్మేస్తున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్ ≫2



హైదరాబాద్‌లో సోమవారం మీడియాతో జావ్డేకర్

## కాళేశ్వరం పేరుతో భారీగా అవినీతి

### తప్పిదాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు..

### బిజెపి ఎన్నికల ఇన్‌ఛార్జి ప్రకాష్ జావ్డేకర్

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జవదేకర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం అవినీతిపై ఎప్పుడో చర్యలు ప్రారంభం అయ్యాయన్నారు. కెసిఆర్ వల్ల ప్రజలకు జరిగిన నష్టానికి ప్రతి అంశంలో న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వ తప్పిదాలను, వైఫల్యాలను ప్రశ్నించే విపక్షాలపై అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. నీళ్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. నిధుల పేరుతో తెలంగాణను రూ.5లక్షలకోట్లకు అప్పుల పాలు చేశారన్నారు. నియామకాలు, కేవలం కెసిఆర్ కుటుంబానికే వచ్చాయన్నారు. కెసిఆర్ పర్యటనకు వెళ్తే బిజెపి నేతలను అరెస్టు చేస్తున్నారన్నారు. బిజెపి తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో చాలా మంది నేతలు బిజెపిలోచేరబోతున్నారని, ఎవరెవరు చేరుతారో ఈనెల 27న మీరే చూస్తారన్నారు. రాష్ట్రంలో అదనంగా 18లక్షల ఎకరాల నీరు అందిస్తారన్న ఉద్దేశ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు వేగంగా అనుమతులు ఇచ్చామన్నారు. అన్ని నిబంధనల ప్రకారమే కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా ఏంచేయాలో చేసి చూపిస్తామన్నారు.

## బిఆర్ఎస్‌కు రేఖానాయక్ గుడ్‌బై

2లో



సోమవారం తిరుమలలో మైనంపల్లి

## ఏ క్షణమైనా మైనంపల్లిపై బిఆర్ఎస్ చర్యలు

### ఆయనపై మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు21:** తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ ఖండించారు. మంత్రిపై మైనంపల్లి వ్యాఖ్యలు సరికాదని, తామంతా ≫2

## హైదరాబాద్ శివార్లలో బాలికపై సామూహిక అత్యాచారం

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 21 ప్రభాతవార్త:** కత్తులతో బెదిరించి ఓ మైనర్ బాలికపై నిందతులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన హైదరాబాద్ శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. తిరుమలగిరి లాడ్‌బజార్‌కు చెందిన తల్లిదండ్రులు లేని మొత్తం ఆరుగురు గల అన్నదమ్ములు, అక్క చెల్లెలు ఉన్న ఓ కుటుంబం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందనవనంకు వచ్చి నివసిస్తున్నది. ఈ కుటుంబంలోని ఓ మైనర్ బాలిక ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తున్నది. అయితే బాలికపై కన్నేసిన ఎనిమిది మంది యువకులు సోమవారం సాయంత్రం కత్తులతో బెదిరించి వారు ఉంటున్న అపార్ట్‌మెంట్ పైకి తీసుకెళ్ళి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. జరిగిన సంఘటనతో రోదిస్తున్న బాధితురాలిని గమనించిన సోదరి విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయించింది. దీంతో కేసును నమోదు చేసుకున్న పోలీసులు బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిందితుల ఆచూకీ కోసం ఏడు బృందాలను ఏర్పాటు చేసి రంగంలో దింపారు. కాగా మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం సాయంత్రం సందర్శించిన రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ జరిగిన ఘటనపై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి నిందితులను సాధ్యమైనంత త్వరలో అరెస్టు చేయాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్‌తో కామ్రేడ్ల పొత్తు లేదు..

### కలిసి పోటీ చేయనున్న సిపిఎం, సిపిఐ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 115 అసెంబ్లీ స్థానాలకు సీట్లను ప్రకటించిన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీలతో బీఆర్ఎస్ పొత్తు లేదని తేటతెల్లమైంది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందా? లేదా? అనేది ఆ పార్టీనే చెప్పాలని ఇప్పటి వరకు చెప్పిన సీపీఐ, సీపీఎం పార్టీలు సోమవారం ప్రకటించిన సీట్లతో పొత్తులు ఉండవని స్పష్టమైనట్టు చెబుతున్నాయి. సీపీఐ, సీపీఎం పార్టీలతో ఎన్నికల పొత్తు ఉంటుందని మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. ఆ తరువాత కూడా కొన్ని సందర్భా ల్లో మీడియా అడిగిన ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు పొత్తులు ఉంటాయని చెప్పిన సందర్భాలే ఉన్నాయి. అయితే సీపీఎం, సీపీఐ పార్టీలు తాము బలంగా ఉన్న సీట్లలో తాము పోటీ చేస్తామని.. మిగిలిన సీట్లలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్ధతు ఇస్తామని.. ప్రత్యక్షంగా ఎన్నికల క్యాంపెయిన్‌లో పూర్తిస్థాయిలో తమ కార్యకర్తలు పాల్గొంటారని ఇరు పార్టీల నేతలు బీఆర్ఎస్‌కు స్పష్టం చేశాయి. అయితే మునుగోడు ఉప ఎన్నిక అనంతరం జరిగిన సమావేశాల్లో ప్రాథమికంగా సీపీఎం, సీపీఐ పార్టీలు తాము ఐదు సీట్ల చొప్పున అడిగాయి. సీపీఎం అడిగిన 5 అసెంబ్లీ స్థానాల్లో మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం, పాలేరు, మధిర ఉన్నాయి. ఇక సీపీఐ అడిగిన 5 అసెంబ్లీ స్థానాలు మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్, బెల్లంపల్లి ఉన్నాయి. అయితే ఇన్ని సీట్లు ఇవ్వడానికి బీఆర్ఎస్ సిద్ధంగా లేదు. రెండు వామపక్ష పార్టీలకు ఒక అసెంబ్లీ స్థానం ఇచ్చి, రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని ప్రాథమికంగా జరిగిన చర్చల్లో మాట్లాడుకున్నట్టు పార్టీల వర్గాలు చెబుతున్నాయి. అయితే రెండు పార్టీలు కూడా ఒక ఎమ్మెల్యే సీటు కాదని కనీసం మూడు సీట్లు ఇవ్వాలని కోరాయి. అలా కోరిన వాటిలో సీపీఎం కోరిన మూడు స్థానాలు మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం ఉన్నాయి. ఇక సీపీఐ కోరిన మూడు స్థానాల్లో మునుగోడు, వైరా, ≫2



సోమవారం హైదరాబాద్‌లో హైకోర్టు సిజె జస్టిస్ అలోక్ అరాధేతో భేటీ అయిన సిఎం కెసిఆర్

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కెసిఆర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భేటీ అయ్యారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా కోర్టులో మౌలిక వసతుల కల్పన,సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్ కోషి, జస్టిస్ అభినంద్ కుమార్ షావలి, జస్టిస్ వినోద్‌కుమార్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తిరుమలాదేవి, న్యాయశాఖ కార్యదర్శి తిరుమలాదేవి తదితర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెండు చోట్ల పోటీకి కెసిఆర్ రెడీ

≫ తక్కువగా ఉన్నప్పటికీ,అందరి అంచనాల్ని తలకిందులు చేస్తూ వజ్రంలా తెలంగాణను తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అభివృద్ధికి కొలమానంగా చూసే తలసరి ఆదాయం,తలసరి విద్యుత్ వినియోగంలో అగ్రస్థానంలో నిలిచామని గుర్తు చేశారు. ఈ ప్రగతిని కొనసాగించాలనే అజెండాతో ఎన్నికలకు వెళుతున్నామని... 95 నుంచి 105 స్థానాలు గెలుస్తున్నామని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. 9 ఏళ్లలో మేనిఫెస్టోలో చెప్పని అనేక పథకాల్ని అమలు చేశామని కెసిఆర్ గుర్తు చేశారు. ఎన్నికల ముంగిట రుణమాఫీ సహా వివిధ హామీలు అమలు చేయడంలో తప్పేంటని మాది సన్యాసుల మఠం కాదు కదా, రాజకీయ పార్టీ ఎన్నికల ముందు కూడా పథకాలు ప్రవేశపెడతాం దానిలో తప్పేముందీ? మాకు రాజకీయ వ్యూహం ఉంటుంది కదా అని తెలిపారు. అక్టోబర్ 16న వరంగల్‌లో జరిగే సింహగర్జన వేదికగా ఎన్నికల ప్రణాళిక విడుదల చేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్,బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తే... దెయ్యాలు వేదం వల్లినట్లు ఉందని ఆయన దుయ్యబట్టారు. ఇప్పుడు ఎన్నికల్లో ప్రజలే తేల్చుతారని స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, సీనియర్ నేత ప్రకాశ్ జవడేకర్‌పై సిఎం కెసిఆర్ తీవ్రంగా తప్పుపట్టారు.
ఈసారి అభ్యర్థుల్లో పెద్దగా మార్పులు,చేర్పులు చేయలేదని సిఎం కెసిఆర్ తెలిపారు. కానీ 7స్థానాల్లో మాత్రమే అభ్యర్థులు మార్చినట్లు వివరించారు. కోరుట్ల,ఉప్పల్,వేములవాడ,బోథ్, ఖానాపూర్,ఆసిఫాబాద్, వైరాలో సిట్టింగ్ అభ్యర్థులను మారుస్తున్నట్లు కెసిఆర్ తెలిపారు. ఇదే సమయంలో నాలుగు స్థానాలకు అభ్యర్థుల ప్రకటనను నిలిపివేశామని కెసిఆర్ పేర్కొన్నారు. ఇందులో నర్సాపూర్, నాంపల్లి, జనగామ,గోషామహల్ స్థానాలు ఉన్నాయి. ఈసారి కెసిఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. సిట్టింగ్ స్థానం గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు కోరినందునే తాను కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నానని... మరే ఇతర కారణం లేదని కెసిఆర్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

22-8-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
షష్ఠి రా.09-50; స్వాతి తె.04-21
వర్జ్యం ఉ.9-11 ల 10-51
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృషభం:** సామాన్య ధన లాభం. ఆచి తూచి వ్యవహరించడం శ్రేయస్కరం.

**మిథునం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. క్రయ-విక్రయాలు యథాతథం.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** మనస్పర్థలకు అవకాశం. ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** సంయమనం పాటించండి. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మకరం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులధికం. వ్యాపారులకు యథాతథం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# సిఎంకు ఓటమి ఖాయం

≫ విడుదల చేస్తారని ప్రచారం జరిగితే ఆ సమయంలో లిక్కర్ డ్రా మొదలైందని కెసిఆర్‌కు ఏది ప్రాధాన్యతో ప్రజలు అర్థం చేసుకోవాలని అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆయన ఖరాఖండిగా చెప్పారు. మా రెండు లక్షల రుణమాఫిని ఎద్దేవా చేసే కెసిఆర్ ఒకటి గుర్తుపెట్టుకోవాలి మేం ఉచిత కరెంటు ఇస్తామంటే గతంలో ఒకాయన కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవడానికి ఉపయోగపడుతాయని అనేవారని గుర్తుచేశారు. లక్షరూపాయల రైతు రుణమాఫీ అని 99999 రూపాయలు బ్యాంకులో వేసి రైతుకు వడ్డీ భారం పెంచిన దగుల్బాజీ అంటూ రేవంత్ నిందించారు. 50 ఏళ్ళలో కాంగ్రెస్ ఏం చేసింది అని కెసిఆర్ ప్రశ్నిస్తుంటారు కదా నాగార్జున సాగర్ కట్టింది మీతాత అని ప్రశ్నించారు. 12500 గ్రామపంచాయతీలకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ కాదా? నీ చింత మడకకు బడికట్టింది కాంగ్రెస్. ఔటర్ రింగ్ రోడ్డు మెట్రో నిర్మించింది కాంగ్రెస్. జనసాంద్రత కలిగిన ప్రదేశాల నుంచి ప్రజల సౌకర్యం కోసం మెట్రో వేసింది కాంగ్రెస్ నీ బంధువుల భూముల విలువ పెంచుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు నుంచి మెట్రో వేసేది నీవు అని దుయ్యబట్టారు. పేదలకు ఉపయోగకరంగా కాకుండా రియల్ వ్యాపారులకు ఉపయోగపడేలా మెట్రో వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఏం చేసిందని అడగటానికి నీకు సిగ్గువుందా? 80వేల పుస్తకాలు చదివిన నీ జ్ఞానం ఇదేనా ? 2014 ముందు తెలంగాణకు జరిగిన సమైక్య పాలన పాపంలో నువ్వుప్రత్యక్ష భాగస్వామివి. ఆ పాపాలకు కారణం నువ్వే, 2004వరకు టిడిపిలో మంత్రిగా 2004నుంచి కేంద్ర మంత్రిగా వుండి చేసిన పాపాలే. తెలంగాణలో 50 ఏళ్ళు కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పై మేం చర్చకు రడి. 23లక్షల కోట్లతో నువ్వు తెలంగాణలో చేసిన అభివృద్ధిపై చర్చచేద్దాం మూడు పంటలు అంటున్నావు మరి రైతు బంధు మూడు పంటలకు ఇవ్వడంలేదని ఆయన నిలదీశారు. కెసిఆర్ నోరు తెరుస్తే అన్ని పచ్చి అబద్ధాలే. చివరకి ఆయన తలితండ్రుల పేరు కూడా అబద్ధం చెపుతారేమే అని అన్నారు.కెటిఆర్ ఔటర్ రింగ్ రోడ్డ ఒప్పొందమైన అగ్రిమెంట్ కాగానే విదేశాలకు వెళ్ళి అక్కడ పెట్టుబడి పెట్టడానికి వెళ్ళాడు. ఏ ప్రతిష్టాత్మక లాభదాయక కంపెనీలతో ఒప్పొందం కుదరగానే విదేశాలకు కెటిఆర్ వెళ్తాడు. పేదమూతి బోడలింగం విదేశాలకు రావాలని ఎవరు కోరకపైనా వెళ్ళుతాడు. కెటిఆర్ ఇటీవల సిరిసిల్లలో నేను పైసలు పంచ మందు పంచ ఓటు వేయాలి, కెటిఆర్ మాటకు సవాల్ స్వీకరిస్తాం, కెసిఆర్ కూడా ఆయనకు ఇష్టమైన యాదగిరి నరసింహుడి వద్దకో, నాంపల్లి దర్గా, మెదక్ చర్చిల ప్రమాణం చేయాలని ఆయన కోరారు. 2014 నుంచి చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు బి ఆర్ ఎస్ అడగాలి పైసలు పంచకుండా మందు పంచకుండా ఓట్లు అడగాలి. కొడుకు చెప్పిన మాటను కెసిఆర్ సవాల్‌గా స్వీకరించాలి. అమరవీరుల స్థూపం వద్దకు పోదాం అక్కడ ప్రమాణం చేయాలి కెసిఆర్ అని అన్నారు. అయినా కెసిఆర్‌కు అమరవీరులు ఓ లెక్కా తెలంగాణ కోసం బలిదానం చేసిన అమరుడు శ్రీకాంతాచారి తల్లి ని కూచోబెట్టకుండా వంగపెట్టి మాట్లాడుతుండు ఎంత బలుపు కెసిఆర్‌ది. శ్రీకాంతచారి అమ్మను నించోబెట్టి అవమానం పరిచాడు. శ్రీకాంత చారి కుటుంబంను ఆమె బానిసలాగా వొంగబెట్టిండు. దొర ఏందిరో అని వాని పీకుడేందిరో అని గద్దర్ అన్న పాడిండుండు. బండి యాదగిరి పాటలెక్క సూర్యపేట నుంచి ఘోరి కడుతామని హెచ్చరించారు. విలేఖరుల సమావేవంలో షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్ యాదవ్, మల్లురవి తదితరులు పాల్గొన్నారు.
బాన్సువాడ, వర్ధన్నపేట, ముథోల్ నియోజకవర్గాల చెందిన బిఆర్ఎస్ పార్టీ నేతలు సోమవారం టిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాన్సువాడ జిల్లా డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగారెడ్డి, ముథోల్ నియోజకవర్గంలో సర్పంచ్‌లు వార్డుమెంబర్లు పార్టీలో చేరినారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్ళు ఇద్దామని రేవంత్ తెలిపారు. రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేసుకొందామని ఆయన హామి ఇచ్చారు, రెండులక్షల రుణం రైతులకు మాఫీ చేస్తామని తెలిపారు. గ్రామాల్లో తిరగండి తిరుగబడుదాం తరిమికొడుదాం అంటూ గడపగడపకు వెళ్ళండి ఆయన కార్యకర్తలను కోరారు,

# 'రియల్' వ్యాపారిగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వం

≫ తరాల కోసం భూముల అవసరం లేదా ? హైదరాబాద్‌లో రాంజీ గోండు పేరు మీద ట్రైబల్ మ్యూజియం కడతాం డబ్బులు ఇవ్వమంటే స్థలం ఇవ్వరు గిరిజనుల మీద రాంజీగొండు మీద సర్కారుకు ఎంత ప్రేమ ఉందంటే అది పావు ఎకరమే ఇతర ప్రభుత్వాలు గిరిజన మ్యూజియంలకు 15 నుంచి 20 ఎకరాలు ఇస్తుంటే ఇక్కడ మాత్రం పట్టింపులేదు. అదే సమయంలో ప్రభుత్వ భూములను వేలకోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ 9 ఏళ్లుగా దోపిడి చేస్తుంది. అది సరిపోవడం లేదని, మరోసారి అధికారం కావాలని చూస్తుంది. ఈ ప్రయత్నాన్ని, నిర్మల్ జిల్లా ప్రజానీకం,తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలి. ఇక్కడి ప్రజలు చైతన్యవంతమైన ప్రజలు మొదటినుంచి రాంజీ గొండు, కొమురం భీం పోరాటం ఈ ప్రాంత ప్రజలకు స్ఫూర్తి నయా నిజాం కేసీఆర్‌పై పోరాటం చేసేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం ఇలాంటి వ్యక్తులు, ఇలాంటి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రభుత్వ,ప్రైవేట్ గిరిజన, పోడు భూములుండవు. వాలన్నింటిని దోపిడి చేసి గుండాయిజంతో మన నోర్లు మూయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన ఏ హామీని కేసీఆర్ సర్కారు అమలు చేయలేదు రైతు రుణమాఫీ ఇవాళ గుదిబండగా మారింది. వడ్డీ కాస్త, చక్రవడ్డీ, బారువడ్డీ పెరిగి.. రైతుల నడ్డీ విరుగుతుంది. తళితులు, గిరిజనులు, బీసీలకు రావాల్సిన సబ్-ప్లాన్ ఎక్కడకు పోయింది. కులాల పేర్లమీద ఏర్పడిన కార్పొరేషన్లు పనిచేస్తున్నాయా? అని ప్రశ్నించారు.




రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో సోమవారం జరిగిన 9వ సిపిఎ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, తదితరులు

# బిఆర్ఎస్‌తో కామ్రేడ్ల పొత్తులేదు..

≫ హుస్నాబాద్ స్తానాలను కోరాయి. ఈ మూడు సీట్లు కూడా ఇవ్వడానికి బీఆర్ఎస్ అంగీకరించలేదు. ఫైనల్‌గా సీపీఎంకు భద్రాచలం, సీపీఐకి మునుగోడు ఇవ్వడానికి బీఆర్ఎస్ సూచనప్రాయంగా అంగీకరించింది. అయితే సీపీఐ, సీపీఐ మాత్రం కనీసం మూడు స్థానాలు అయినా ఇవ్వాలని పట్టుబట్టాయి. దీంతో తాత్కాలికంగా పొత్తుల చర్చలు మధ్యంతరంగా ముగిశాయి. ఆ తరువాత క్రమంలో పొత్తులపై చర్చలు ముందుకు సాగలేదు. సోమవారం 115 సీట్లు ప్రకటించే వారకు కూడా బీఆర్ఎస్ తమతో సంప్రదించలేదని సీపీఐ, సీపీఎం నేతలు తెలిపారు.

**సీపీఎం, సీపీఐ కలిసే పోటీ..**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసే పోటీ చేయనున్నాయి. రెండు పార్టీలు పొత్తుల ద్వారా కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించాయి. తాము పోటీ చేయని ప్రాంతాల్లో బీజేపీని ఓడించే బలమైన పార్టీలకు తమ మద్ధతు ఇవ్వాలని రెండు పార్టీలు నిర్ణయించినట్లు తెలిసింది. సీపీఐ, సీపీఎం పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా 15 నుంచి 20 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.
పార్టీ జాతీయ కమిటీల విధానాల్లో భాగంగా మతతత్వ బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఎన్నికల్లో వ్యవహారించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం నేడు(మంగళవారం) పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌తో వ్యవహారించాల్సిన విధానంతోపాటు.. ఎన్నికల్లో వ్యవహారించాల్సిన విధానంపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# ఏ క్షణమైనా మైనంపల్లిపై బిఆర్ఎస్ చర్యలు

≫ హరీశ్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు కెటిఆర్ ట్విట్టర్ వేదికగా తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్సీ కవిత సైతం మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించారు. కాగా, జాబితా ప్రకటించిన అనంతరం సిఎం కెసిఆర్ మాట్లాడుతూ మైనంపల్లి పోటీ చేయకపోయినా నో ప్రాబ్లమ్ అని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. కాగా, మైనంపల్లిపై చర్యలు తీసుకునేందుకు బిఆర్ఎస్ సిద్దమవుతోంది. ఏ క్షణమైనా ఆయనను బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయవచ్చనని తెలుస్తోంది.

# బిఆర్ఎస్‌కు రేఖానాయక్ గుడ్‌బై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** బిఆర్ఎస్ టికెట్ ఖానాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు దక్కకపోవడంతో ఆమె భర్త కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. రేపోమాపో ఎమ్మెల్యే రేఖా నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఖానాపూర్(ఎస్టీ) నియోజకవర్గం టిక్కెట్‌ను భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్‌కు సిఎం కెసిఆర్ ఇచ్చారు.

≫ మాత్రమే చేపట్టారు. కేవలం 7 స్థానాల్లో మాత్రమే అభ్యర్థులను మారుస్తున్నట్లు ప్రకటించారు. సీటు సాధించిన అభ్యర్థులు వీరే...

# బరిలోకి గెలుపు గుర్రాలు!

**(ఉమ్మడి ఆదిలాబాద్)**
సిర్పూర్-కోనేరు కోనప్ప
చెన్నూరు(ఎస్సీ)-బాల్కసుమన్
బెల్లంపల్లి(ఎస్సీ)-దుర్గం చెన్నయ్య
మంచిర్యాల-దివాకర్‌రావు
ఆసిఫాబాద్(ఎస్టీ)-కోవాలక్ష్మి
ఖానాపూర్(ఎస్టీ)-జాన్సన్ నాయక్
ఆదిలాబాద్-జోగు రామన్న
బోథ్(ఎస్టీ)-అనిల్ జాదవ్
నిర్మల్-అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
ముథోల్-గడ్డిగారి విఠల్‌రెడ్డి

**ఉమ్మడి నిజామాబాద్)**
ఆర్మూర్-ఆశన్నగారి జీవన్‌రెడ్డి
బోధన్-మహమూద్ షకీల్ అమీర్
జుక్కల్(ఎస్సీ)-హనుమంతు షిండే
బాన్సువాడ-పోచారం శ్రీనివాస్‌రెడ్డి
ఎల్లారెడ్డి-జాజుల సురేందర్
కామారెడ్డి-కె.చంద్రశేఖరరావు (కెసిఆర్)
నిజామాబాద్ అర్బన్-బిగాల గణేష్ గుప్తా
నిజామాబాద్ రూరల్-గోవర్దన్ బాజిరెడ్డి
బాల్కొండ-వేముల ప్రశాంత్‌రెడ్డి

**(ఉమ్మడి కరీంనగర్)**
కోరుట్ల-కల్వకుంట్ల సంజయ్
జగిత్యాల-ఎం.సంజయ్‌కుమార్
ధర్మపురి(ఎస్సీ)-కొప్పుల ఈశ్వర్
రామగుండం-కోరుకంటి చందర్
మంథని-పుట్టామధు
పెద్దపల్లి-దాసరి మనోహర్‌రెడ్డి
కరీంనగర్-గంగుల కమలాకర్
చొప్పదండి(ఎస్సీ)-సుంకె రవిశంకర్
వేములవాడ-చెల్మడ లక్ష్మీ నరసింహారావు
సిరిసిల్ల-కల్వకుంట్ల తారక రామారావు(కెటిఆర్)
మానకొండూరు(ఎస్సీ)-రసమయి బాలకిషన్
హుజురాబాద్-పాడి కౌశిక్‌రెడ్డి
హుస్నాబాద్-వొడితెల సతీష్‌కుమార్

**(ఉమ్మడి మెదక్)**
సిద్దిపేట-తన్నీరు హరీశ్‌రావు
మెదక్-ఎం.పద్మాదేవేంద్‌రెడ్డి
నారాయణఖేడ్-ఎం.భూపాల్‌రెడ్డి
ఆంథోల్(ఎస్సీ)-చంటి క్రాంతి కిరణ్
జహీరాబాద్(ఎస్సీ)-కె.మాణిక్‌రావు
సంగారెడ్డి-చింతా ప్రభాకర్
పఠాన్‌చెరు-గూడెంమహిపాల్‌రెడ్డి
దుబ్బాక-కొత్త ప్రభాకర్‌రెడ్డి
గజ్వేల్-కె.చంద్రశేఖరరావు(కెసిఆర్)

**(ఉమ్మడి రంగారెడ్డి)**
మేడ్చల్-చామకూర మల్లారెడ్డి
మల్కాజ్‌గిరి-మైనంపల్లి హనుమంతరావు
కుత్బుల్లాపూర్-కెపి వివేకానందగౌడ్
కూకట్‌పల్లి-మాధవరం కృష్ణారావు
ఉప్పల్-బండారు లక్ష్మారెడ్డి
ఇబ్రహీంపట్నం-మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
ఎల్బీనగర్-దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
మహేశ్వరం- పి.సబితా ఇంద్రారెడ్డి
రాజేంద్రనగర్-టి.ప్రకాశ్‌గౌడ్
శేరిలింగంపల్లి-అరికెపూడి గాంధీ
చేవెళ్ల(ఎస్సీ)-కాలె యాదయ్య
పరిగి-కొప్పుల మహేశ్వర్‌రెడ్డి
వికారాబాద్(ఎస్సీ)-డాక్టర్ మెతుకు ఆనంద్
తాండూర్-పైలట్ రోహిత్‌రెడ్డి

**(ఉమ్మడి హైదరాబాద్)**
ముషీరాబాద్-ముఠాగోపాల్
మలక్‌పేట్-తీగల అజిత్‌రెడ్డి
అంబర్‌పేట-కాలేరు వెంకటేశ్
ఖైరతాబాద్-దానం నాగేందర్
జూబ్లీహిల్స్-మాగంటి గోపీనాథ్
సనత్‌నగర్-తలసాని శ్రీనివాస్ యాదవ్
కార్వాన్-ఐందాల క్రిష్టయ్య
చార్మినార్-ఇబ్రహీంలోడీ
చంద్రాయణగుట్ట-ఎం.సీతారాంరెడ్డి
యాకత్‌పుర-సామ సుందర్‌రెడ్డి
బహదూర్‌పుర-అలీ బక్రీ
సికింద్రాబాద్-టి.పద్మారావు
సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)-లాస్య నందిత

**(ఉమ్మడి మహబూబ్‌నగర్)**
కొడంగల్-పట్నం నరేందర్
నారాయణ్‌పేట్-ఎస్.రాజేందర్‌రెడ్డి
మహబూబ్‌నగర్-వి.శ్రీనివాస్‌గౌడ్
జడ్చర్ల-సి.లక్ష్మారెడ్డి
దేవరకద్ర-ఆల్ల వెంకటేశ్వర్‌రెడ్డి
మక్తల్-చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
వనపర్తి-సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
గద్వాల్-బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
అలంపూర్(ఎస్సీ)-వి.ఎం.అబ్రహం
నాగర్‌కర్నూల్-మర్రి జనార్ధన్‌రెడ్డి
అచ్చంపేట(ఎస్సీ)-గువ్వల బాలరాజు
కల్వకుర్తి-జి.జైపాల్ యాదవ్
షాద్‌నగర్-అంజయ్య యాదవ్
కొల్లాపూర్-బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**(ఉమ్మడి నల్లగొండ)**
దేవరకొండ(ఎస్టీ)-రమావత్ రవీంద్రకుమార్
నాగార్జునసాగర్-నోముల భగత్
మిర్యాలగూడ-నల్లమోతు భాస్కర్‌రావు
హుజూర్‌నగర్-శానంపూడి సైదిరెడ్డి
కోదాడ-బొల్లం మల్లయ్య యాదవ్
సూర్యపేట-జి.జగదీశ్‌రెడ్డి
నల్లగొండ-కంచర్ల భూపాల్‌రెడ్డి
మనుగోడు-కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
భువనగిరి-పైలా శేఖర్‌రెడ్డి
నకిరేకల్(ఎస్సీ)-చిరుమర్తి లింగయ్య
తుంగతుర్తి(ఎస్సీ)-గాదరి కిషోర్ కుమార్
ఆలేరు-గొంగిడి సునీత

**(ఉమ్మడి వరంగల్)**
స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)-కడియం శ్రీహరి
పాలకుర్తి-ఎర్రబెల్లి దయాకర్‌రావు
డోర్నకల్-రెడ్యానాయక్
మహబూబాబాద్(ఎస్టీ)-బానోత్ శంకర్‌నాయక్
నర్సంపేట-పెద్ది సుదర్శన్‌రెడ్డి
పరకాల-చల్లా ధర్మారెడ్డి
వరంగల్ పశ్చిమ-దాస్యం వినయ్ భాస్కర్
వరంగల్ ఈస్ట్-ఎన్.నరేందర్
వర్ధన్నపేట(ఎస్సీ)-ఆరూరి రమేశ్
భూపాల్‌పల్లి-గండ్ర వెంకటరమణారెడ్డి
ములుగు(ఎస్టీ)-బడే నాగజ్యోతి

**(ఉమ్మడి ఖమ్మం)**
పినపాక(ఎస్టీ)-రేగా కాంతారావు
ఇల్లందు(ఎస్టీ)-బానోతు హరిప్రియ నాయక్
ఖమ్మం-పువ్వాడ అజయ్‌కుమార్
పాలేరు-కందాల ఉపేందర్‌రెడ్డి
మధిర(ఎస్సీ)-లింగాల కమల్‌రాజు
వైరా(ఎస్టీ)-బానోత్ మదన్‌లాల్
సత్తుపల్లి(ఎస్సీ)-సండ్ర వెంకట వీరయ్య
కొత్తగూడెం-వనమా వెంకటేశ్వరరావు
అశ్వారావుపేట(ఎస్టీ)-మెచ్చా నాగేశ్వరరావు
భద్రాచలం(ఎస్టీ)-డాక్టర్ తెల్లాం వెంకట్రావు

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:21/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 863992
2nd Prize Rs.7000/- 27962
3rd Prize Rs.3500/-
04072 07274 25383 44997 53881
66789 91424 93588 97235 98395
4th Prize Rs.200/-
1751 1902 2530 3004 3205 4178 7013
7362 7686 9777
5th Prize Rs.100/-
0980 2010 2541 3242 3981 4214 6965
8837 8920 9330
6th Prize Rs.50/-
0074 1237 3315 4505 6169 7383 8462
0146 1325 3397 4515 6175 7459 8630
0158 1608 3443 4602 6179 7498 8753
0277 1941 3528 4670 6219 7509 9100
0350 2011 3771 4895 6330 7569 9178
0422 2022 3777 4992 6394 7676 9346
0453 2111 3854 5202 6415 7832 9580
0694 2197 3899 5263 6442 7932 9630
0724 2236 3922 5541 6522 8135 9673
0860 2273 3993 5604 6555 8277 9686
0925 2307 4002 5710 6565 8306
0964 2648 4047 5739 6831 8323
0966 2820 4235 5837 7032 8370
1115 3033 4297 5881 7113 8398
1210 3128 4334 6030 7355 8431

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 346237
2nd Prize Rs.7000/- 62632
3rd Prize Rs.3500/-
15276 20667 53449 56091 57453
71099 77858 89173 90563 92668
4th Prize Rs.200/-
4030 4465 4900 5853 6627 6887 8200
8851 9500 9523
5th Prize Rs.100/-
0401 1390 2854 3135 3820 3991 4317
7260 9159 9205
6th Prize Rs.50/-
0092 2014 3989 5581 6907 7852 9186
0117 2034 4025 5632 6937 7889 9193
0129 2064 4064 5645 6977 7904 9399
0266 2183 4249 5649 7183 7914 9408
0420 2297 4588 5657 7195 7969 9458
0424 2423 4691 5685 7203 7999 9584
0716 2587 4784 5732 7340 8016 9782
0965 2696 4834 5832 7415 8060 9860
1013 2971 4977 5837 7423 8063 9862
1105 3366 5065 5969 7633 8088 9922
1184 3439 5088 6022 7702 8471
1465 3484 5104 6037 7711 8758
1557 3773 5314 6071 7772 8788
1895 3779 5380 6185 7787 8936
1952 3797 5472 6666 7828 9092

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:21/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 487193
2nd Prize Rs.7000/- 64707
3rd Prize Rs.3500/-
01709 04809 16421 20788 39971
43452 46409 58470 61414 98166
4th Prize Rs.200/-
0073 0118 0796 2194 2276 2794 3044
6751 7933 8817
5th Prize Rs.100/-
0214 1409 3247 4882 5625 5656 7507
7573 7750 9445
6th Prize Rs.50/-
0097 1446 3088 4405 5711 7089 8718
0221 1494 3336 4511 5873 7142 8734
0266 1500 3356 4553 5982 7336 9018
0349 1583 3413 4564 5993 7645 9028
0521 1754 3433 4616 6122 7675 9230
0567 1861 3595 4712 6235 7769 9289
0581 1901 3666 4806 6239 7954 9325
0766 2038 3676 4850 6276 7996 9694
0826 2349 3981 5028 6631 8001 9850
0942 2550 4134 5081 6641 8086 9874
0981 2672 4139 5115 6642 8133
1238 2759 4271 5198 6665 8338
1318 2834 4290 5268 6962 8588
1352 2914 4341 5338 7035 8609
1444 3027 4365 5522 7061 8658

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 216158
2nd Prize Rs.7000/- 36649
3rd Prize Rs.3500/-
07072 13960 27719 34469 50180
61488 80412 84338 91872 98863
4th Prize Rs.200/-
0071 0130 0469 0837 0958 3583 7405
9231 9728 9982
5th Prize Rs.100/-
0628 0854 1538 3293 4074 6465 6548
6634 8115 8312
6th Prize Rs.50/-
0109 1448 3114 4311 6139 7570 9062
0115 1475 3301 4495 6244 7655 9264
0116 1742 3481 4508 6386 7781 9349
0131 1771 3535 4622 6390 7843 9355
0184 1961 3557 4640 6411 7891 9358
0202 1981 3628 5126 6540 7970 9444
0433 2022 3680 5139 6668 8017 9483
0447 2040 3736 5383 6810 8220 9508
0539 2239 3838 5588 7060 8299 9619
0592 2252 3938 5879 7130 8545 9961
0791 2513 3997 5923 7254 8644
0946 2547 4002 5987 7345 8655
1070 2727 4010 6012 7442 8783
1122 2730 4124 6086 7477 8966
1397 2985 4241 6133 7509 9016

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:21/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 774806
2nd Prize Rs.7000/- 24923
3rd Prize Rs.3500/-
08819 27932 53526 56368 59636
72953 82718 86356 87549 89295
4th Prize Rs.200/-
0318 2116 3437 3517 5192 6293 6336
6992 9017 9894
5th Prize Rs.100/-
0087 0223 0807 1195 5135 5561 5682
7270 9091 9349
6th Prize Rs.50/-
0058 1659 3240 4676 5750 7648 9260
0059 1795 3333 4873 5874 7831 9279
0083 1812 3441 4977 6213 8099 9318
0112 1841 3479 5048 6277 8204 9322
0511 1943 3618 5066 6516 8231 9396
0522 2047 3659 5134 6521 8353 9400
0601 2178 3665 5279 6548 8399 9574
0749 2192 3879 5318 6576 8400 9657
0779 2604 3989 5389 6731 8513 9739
1089 2607 4125 5390 6765 8687 9805
1126 2743 4497 5449 6938 8869
1347 3102 4520 5538 6945 8898
1428 3108 4570 5539 7069 8961
1555 3140 4629 5641 7411 9008
1622 3235 4668 5743 7575 9065

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 513941
2nd Prize Rs.7000/- 87109
3rd Prize Rs.3500/-
08413 09238 20272 24644 28332
28823 42233 54918 73265 96016
4th Prize Rs.200/-
1940 3669 4757 4805 5461 5625 5771
6326 6726 7910
5th Prize Rs.100/-
0888 3050 3822 4670 7098 7200 7684
8352 8595 9142
6th Prize Rs.50/-
0009 1285 2687 4237 6528 7981 8966
0027 1452 2713 4266 6619 8075 9030
0035 1465 2963 4857 6658 8096 9107
0103 1650 3037 4911 6892 8123 9200
0168 1680 3069 5170 7062 8142 9406
0251 1758 3095 5378 7065 8149 9408
0284 1763 3104 5408 7099 8179 9537
0523 1874 3375 5560 7196 8371 9759
0549 1947 3396 5648 7220 8464 9929
0709 2001 3426 5842 7257 8500 9947
0743 2110 3721 5947 7340 8516
0763 2124 3810 6040 7464 8616
0885 2142 3812 6087 7596 8786
1057 2216 3818 6209 7683 8815
1095 2532 4050 6346 7763 8865

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:21/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 673406
2nd Prize Rs.7000/- 81744
3rd Prize Rs.3500/-
07900 11446 26592 30987 54186
55658 69106 87321 91175 95037
4th Prize Rs.200/-
0346 0360 2423 3889 4285 5823 6197
7191 8858 9528
5th Prize Rs.100/-
1012 1896 1922 2090 3660 8173 9237
9251 9536 9794
6th Prize Rs.50/-
0095 1801 3176 5183 6102 7013 8714
0214 1828 3479 5221 6167 7088 8822
0473 1831 3485 5267 6171 7204 8829
0490 1894 3685 5460 6225 7208 8830
0500 2022 3692 5486 6367 7240 8904
0527 2053 3716 5493 6407 7285 9001
0586 2095 4040 5532 6481 7303 9305
0630 2211 4090 5535 6588 7602 9567
0855 2286 4187 5616 6784 7804 9675
0864 2745 4274 5755 6787 7944 9697
1173 2784 4441 5790 6792 8163
1190 2802 4561 5893 6803 8192
1570 2947 4694 5922 6874 8526
1574 3129 4766 5927 6886 8641
1778 3154 4783 5984 6894 8692

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 276799
2nd Prize Rs.7000/- 44781
3rd Prize Rs.3500/-
04268 14146 21194 21786 27022
27209 35427 47047 73406 93302
4th Prize Rs.200/-
0107 0366 3266 4591 4762 6025 6666
6723 7842 9780
5th Prize Rs.100/-
1719 2149 2378 3916 6445 6526 6898
7684 8415 9172
6th Prize Rs.50/-
0008 1157 2417 3586 5265 7335 8707
0101 1215 2441 3655 5703 7338 8870
0206 1246 2476 3876 5808 7407 9354
0209 1424 2635 3979 5877 7501 9371
0218 1465 2759 4002 6120 7712 9561
0242 1502 2848 4123 6150 7718 9619
0278 1507 3078 4200 6200 7768 9627
0342 1578 3180 4219 6850 7872 9794
0391 1615 3261 4236 6946 7942 9795
0417 1618 3286 4274 6959 8196 9929
0653 1860 3335 4481 6979 8454
0765 2101 3342 4750 7063 8459
0865 2116 3375 4777 7164 8475
0882 2376 3459 4845 7220 8525
1124 2414 3495 4865 7221 8534

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:21/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 144620
2nd Prize Rs.7000/- 27107
3rd Prize Rs.3500/-
00674 13449 25228 30746 74626
79909 93457 94054 97623 99052
4th Prize Rs.200/-
0738 1296 1985 3528 4009 4814 5274
5862 6780 8894
5th Prize Rs.100/-
0403 0467 0755 1327 1831 3003 3506
7697 8808 8896
6th Prize Rs.50/-
0025 1141 3035 4567 6088 7452 8844
0098 1205 3135 4753 6222 7491 9101
0169 1246 3180 4810 6224 7542 9102
0235 1277 3252 4864 6334 7588 9118
0270 1422 3451 4958 6430 7605 9130
0333 1531 3463 5025 6520 7620 9467
0390 1603 3549 5047 6548 7820 9485
0573 1626 3721 5556 6655 7840 9758
0714 1845 3833 5720 6818 8470 9805
0730 2169 4004 5777 6819 8622 9895
0914 2241 4148 5798 6906 8674
0978 2338 4167 5846 6914 8685
0979 2416 4232 5878 7043 8690
1053 2575 4334 5886 7124 8715
1085 2922 4407 6055 7149 8793

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 468127
2nd Prize Rs.7000/- 53920
3rd Prize Rs.3500/-
06266 12732 20046 45340 57385
59012 62170 67424 69495 83056
4th Prize Rs.200/-
0883 1745 1763 2734 5138 5378 7389
7505 8161 9193
5th Prize Rs.100/-
2592 3505 4993 5196 5475 6243 6836
7695 9030 9624
6th Prize Rs.50/-
0030 1159 2275 4183 5321 7322 9028
0126 1421 2326 4287 5323 7397 9044
0140 1424 2338 4360 5413 7443 9169
0304 1589 2419 4391 5669 7448 9288
0538 1630 2439 4400 5813 7574 9324
0545 1676 2694 4490 5954 7663 9335
0549 1717 3137 4540 5971 7727 9675
0590 1728 3284 4846 5991 7839 9705
0697 1785 3311 4853 6273 8286 9708
0734 1898 3328 4899 6438 8309 9717
0739 2080 3470 4996 6770 8471
0817 2196 3483 5115 6803 8502
0948 2211 3584 5153 6874 8634
1092 2221 3893 5208 7145 8708
1094 2263 4179 5318 7316 8908

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:21/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 514823
2nd Prize Rs.7000/- 69675
3rd Prize Rs.3500/-
14507 25223 36112 36631 47422
58808 69990 71713 82145 93732
4th Prize Rs.200/-
0202 1475 4150 4551 5162 7185 7963
9309 9748 9981
5th Prize Rs.100/-
2437 4602 5510 5998 6960 7756 7911
8018 9388 9735
6th Prize Rs.50/-
0257 1530 2891 4288 6105 7243 8835
0328 1576 2918 4327 6135 7359 8849
0447 1638 3110 4328 6180 7640 8983
0474 1690 3232 4383 6399 7685 9267
0501 1779 3305 4468 6426 7715 9494
0732 1780 3456 4836 6458 7730 9529
0840 1823 3482 4889 6469 7931 9552
0937 1885 3502 5128 6719 8085 9592
1013 1895 3567 5375 6739 8185 9919
1078 2077 3714 5450 6781 8207 9927
1208 2142 3718 5503 6864 8277
1300 2151 4114 5525 6892 8292
1332 2349 4160 5841 6922 8364
1336 2679 4175 5848 7093 8436
1411 2718 4287 5854 7224 8544

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 357439
2nd Prize Rs.7000/- 79244
3rd Prize Rs.3500/-
13241 13904 24942 35390 46430
57601 68889 79422 81936 92415
4th Prize Rs.200/-
1262 3026 4168 4807 4929 5453 6892
6989 7961 9782
5th Prize Rs.100/-
0306 0309 2590 3207 3704 3740 4571
5709 8490 9705
6th Prize Rs.50/-
0073 1434 3172 4267 5691 7134 9028
0108 1461 3227 4271 5858 7150 9102
0116 1549 3268 4301 5957 7411 9217
0145 1670 3462 4462 6106 7421 9223
0204 1761 3468 4544 6241 7999 9499
0205 1885 3512 4677 6354 8135 9560
0267 1997 3518 4834 6379 8217 9613
0413 2063 3750 4840 6441 8244 9626
0417 2265 3757 4914 6574 8261 9831
0432 2353 3825 4935 6711 8326 9833
0590 2360 3851 4984 6735 8763
0602 2628 3972 5399 6755 8766
0779 2668 4047 5607 6830 8866
1309 2775 4092 5616 6836 8870
1390 3024 4150 5634 6905 8960

# ఓరుగల్లులో హీటెక్కిన రాజకీయం

## సిట్టింగులకు మళ్లీ ఛాన్స్
## స్టేషన్‌ఘన్‌పూర్ రాజయ్యకు మొండిచేయి.. కడియంకు ఛాన్స్
## జనగామ అభ్యర్థిత్వంపై వీడని పీటముడి
## ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంఖారావం

**ప్రభాతవార్త- హన్మకొండ:** ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొంతకాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. ఎప్పుడెప్పుడా అభ్యర్థులను ప్రకటిస్తారు అని టెన్షన్ పడ్డ ఎమ్మెల్యేలకు గులాభి అధినేత సీఎం కేసిఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో తమ పేర్లు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఊపిరిపీల్చుకున్నారు. కాగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. స్వల్ప మార్పు మినహా సిట్టింగులకే అధినేత సీఎం కేసిఆర్ మళ్లీ ఛాన్స్ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు బదులుగా ప్రస్తుత ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కడియం శ్రీహరికి ఛాన్స్ ఇచ్చారు. జనగామ అభ్యర్థిత్వాన్ని సీఎం కేసిఆర్ పెండింగ్‌లో పెట్టారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 11మంది అభ్యర్థులను సీఎం కేసిఆర్ ఖరారు చేయగా జనగామ, జనగామ అభ్యర్థిత్వంపై మరో నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని సీఎం కేసిఆర్ తెలుపడంతో జనగామ అభ్యర్థిత్వంపై ఉత్కంఠత నెలకొంది. ములుగు నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు చెక్‌పెట్టడానికి అదే ఆదివాసి సామాజికి వర్గానికి చెందిన బడె నాగజ్యోతిని ములుగు అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించారు. కాగా ఓరుగల్లులో మళ్లీ ఛాన్స్ దక్కించుకున్న ఎమ్మెల్యే అనుచరులు, గులాభిపార్టీ శ్రేణులు వారి నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాల్లో బాణాసంచా కల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కాగా పార్టీ మొదటి నుంచి పనిచేసిన ఉద్యమకారులు తమకు ఈ సారి సీఎం కేసిఆర్ అవకాశం ఇస్తారని భావించిన ఆశావాహులకు మూడోసారి సైతం బంగపాటు తప్పలేదు.

**ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం**

ఛారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడే ఓరుగల్లు నుండే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం పూరించనున్నట్లు అక్టోబర్ 16న ఓరుగల్లులో భారీర్యాలీ, భారీబహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ భారీ బహిరంగ సభలోనే గులాభి అధినేత సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫేస్టోను విడుదల చేస్తామని సోమవారం అభ్యర్థుల ప్రకటణ తర్వాత చెప్పడంతో రాజకీయంగా ఓరుగల్లుకు సీఎం కేసిఆర్ ప్రధాన్యాత ఇచ్చారని ఓరుగల్లు గులాభిశ్రేణులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.



విద్యావలంటీర్ల ధర్నాలో ప్రసంగిస్తున్న బిజెపి ఎమ్మెల్యే రఘునందనరావు

# విద్యా వలంటీర్ల డిమాండ్ల అమలు కోసం ధర్నా


## ఎమ్మెల్యే రఘునందనరావుసహా వలంటీర్లు అరెస్టు

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యా వలం టీర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ అనేకమంది వలంటీర్లు సోమవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. రాష్ట్ర విద్యావలంటీర్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వలంటీర్లు పాల్గొన్నారు. ఈ ధర్నాకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందనరావు సంఘీభావం వ్యక్తం చేశారు. ధర్నాలో పాల్గొన్ని వలంటీర్లు తమ డిమాం డ్లను పరిష్కారించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రఘు నందనరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావిధానాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆరో పించారు. 2019-20కు సంబంధించిన మూడునెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, అలాగే వలంటీర్లను రెన్యువల్ చేయాలని, డిఎస్సీలో వెయిటేజ్ కల్పిం చాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 వేలమంది వలంటీర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక ప్రతినిధులు వెంకట్, సైదులు, రవి, రతన్, కవిత, మల్లయ్య, రామకృష్ణ, మల్లేష్, అశోక్, టిజెఎస్ అధ్యక్షుడు సర్దార్ వినోద్‌కుమార్ తదిత రులు మాట్లాడుతూ వలంటీర్ల డిమాండ్లను అమలు చేసేంతవరకు ధర్నా నుంచి కదిలేది లేదని హెచ్చరించారు. దీంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులు, వలంటీర్ల మధ్య వాగ్వాదం, తొక్కిసలాట జరిగింది.

# రేపు కేబినెట్ విస్తరణ?

## రేసులో పట్నం మహేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న ఒక్క ఖాళీ బుధవారం భర్తీ కానుంది. మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించినట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కోటా నుంచి శాసన మండలికి మహేందర్‌రెడ్డి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మంత్రివర్గం నుంచి ఈటల రాజేందర్‌కు ఉద్వాసన పలికినప్పటికీ నుంచి ఆ కేబినెట్‌లో ఒక్క స్థానం ఖాళీగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ స్థానా న్ని భర్తీ చేయాలని కెసిఆర్ నిర్ణయించినట్లు సమాచారం. తాండూరు టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అందుబాటులో లేనందున ఆమె ఇచ్చే సమయాన్ని ఆధారంగా చేసుకని విస్తరణ ముహూర్తం ఖరారు కానుంది. ఇదే సమయంలో ఈటల రాజేందర్ ముదిరాజ్ కావడంతో అదే కులానికి చెందిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌కు కేబినెట్‌లో అవకాశం దక్కవచ్చుననే ప్రచారం కూడా సాగుతోంది.



# తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం

## విదేశాంగమంత్రి జైశంకర్‌చేత ప్రమాణం చేయించిన జగ్‌దీప్‌ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రాజ్యసభసభ్యులుగా ఎన్నికైన తొమ్మిదిమంది ప్రతినిధుల చేత సోమవారం రాజ్యసభలో ఛైర్మన్ జగ్‌దీప్‌థంకర్ ప్రమాణం చేయించారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా వీరిలో ఉన్నారు. రాజ్యసబ సభ్యులుగా జైశంకర్‌తోపాటు బిజెపి సభ్యులు బాబుభాయ్ జేసంగ్‌భాయ్ దేశాయి గుజరాత్‌ణుంచి, ఇక్కడినుంచే మరో ఇద్దరు కూడా రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. కేసరిదేవ్‌సింగ్ దిగ్విజయ్ సింగ్‌ఝాలాల కూడా గుజరాత్ నుంచే ఎన్నికయ్యారు. పశ్చిమబెంగాల్‌నుంచి నాగేంద్రరాయ్, టిఎంసి ఎంపిలు డెరెక్‌ఓబ్రెయిన్, దోఆలసేన్, సుఖేందుశేఖర్‌రాయ్, ప్రకాష్‌చిక్, బర్రైక్, సమీరుల్ ఇస్లామ్ తదితరులు ప్రమాణస్వీకారంచేసారు. ఈసారి రాజ్యసభ సభ్యుల్లో ఏకంగా బెంగాల్‌నుంచే ఎక్కువ మంది వచ్చారు. మొత్తం ఐదుగురు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసారు.




# రుణమాఫీ, రెన్యువల్స్‌పై టాస్క్ ఫోర్స్‌కమిటీ ఏర్పాటు

## రైతులకు లభం కలిగేలా సహకరించాలి

### బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** రుణమాఫీ, రెన్యువల్స్ తీరును పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. ఇందులో బ్యాంకింగ్, వ్యవసాయ, ఆర్థిక రంగాలకు చెందిన వారు ఉంటారని చెప్పారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రుణ మాఫీ సొమ్ము వెళ్లాల్సింది బ్యాంకు ఖాతాల్లోకి కాదని, రైతుల చేతుల్లోకి అని. రెండు సార్లు రైతు రుణ మాఫీ చేసిన ఘనత దేశంలోనే ఒక్క తెలంగాణ రాష్ట్రానిదేనని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ రుణ మాఫీ చేస్తున్నారన్నారు. రుణ మాఫీ ప్రక్రియ వేగంగా జరిగేలా రైతులకు లాభం చేకూరేలా బ్యాంకులు సహకరించాలని సూచించారు. దేశంలో ఇతర రాష్ట్రాలు రుణ మాఫీ చేసినా అనేక పరిమితులు విధించాయని చెప్పారు. కానీ తెలంగాణలో ఎలాంటి నిబంధనలు లేకుండా రుణ మాఫీ అలు చేసిన ఏకైక సీఎం అని వ్యాఖ్యానించారు. మొదటి దఫాలో 35 లక్షల మందికి 16,144 కోట్ల రూపాయలు, ఈ సారి ఇప్పటి వరకూ 99,999 రూపాయల రుణాలు కలిగిన 16.66 లక్షల మంది రైతులకు 8,098 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. కొందరు రైతులకు బ్యాంకుల్లో ఇతర రుణాలు ఉన్నాయని, వాటికి రుణ మాఫీ సొమ్మును జమ చేయకుండా రైతులకు నేరుగా అందించాలని బ్యాంకులకు స్పష్టం చేశారు. వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు వాటిలో జమ అయ్యేలా చూడాలన్నారు. రుణ మాఫీని విడతల వారీగా కాకుండా నెల రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయమంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ దేబాశిష్‌మిత్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ రుణాల కింద రూ.17,315 కోట్ల పంపిణీ**

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు గాను లక్ష్యాల్లో 35 శాతం చొప్పున 17,315 కోట్ల రూపాయల మేర రుణాలు పంపిణీ చేసినట్లు ఎస్ఎల్‌బిసి నివేదికలో తెలిపింది. మైక్రో, చిన్న, మధ్యతరగతి వర్గాల వారికి 81 శాతం మేర 44,068 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణాలకు 880 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 70 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం కింద 16.48 శాతం మేర 1,662 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కింద 10,140 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, 9,266 కోట్ల రూపాయలను విడుదల చేశారు.

# మదన్‌రెడ్డి వర్సెస్ సునీతాలక్ష్మారెడ్డి

- వర్గపోరుతో పెండింగ్‌లో నర్సాపూర్
- ఎవరికి వారే ధీమా వ్యక్తంచేస్తున్న నాయకులు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోనే నర్సాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ నాయకుల వర్గపోరుతోనే అభ్యర్థి ప్రకటన పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. సోమవారం ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న పది నియోజకవర్గాల్లో అందరు సిట్టింగ్‌లకే అవకాశం కల్పిస్తూ దుబ్బాక నుంచి ప్రస్తుత ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరును ప్రకటించగా, నర్సాపూర్ నియోజకవర్గాన్ని మాత్రం పెండింగ్‌లో ఉంచారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ స్థానిక నేతల వర్గ పోరుతోనే గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్ నాయకత్వాన ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ఆయనకు మంచి స్నేహితునిగా, అత్యంత సన్నిహితునిగా ఉండే చిలుముల మదన్‌రెడ్డి ఇప్పటికే రెండు పర్యాయలుగా నర్సాపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన సునితా లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి వరకు నియోజకవర్గంలో ఏకఛత్రాధి పత్యంగా ఉన్న మదన్‌రెడ్డికి సునిత చేరికతో ఇంటి పోరు మైదలైంది.



ప్రత్యర్థులిద్దరూ టివిలో అభ్యర్థుల ప్రకటన వార్తను చూస్తున్న దృశ్యం

ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నుంచి మండలాల వారిగా బీఆర్ఎస్‌లో చేరడంతో మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలు రెండు వర్గాలుగా నాయకులు, కార్యకర్తలు ఏర్పడ్డారు. పార్టీలో చేరిన మొదట్లో సునితా లక్ష్మారెడ్డికి తగిన ప్రాధాన్యత లభించకపోయినా అనంతరం ఆమెకు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్‌గా నియమించడంతో ప్రోటోకాల్ లభించింది. అప్పటి నుంచి నియోజకవర్గంలోని అన్ని అధికారిక కార్యక్రమాల్లో మదన్‌రెడ్డితో పాటు సునితా లక్ష్మారెడ్డి పాల్గొంటూ తన స్థానాన్ని సుస్థిర పరచుకున్నారు.
ఎన్నికల సమయం రావడంతో టిక్కెట్ నాకంటే.. నాకే వస్తుందని, అధిష్టానం ఆశీస్సులు నాకే ఉన్నాయని ఎవరికి వారు చెప్పుకుంటూ కార్యక్రమాలు నిర్వహించారు. కానీ సోమవారం అధినేత ప్రకటనలో నర్సాపూర్‌ను పెండింగ్‌లో ఉంచడంతో ఇద్దరి నేతలు కంగు తిన్నారు. సోమవారం అభ్యర్థుల ప్రకటన వెలువడుతుందన్న వార్తల నేపథ్యంలో సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కవిత, మంత్రి హరీష్‌రావులను కలిసి తనకే అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తుంది. అయితే ముఖ్యమంత్రికి తనకు ఉన్న సాన్నిహిత్యం వేరని, ఖచ్చితంగా నాకే అవకాశం లభిస్తుందంటూ మదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇద్దరూ ఊహించిన విధంగా కాకుండా పెండింగ్‌లో పెట్టడంతో మదన్‌రెడ్డిని బుజ్జగించేందుకు సమయం తీసుకున్నారని సునీత వర్గం, సునితా లక్ష్మారెడ్డికి నచ్చజెప్పేందుకే సమయం తీసుకున్నారని, ఖచ్చితంగా టిక్కెట్ మాకే లభిస్తుందంటూ మదన్‌రెడ్డి వర్గం వారు ప్రచారం చేస్తున్నారు. ఉదయం వరకు హైదరాబాద్‌లో ఉన్న సునితా లక్ష్మారెడ్డి మధ్యాహ్నానికి నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోగా ఇద్దరు ప్రత్యర్థులు ప్రక్కప్రక్కనే కూర్చొని అభ్యర్థుల ప్రకటన వార్తలను చూశారు. అయితే తమ నియోజవకర్గం పెండింగ్‌లో ఉందని వార్త రావడంతో ఇద్దరూ ఎవరికి వారుగా సైలెంట్‌గా జరుకున్నారు. కానీ ఆయా వర్గాల అనుచరులు, నేతలు మాత్రం టిక్కెట్‌పై ఇంకా ధీమా వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న జాబితా మరో నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంతో నర్సాపూర్ నియోజకవర్గ టిక్కెట్ ఎవరికి లభిస్తుందనే ఉత్కంఠ మరో నాలుగు రోజులు కొనసాగనుంది.

**మైనంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం**

**మెదక్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావుపై దురుసుగా అగౌరవంగా చేసిన వాఖ్యలకు నిసనగా భారాస శ్రేణులు భగ్గుమన్నాయి. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే హనుమంతరావు సోమవారం మంత్రి హరీష్‌రావుపై తీవ్ర స్థాయిలో చేసిన ఆరోపణలకు నిరసనగా మెదక్ రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను శవయాత్రగా రాందాస్ చౌరస్తా వద్దకు తీసుకెళ్లిన భారాస నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున వ్యతిరేక నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మ ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన మైనంపల్లి హనుమంతరావు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదన్నారు. మైనంపల్లి తన హద్దులు దాటి మంత్రిని విమర్శిస్తే ఊరుకునేంది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల భారాస అధ్యక్షులు అంజాగౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, విద్యార్థి విభాగం నాయకులు సతీష్, నవీన్, రంజిత్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది

# హుస్నాబాద్ గడ్డపై కాషాయం జెండా ఎగరేయాలి

## ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది

**హుస్నాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డనై కాషాయం జెండా ఎగరవేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బిజెపి ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర హోహోల్ అసెంబ్లీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తరుమల గార్డెన్‌లో పార్టీ పట్టణ, మండల కమిటీ సమావేశాన్ని పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డిల ఆద్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, జన్నపు రెడ్డి సురేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయ్ పాల్‌రెడ్డి, సెన్సార్‌బోర్డ్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, గుత్తికొండ విద్యా సాగర్, జనగామ వేణుగోపాల్‌రావుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ టిక్కెట్ల కేటాయింపులో బిసిలకు అన్యాయం : జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో బిసిలకు అన్యాయం జరిగిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు సోమవారం బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ 60శాతం ఉన్న బిసిలకు కేవలం 20శాతం కేటాయించి ఐదుశాతం ఉన్న రెడ్లకు 33శాతం, అరశాతం ఉన్న వెలమలకు 16శాతం టికెట్లు కేటాయించి మరోసారి బిఆర్ఎస్ బిసి ద్రోహులపార్టీగా నిలిచిందన్నారు. సిట్టింగ్‌లకు సీట్లు ఇచ్చి అగ్రకులాల పాలనను కెసిఆర్ శాశ్వతం చేయలని చూస్తున్నారని మండిపడ్డారు. రెండుమూడు రోజుల్లో బిఆర్ఎస్‌లో టికెట్లు రాకుండా అన్యాయానికి గురైన బిసి అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేలా కార్యాచరణ ప్రకటిస్తావని పేర్కొన్నారు.

# బిగ్ సి మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానమే

- సంస్థ ఫౌండర్ సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** బిగ్ సి మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానమేనని ఆ సంస్థ పౌండర్ సిఎండి యం బాలుచౌదరి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ 2002లో విజయవాడలో తన తొలి స్టోర్‌కు శ్రీకారం చుట్టామన్నారు. అప్పటి మొబైల్ మార్కెట్ స్థాయి కేవలం 2 శాతం మాత్రమేనని, అయినా బిగ్ సి వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలను అందించేందుకే అంకితమైందని చెప్పారు. మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేయకముందే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, ఉపయోగించే విధానాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంచడం ద్వారా మొబైల్ ఫోన్ల అమ్మకాల్లో బిగ్ సి ఉన్నతమైన ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. రెండు దశాబ్దాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 2,500 నుండి రెండేళ్లలో 4 వేలకు చేరుతుందని చెప్పారు. 20 సంత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 250కు పై చిలుకు స్టోర్‌లను నెలకొల్పి అద్భుతమైన అమ్మకాలతో 5 కోట్ల మంది వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలతో నేడు బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందని, రాబోయే రెండేళ్లలో 4 టైయర్, 5 టైయర్‌కు చెందిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో మరో 150 స్టోర్లను ప్రారంభించేందుకు సన్నద్ధమైందని వివరించారు. 2022-23లో బిగ్ సి టర్నోవర్ 1,000 కోట్ల రూపాయలుగా ఉందని, దీన్ని ప్రస్తుత ఆర్థి సంవత్సరంలో 1,500 కోట్ల రూపాయలకు పెంచే విధంగా పనిచేస్తున్నామని తెలిపారు. 2006 నుండి బ్రాండ్ అంబాసిడర్ల కాన్సెప్ట్‌ను నియమించుకుంటున్నామని, ఒక రిటైల్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ ను నియమించుకోవడం భారత్‌లో అదే తొలిసారి అని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిగ్ సి తన విస్తారమైన నెట్ వర్క్ ద్వారా కేవలం వారు కోరిన మొబైల్‌ను 90 నిముషాల్లో అందచేస్తున్నామని చెప్పారు. టెలికం రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మొబైల్స్ తయారీ సంస్థలతో కలిసి కష్టమర్లకు అధునిక మోడళ్లను అందిస్తున్నామని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వై స్వప్నకుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో 5 జీ కొత్త రికార్డులు నమోదు చేయనుందని, అఫ్‌లైన్




వాటా ఏకంగా 65 శాతానికి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఎసి, స్మార్ట్ వాచీలు వంటి వాటికి సంబంధించిన విక్రయాలు పుంజుకున్నాయని తెలిపారు. బిగ్ సి బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు మహేశ్‌బాబుతో కలిసి ప్రముఖ మొబైల్ కంపెనీ సామ్‌సంగ్ నూతంగా తయారు చేసిన శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫోల్డ్5, శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫ్లిప్5ను నేడు అవిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని బిగ్ సి అన్ని షో రూంలలో అందుబాటులో ఉంచామని, ఈ సంచలన మొబైల్స్ కొనుగోలుపై 23 వేల రూపాయల ప్రయోజనాలు కలవని వెల్లడించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో 20లక్షల రూపాయల విలువైన బంగారాన్ని అక్రమంగా తరలిస్తుండగా కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. షార్జా నుండి ఇండిగో విమానంలో వస్తున్న ప్రయాణికుడిని అధికా రులు ఎయిర్‌పోర్టులో తనిఖీ చేయగా అతని వద్ద 397 గ్రాముల బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 20లక్షల 59వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# నిత్యాసవరాల కోసం కుకీలు రెండు హైవేల దిగ్బంధం

**ఇంఫాల్, ఆగస్టు 21:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఒక గిరిజన సంఘం రరెండు జాతీయ రహదారులను స్తంభింపచేసింది. ఇంఫాల్‌లోయలో కుకీ తెగను టార్గెట్‌చేస్తూమెయిటీలు చేస్తున్న దారుణ మారణకాండకు ప్రభుత్వమే బాద్యత వహించాలని కోరుతూ ఈ నిరవధిక స్తంభన కొనసాగించారు. కేబినెట్ ఆమోదం ఉన్నప్పటిక ఈమణిపూర్‌లో నేడు జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు జరగలేదు. కమిటీ ఆన్ ట్రైబల్ యునిటి సిఒటియు రెండునేషనల్ హైవేలను స్తంభింపచేసాయి.
అలాగే రాష్ట్రంలో ఉన్న కీలక మైన 37 మార్గాల్లోకూడా రోకోనిర్వహించారు. మణిపూర్‌నుంచి నాగాలాండ్‌కు వెళ్లే స్వల్ప వ్యవధిరూటు, ఎన్‌హెచ్37 అస్సాంనుంచి రాష్ట్రంలోకి వచ్చే సుదూరరూట్‌నుకూడా బంద్‌చేసారు. కుకీ మెజార్టీ ఉన్న కాంగ్‌పోక్పి జిల్లామీదుగానే ఇంఫాల్‌లోయలోకి వెళతాయి. అయితే వాహనాల రాకపోకలకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 163 వాహనాలు ఎన్‌హెచ్2పై నిత్యావసర ఉత్పత్తులతో నిలిచిపోయాయి. వీటన్నింటినీ అక్కడినుంచి వదిలారు. వాహనాలకు దారిపొడవునా సెక్యూరిటీకాన్వాయ్‌కూడా ఏర్పాటుచేసామన్నారు.



కుకీ మెజార్టీ ఉన్న గిరిజన ప్రాంతాలకు నిత్యాసవర వస్తువుల సరఫరా నిరాఘాటంగా జరిపించాలనంటూ సిఒటియు మూడురోజుల డెడ్‌లైన్‌విధించింది.
లేనిపక్షంలో రెండు హైవేలను స్తంభింపచేస్తామని ఈనెల 17వ తేదీ ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చింది. ఇంఫాల్‌నుంచి గిరిజన ప్రాంతాలకు సరఫరాను నిలిపివేసారని, కాంగ్‌పోక్పి, చురచందాపూర్, తేంగ్‌ణౌపాల్ జిల్లాలకు నిలిపివేసారని మైయిటీ అల్లరిమూకలు వీటినినిలిపివేసినట్లు తెలిపారు. అందువల్లనే హైవేలను స్తంభింపచేయాల్సి వచ్చిందని ప్రభుత్వం మెయిటీల బ్లాకేడ్‌ను విడిపించడంలో విఫలం అయిందని అందువల్లనే రెండు హైవేలు స్తంభింపచేసామని కుకీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఏది ఎలా ఉన్నా ఈ ఉద్రిక్తతలతో మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు కూడా జరగలేదు.

తెలంగాణ ప్రభుత్వం
నాగారం మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
1. నం. E1/ /2023-24, తేదీ: 21.08.2023. 2. పనుల సంఖ్య: 1.0 నం.లు (ఇతర). 3. అంచనా ధర: రూ.7.00 లక్షలు. 4. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 22.08.2023 ఉ.10.00గం. వద్ద. 5. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ: 25.08.2023 మ.3.00గం.వద్ద. 6. బిడ్స్ తెరచుట: 25.08.2023 మ.3.30గం. 7. తదుపరి వివరాలకు 7075596119, 9701358580 సంప్రదించండి మరియు http://tender.eprocurement.gov.in చూడండి.
సం/-. కమిషనర్, నాగారం మునిసిపాలిటీ.
DIPR.No.5589-PP/CL/Advt/1/2023-24 తేదీ: 21.08.2023

आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్
(भारत सरकार का उपक्रम)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
आज़ादी का अमृत महोत्सव
Unlocking Value
Ref: ADVT.NO.23-24/8 టెండర్ ప్రకటన తేదీ: 10.08.2023
IREL (ఇండియా) లిమిటెడ్, చావరా ఈ క్రింది ఐటమ్‌లకు/పని వివరములకు బిడ్ ఆహ్వానిస్తోంది

| ఈవెంట్ నం. | పని/ఐటమ్ వివరణ |
| --- | --- |
| GEM/2023/B/3842907 | పండరాతురుతు ప్రాంతం యొక్క త్రవ్విన గోతులకు VT గని స్థలం నుండి ఇసుక టైల్స్ యొక్క లెవెలింగ్ మరియు రవాణా మెకానికల్ లోడింగ్ పని |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను http://irel.co.in, http://gem.gov.in లేదా CPPP వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై టెండర్‌లకు సంబంధించిన ఏ సవరణ/విస్తరణ పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ఉంచబడును.
CBC 48129/12/0023/2324
సం/- హెడ్, చావరా

వార్త, హైదరాబాద్, మంగళవారం 22 ఆగస్టు 2023

వార్త


లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

- మాథ్యూ గ్రీన్

# విషమిస్తున్న విషసంస్కృతి


ఆటపాటల్లో విద్య,వైద్య సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకవక్క సంతోషిస్తుంటే మరోవక్క అనైతిక కార్యక్రమాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతున్నది. దేశవ్యాప్తంగా ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్లు, పెరుగుతున్న నేరాలతో దేశ ప్రతిష్ఠ మంటగలుస్తున్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. అందులోనూ ఇటీవల భారీస్థాయిలో పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థులు, మరి కొందరు ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈ వ్యాపారంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడినప్పుడు పోలీసులకు ఎందరో ప్రముఖుల పాత్ర గురించి సమాచారం అందుతూనే ఉంది. అయినా సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించలేకపోయినట్లు చెబుతున్నారు. మాదకద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకిందనీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లోనే భారీగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్ తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో గంజాయి సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపులేకుండా పెరుగుతుంది. గతంలో ఎక్కడో ఏమూలనో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవితకాలం జైలులోనే మగ్గిపోతామన్నట్లుగా భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలోని లొసుగులతో తప్పించుకోవడం సులభం అనే భావన పెరిగిపోతుండడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. ఈ వ్యాపారం బాగా లాభసాటిగా మారిపోతుండడంతో ప్రభావంగా యువత ఇందులోకి ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని నిరోధించడంలో పాలకులు విఫలమవుతున్నారు. కొన్ని క్లబ్బుల యాజమాన్యాలు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువగా కిక్ ఇచ్చేందుకు సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్తాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారేపని చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. అత్యాచార సంఘటనలకు అంతేలేకుండాపోతున్నది. కొందరు మధ్య తరగతికి చెందిన యువతి యువకులు ఈపబ్‌లకు, మత్తుకు అలవాటుపడి డబ్బులు లేక, దొంగతనాలవైపు మొగ్గు చూపుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదువు తున్న కొందరు విద్యార్థులు కూడా ఈ వ్యాపారం, వినియోగం, రవాణాలో పాలుపంచుకోవడం అత్యంత దురదృష్టకరం. పబ్‌లకు వెళ్లడం, నక్షత్రాల హోటళ్లల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండుగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లోనూ, పబ్బుల్లోనూ కొన్ని యాజమాన్యాలు నృత్యాల పేరుతో చేయిస్తున్న వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ పాదచారుల ప్రాణాలు తీసిన సంఘటనలు కోకొల్లలు. కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను కూడా పోగొట్టుకుంటున్నారు. నగరాల్లోనే కాదు, పట్టణాలు దాటి క్రమేపీ మండలాలు, చివరకు పెద్ద పెద్ద గ్రామాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం పాకింది. గ్రామీణ జన జీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ పాశ్చాత్యనాగరికత విలువల్లో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండుగలోనూ అడుగడుగునా మన సంస్కృతి,నాగరికత, విశిష్ట పరిమళాలు గుబాళిస్తుండేవి. మన ప్రతి కదలికల్లోనూ, మాటల్లోనూ సభ్యతా సంస్కారం, వినయం, గౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటిస్థానంలో 'హలో' 'హాయ్' 'బై' లాంటి మాటలు డిస్కో క్యాబరే,క్లబ్ డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. ఇందులో మాదకద్రవ్యాలు తోడు కావడంతో యువత బలైపోతున్నది. పెరుగుతున్న ఈ పాశ్చాత్య సంస్కృతిలో బలైపోతున్న యువత గురించి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చర్చకు వచ్చింది. న్యాయస్థానాలు కూడా ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలను మందలించాయి. అయినా ఇది పెరిగిపోతూనే ఉన్నది. సమాజంపై విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వాలు నడుం కట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

"మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు."




కార్లైల్

"శాస్త్ర పండితుడైనప్పటికీ, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే."



చాణక్యుడు

## ప్రజావాక్కు



### పెత్తందార్ల ఆగడాలకు అంతం లేదా?

అణగారిన వర్గాలపై కొంతమంది ఉన్నత వర్గాలవారు చేస్తున్న దౌర్జన్యపూరిత ఆగడాలకు అంతం ఎప్పుడు? గత అనేక సంవత్సరాలుగా అణగారిన వర్గాలపై, నిరుపేదలపై కొంత మంది ఉన్నత వర్గాల వారి పెత్తనమే రాజ్యం ఏలుతున్నది. వారు చెప్పేదే వేదం, చేసేదే న్యాయం, మరొక ప్రశ్నకు తావులేదు. చట్టం, న్యాయం అంటే వారికి లెక్కలేదు. ఎందుకంటే వారు ఎరవేసేకరెన్సీ నోట్లకు కొంతమంది పోలీసువారుగాని, న్యాయ వ్యవస్థకు సంబంధించిన వారు కాని లొంగిపోవాల్సిందే. ఇక పేదవారికి, అణగారిన వర్గాలకు న్యాయం ఎలా లభిస్తుంది. వారికిన్యాయం అనేదిఎప్పటికి అందని ద్రాక్షయేనా? ఈ మధ్య కాలంలో మనం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికీ అనేక గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అంటే ఇంకా పెత్తందారీ, జమిందారీ పోకడలు, ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తుండటమే. అంటే లేనివారు ఇంకా బీదవారిగా మారిపోతున్నారు.ఉన్నవారు తమకున్న వనరులతో రాజకీయంగా అత్యున్నత పదువులు పొందుతూ, ఆస్తిపాస్తులను పెంచుకోవడమే పనిగాపెట్టుకున్నారు.

-బుగ్గన మధుసూదన్ రెడ్డి, నంద్యాలజిల్లా

### పాత పెన్షన్ విధానమే మేలు!

రెండువేల నాలుగు సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తర్వాతపెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈవిధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించే అంశం. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కు కాదు. ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి.

-వై. చంద్రకాంత్, సిద్దిపేట

### ప్రజలే అవన్నీ చేస్తారు

తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలైంది. ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవటం ఖాయమనే అభిప్రాయంతో అన్ని పార్టీల వారు ఉత్సాహంగా ముందుకు వెళుతున్నారు. అయితే అధికారం ఆందుకోవటంతోనే అంతా అయిపోదు. ప్రజలకుమంచిపాలనను అందించాలి.లేకుంటే తిరగబడతారు.

-దివ్యశ్రీ, హైదరాబాద్

### గ్రామాలలో కోతుల బెడద తగ్గేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చుతుంది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోతుల బాధ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నాయి. కోతులు విపరీతంగా తమ సంతతని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతియేటా ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలస పోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. గ్రామాలలో ఉదయం లేచింది మొదలు రాత్రి పూట పడుకునే దాకా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ఆట పట్టిస్తున్నాయి. గుంపులు, గుంపులుగా రోడ్ల వెంబడి తిరుగుతూ దారిన నడిచివెళ్లే వారిని కూడా వదలడం లేదు. అనేక గ్రామాలలో వ్యవసాయదారులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లినా, కూరగాయలు,ఆకుకూరలు సాగు చేయడానికి సిద్ధంగా ఉన్న విత్తనాలు వేసినా, అవి మొలచి కాయలుపడే సందర్భంలో కోతులు అక్కడికి చేరి వాటిని తింటున్నాయి. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులుకేటాయించి కోతులను పట్టేవారికి ఈపని అప్పగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆదిలోనే హంసపాదు

యుపిఎ పేరుకలిసి రావడం లేదనో భాగస్వామ్యపక్షాలలోని కొందరికి ఆ పేరు నచ్చకపోవడం వల్లనో లేక మరో కారణం చేతనో మొత్తానికి యుపిఎ కాస్తా ఇండియాగా మారింది. అయితే పేరు పెట్టిన వెంటనే ఇండియాపై వివాదాలు మొదలయ్యాయి. ఎన్నికలలో పోటీ చేసే పార్టీల కూటమికి దేశం పేరు పెట్టడం ఏమిటని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. వివిధ కార్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ పిటిషన్లు కోర్టులు అంటేతలనొప్పి వ్యవహారమే. ఎన్నికల సమయానికి ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి ఇండియాకి సమస్యలు వచ్చిపడతాయేమో. ప్రతిపక్షాలు తమ కూటమికి ఇండియా అని కాకుండా వేరే ఏదైనా పేరు పెడితే బావుండేది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి తగిన వసతులు కల్పించడం జరిగింది. చారిత్రాత్మకమైన ప్రదేశాలను గురించి వాటి పూర్వ వివరాలను పరిశీలిస్తే ఎన్నెన్నో ముఖ్య విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది. పర్యాటక ప్రాంతాలను చూడడానికి వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేకమైన బస్సు సౌకర్యం కల్పించాలి.

-ఈ. వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇసితో తపాలా శాఖ అనుసంధానమే మేలు!

ప్రస్తుతం 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు, లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు ఓటర్ లిస్ట్ సవరించడం ప్రహస నంగా మారిన నేపథ్యంలో పోస్టాఫీసులకు నిరంతరం అప్‌డేట్ కార్యక్రమంగా ఈ పని అప్పగిస్తే ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. జనాభా గణాంక వివరాలు, ఓటర్ లిస్టుల తయారీకి ప్రభుత్వం ఎంతో ధనం కేటాయిస్తుంది. ఆ ధనంలో కొంతభాగం పోస్టల్ శాఖకు కేటాయిస్తే పోస్ట్‌మ్యాన్లకు సముచితరీతిలో జీతాలు ఇచ్చి పక్కాగా పనిచేయించుకోవచ్చును. అవ సరమైన చోట కొత్తవారిని నియమించి కొద్దిపాటి నిరుద్యోగ సమస్యను కూడా తొలగించవచ్చును. వీరి ద్వారా అయితే దొంగ ఓట్లు తేలిగ్గా గుర్తించవచ్చును.



డాక్టర్ టి.సేవకుమార్

ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ పేరుతో ఓటరు లిస్టులను అప్ డేట్ చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసిన తర్వాత, ఒక్కొక్క జిల్లాకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ప్రతి వెయ్యి మంది నుంచి 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ బూత్‌ల స్థాయిలో ఓటర్ల లిస్టు అప్‌డేట్ చేసేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్‌ఓ) లను నియమించడం జరిగింది. వీరిలో అత్యధికులు వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందే ఉన్నారు. వీరు, వారి బూత్‌ల పరిధిలో ఇంటింటికి తిరిగి చనిపోయిన ఓటర్లను తొలగించడం,18సంవత్సరాలు నిండిన, కొద్ది నెలల్లో 18 సంవత్సరాలు నిండుతాయన్న వారికి ఓటు హక్కును కల్పించడం, ఓటర్ లిస్టులో పేర్లు, ఇంటి అడ్రస్‌లలో తప్పులుంటే సరి చేయడం, ఒక నియోజకవర్గంలోని ఓటర్లు అదే నియోజకవర్గంలో మరో నివాసానికి మారడం, ఒక పోలింగ్ బూత్ నుంచి మరొక పోలింగ్ బూత్‌కి మారడం, ఒక తదితర మార్పులతో కొత్త ఓటర్ల లిస్ట్ రూపొందించడం శరవేగంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని సచివాలయంలో ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించడం జరిగిందన్న విషయం అందరికి తెలిసిందే. ఈ వలంటీర్లను ఓటర్ జాబితా రూపకల్పనలో భాగస్వామ్యం చేయలేదు. అంతేకాక బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగే ఓటర్ల లిస్ట్ అప్‌డేట్ కార్యక్రమంలో వలంటీర్లను పాల్గొనవద్దని కూడా ఆదేశాలు ఉన్నాయి. అయినా కొన్ని జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వీరు వివాదాస్పదంగా మారుతున్నారు. నిజమెంతో తెలియదుకానీ వీరు ప్రతిపక్ష పార్టీ, ఇతర పార్టీల ఓటర్లను తొలగించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి ఓటర్ల జాబితా రూపకల్పనలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను, భాగస్వాములను చేయడం జరిగింది. పోలింగ్ బూత్ స్థాయిలో ఎన్నికల సమయంలోనే కాకుండా, ఓటర్ల జాబితా రూపకల్పనలో కూడా బిఎల్‌ఓలతోపాటు, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లను భాగస్వాములను చేసింది. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా ఓటర్ జాబితాను అత్యంత పారదర్శకంగా తీసుకురావాలని ప్రయత్నించడం జరుగుతోంది. నిజానికి మంచి ఫలితాలే వస్తున్నాయికూడా. అంతేకాక నియోజకవర్గ స్థాయిలో ఆయా నియోజకవర్గాల ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, లోక్‌సభ అంటే జిల్లాస్థాయిలో కలెక్టర్స్ ప్రతి మంగళ, బుధవారాలలో మీటింగ్‌లను ఏర్పాటుచేసి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు అదే విధంగా అధికారుల పనితీరును సమీక్షించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఒక ప్రహసనంగా మారి అధికార పార్టీ, ప్రతిపక్షల మధ్య వాగ్విదాలకు తావిస్తోంది.నేడు అత్యాధునిక కంప్యూటర్లు, ట్యాబ్‌లు, యాప్‌ల వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో కేవలం ఎన్నికల సమయంలోనే ఓటర్ లీస్టులను అప్‌డేట్ చేయడం కాకుండా, నిరంతరం ఓటర్ లిస్ట్ అప్‌డేట్ చేసే విధానాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. లోక్‌సభ ఎన్నికలు జరిగినా, రాష్ట్రాల స్థాయిలో అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా ప్రతిసారి ఓటర్ల లిస్టులను అప్‌డేట్ చేయడం,అలానే ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సవరించడం అంటే జనన, మరణాలను లెక్కించడం, ఆర్థిక స్థితిగతులు, చదువు, కులగణాంకాలు, మతాల వివరాలను సేకరించడం జరుగుతుంది. గతంలో ఈ పనులు స్కూల్ టీచర్స్ ఎక్కువగా చేతివ్రాతతో చేసేవారు. తర్వాత ఇప్పుడు ట్యాప్‌లతో, యాప్‌లతో వివరాలు సేకరించడం జరుగుతోంది.జనాభా లెక్కలు, ఓట్ల జాబితా తయారు చేయడం కోసం టీచర్లు లేదా ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి తిరగడం వల్ల వారి అసలు విధులకు అంతరాయం కలుగుతుంది. ఇప్పుడు ఏ ఉద్యోగిని నియమించినా వారి అసలు విధులకు అంతరాయం ఏర్పడుతోంది. అయితే నేడు అత్యాధునిక కంప్యూటర్స్, ఆన్‌లైన్ సిస్టం అందరికి అందుబాటులోకి వచ్చేసాయి. ఈ శాస్త్ర సాంకేతిక యుగంలో జనాభా లెక్కలు, ఓట్ల జాబితా రూపొందించడంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనాఉంది. దేశవ్యాప్తంగా నగర స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు పోస్టల్ వ్యవస్థ విస్తరించి ఉందన్న విషయం మన అందరికి తెలిసిందే. నేడు సోషల్‌మీడియా, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వచ్చాక ప్రత్యేక ఉత్తరాలు రాసే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. కోర్టు నోటీసులు, ప్రభుత్వ కార్యక్రమాల కవర్లు, లేఖలు తప్ప, ఇతర ప్రైవేట్ సంస్థల,వ్యక్తుల నుండి లేఖలు ఉండటం లేదు. ఈ నేపథ్యంలోనే పోస్టాఫీసులు ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులుగా రూపాంతరం చెందడం, బంగారం అమ్మకాలు, వాణిజ్యకరపత్రాలు పంచడం, గ్రీటింగ్ కార్డులు, పత్రికలను అమ్మడం, గంగాజలం, దేవుడి ప్రసాదాల పంపిణీ, ఆధార్ కార్డుల అప్‌డేట్‌లు, లింక్‌యాప్‌లు వంటి పనులు చేసినా పోస్టాఫీసులు లాభాలలో నడవడం లేదు. జిల్లాస్థాయి, మండలస్థాయి దాదాపు అన్ని గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ డాక్ సేవక్‌లలో కంప్యూటర్స్ లేకపోయినా ఇప్పుడు ఏర్పాటు చేయడం పెద్ద కష్టమేమి కాదు. టెక్నాలజీలో భాగంగా అయినా పోస్టల్ విభాగం ఏర్పాటు చేసుకోక తప్పదు. పోస్ట్‌మ్యాన్ పోస్టులు కొన్ని ఖాళీగా ఉన్నా సమీప ప్రాంత పోస్టుమ్యాన్‌లు వారికి కేటాయించిన పరిధితోపాటు పోస్టుమ్యాన్ లేక ఖాళీగా ఉన్నా పరిధిని కూడా భర్తీ చేస్తున్నారు. వీరికి తమ పరిధిలో ఎవరు పుట్టినా, చనిపోయినా కంప్యూటర్‌లలో అప్‌డేట్ చేసే విధంగా ట్రేనింగ్ ఇవ్వవొచ్చు. అలానే కంప్యూటర్లో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు వచ్చేలా ఆప్షన్ సెట్ చేయడం వలన రోజుకు కొంత మందికి ఓటు హక్కు వస్తుంది. అది కంప్యూటర్ చూపిస్తుంది. వారికి పోస్ట్‌మ్యాన్ ఓటర్ కార్డును ప్రింట్ తీసి ఇంటికి వెళ్లి అప్పచెప్పవచ్చును. అందుకు సర్వీసు ఛార్జీ వసూలుచేసుకునే సదుపాయం కూడా కల్పించవచ్చును. అలాగే తగిన ఆధారాలతో చనిపోయిన వారి ఓట్లను తొలగించే విధంగా ఏర్పాటు చేయాలి. పోస్ట్‌మ్యాన్‌లు ప్రతిరోజూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో తిరుగుతూనే ఉంటారు. కనుక సమాచారం తెలుసుకోవడం చాలా సులభం అవుతుంది. సంబంధిత పత్రాలు తీసుకుని కంప్యూటర్‌లో అప్‌డేట్ చేయవచ్చును. ఇందుకు గల సాధ్యాసాధ్యాలను కేంద్ర ప్రభుత్వం తప్పక పరిశీలించాలి. తపాల శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే పనిచేస్తుంది. కనుక కేంద్ర ఎన్నికల సంఘంతో తపాలా శాఖను అనుసంధానం చేయడం కష్టతరం కాబోదు. ఆధార్ కార్డుతో, మొబైల్ నెంబర్లు, పాన్‌కార్డులు, ఓటర్ కార్డుల అనుసంధానం కూడా చాలా సులభం అవుతుంది. ప్రస్తుతం 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు, లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు ఓటర్ లిస్ట్ సవరించడం ప్రహసనంగా మారిన నేపథ్యంలో పోస్టాఫీసులకు నిరంతరం అప్‌డేట్ కార్యక్రమంగా ఈ పని అప్పగిస్తే ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. జనాభా గణాంక వివరాలు, ఓటర్ లిస్టుల తయారీకి ప్రభుత్వం ఎంతో ధనం కేటాయిస్తుంది. ఆ ధనంలో కొంత భాగం పోస్టల్ శాఖకు కేటాయిస్తే పోస్ట్‌మ్యాన్లకు సముచితరీతిలో జీతాలు ఇచ్చి పక్కాగా పనిచేయించుకోవచ్చును. అవసరమైన చోట కొత్తవారిని నియమించి కొద్దిపాటి నిరుద్యోగ సమస్యను కూడా తొలగించవచ్చును. వీరి ద్వారా అయితే దొంగ ఓట్లు తేలిగ్గా గుర్తించవచ్చును. ఒకే ఇంట్లో వందల సంఖ్యలో ఓటర్లు ఉండటం వంటివి నిరోధించవచ్చును. రాజకీయ పార్టీల పరస్పర రాజకీయ ఆరోపణలకు అవకాశాలు తగ్గిపోతాయి. ఓటర్ లిస్టు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయి ఉంటుంది కనుక వెబ్‌సైట్ నుంచి ఏ నియోజకవర్గం ఓటర్ లిస్టులు అయినా డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చును. నేడు ప్రపంచమంతా ఆన్‌లైన్‌లో నడుస్తున్నవేళ తక్కువ సిబ్బందితో ఎక్కువ పని చేయించే అవకాశంవచ్చిన ఈ కాలంలో నూతన విధానాలకు ఎంత త్వరగా శ్రీకారం చుడితే అంత మంచిది. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి శాశ్వతంగా లేక ఉద్యోగరీత్యా మారిన వారి ఓటులను వారి ప్రాంతాల్లోనే ఉండేలా చేయాలి. దీనివల్ల ఆఫీసుల చుట్టూ తిరగవలసిన అవసరం తప్పుతుంది. ఎంతో సమయం వృధాని అరికట్టవచ్చును. పోస్టాఫీసుల్లో తప్పు చేస్తే బాధ్యుడిపై డిపార్ట్‌మెంట్ పరమైన చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఏదిఏమైనా జనాభా లెక్కలు, ఓటర్ జాబితాల అప్‌డేట్‌ల నిరంతర ప్రక్రియపోస్టాఫీసులకు అప్పచెప్పడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చును. ●



# ప్రకృతి విపత్తులకు కారకులెవరు?

ఐ.ప్రసాదరావు

ఇటీవల కాలంలో హిమాలయ పర్వత శ్రేణులు కలిగిన రాష్ట్రాలు ప్రకృతి విపత్తులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తరచూ భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరుచుకు పడడం దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, భవనాలు కూలిపోతూ ఆ ప్రాంత ప్రజలతోపాటు మొత్తం దేశం అంతా ఏమిటి ఈ బీభత్సం అంటూ ఆశ్చర్యంగా, ఆందోళనలో ఉంది. గత సంవత్సరం జోషిమఠం సంఘటనలతో హడలిపోయి కొంచెం ఊరట కలుగుతున్న సమయంలో నేడు ఈ భారీ వర్షాలు వరదలతో ఆ ప్రాంతాలు, ప్రజలు అంతా తల్లడిల్లిపోతోంది. ఏమిటీ ఈ విపత్తులకు కారణం అని విశ్లేషిస్తే మానవ తప్పిదాలే అని తెలుస్తోంది. ముఖ్యంగా ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని ఇష్టం వచ్చినట్లు ధ్వంసం చేయడమే. పర్యాటకం పేరుతో పలు నిర్మాణాలు చేపట్టారు. కొండలు, గుట్టలు ఇష్టారాజ్యంగా తవ్వి రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. కొండ కోనల్లో మితిమీరిన భవనాలు,రిసార్ట్‌లు నిర్మించడం జరిగింది, జరగుతుంది. అసలే అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితులు, నేల స్వరూపాలు మైదాన, పీఠభూములకు విభిన్నంగా ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకోకుండా, వ్యాపార దృక్పథంతో డబ్బులు సంపాదించాలనే తపనతో పర్యావరణానికి విరుద్ధంగా, నిబంధనలకు విరుద్ధంగా అనేక తవ్వకాలు జరిపి, కొండలను తొలిచి, మైదానాలుగా మార్చి కట్టడాలు నిర్మించారు. దీంతో అసమతౌల్యం తరచూ ఏర్పడుతూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులు భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టారు. మైనింగ్ కార్యకలాపాలు విస్తృతంగా చేపట్టారు. అదే సందర్భంలో ఇటీవల కాలంలో చాలా మంది విహార యాత్రలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తుంది. దీన్ని ఆసరాగా తీసుకుని మరెందరో అనేక రకమైన నిబంధనలకు విరుద్ధంగా కొండలను తొలిచి నిర్మాణాలు చేపట్టారు. కార్పొరేట్ వ్యక్తులు ఏరంగంలో ప్రవేశిస్తే, ఆ రంగం దాదాపు అధ్వాన్నంగా తయారవుతుంది అని చరిత్ర చెబుతోంది. కారణం లాభాలే ధ్యేయంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రకృతి వనరులు, మైనింగ్‌లో పెద్దఎత్తున కార్పొరేట్ ప్రవేశించారు. నిబంధనలు పాటిస్తూ ప్రజా ఉపయోగకరమైన పనులు చేస్తే అందరూ ప్రశంసలు అందుకుంటారు. కానీ అలా జరగకపోవడమే నేటి విపత్తులకు కారణం. అధికంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ప్రజాజీవనం స్తంబిస్తోంది. దీంతో ప్రజలను, పర్యాటకులను ఈ విపత్తుల నుంచి రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున రక్షణ వ్యవస్థకు ఖర్చు చేయవలసి వస్తుంది. ప్రైవేటీకరణ, ఆధునీకరణ అభివృద్ధి పేరుతో రకరకాల అడవులను ధ్వంసం చేయడమే ఈ విపత్తులకు అసలు కారణం అని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమేలు.దేశంలో అనేక ప్రాంతాల్లో అక్రమమైనింగ్ జరుగుతుంది.దీనిపై నిఘాఏర్పాటుచేయాలి. నేరస్తులను కఠినంగా శిక్షించాలి. అయితే అక్రమ మైనింగ్ చేసే వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడం గమనార్హం. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. ఈ హిమాలయ పర్వత పరీవాహక ప్రాంత రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలి. యన్‌జిటి వంటి సంస్థలు ఇచ్చే సూచనలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తూ.చ తప్పకుండా అమలు చేయాలి. పర్యావరణాన్ని రక్షించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చు అని అందరూ గ్రహించాలి. ●

# 'సమగ్రశిక్ష'ఉద్యోగుల వెతలు తీర్చేదెవరు?

డా॥ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు

ఏ దేశ ప్రగతికైనా విద్యే ముఖ్యసాధనం. విద్య అనగా బోధన, నిర్దిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణం. ఇంకనూ విశాలమైన భావంలో పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడం విద్య ప్రాథమిక ఉద్దేశ్యం. మరి ఈ విద్యను అందించేది ఉపాధ్యాయులు మాత్రమే కాదు. వారిని నడిపించేందుకు వారి వెనుక ఉన్న యంత్రాంగం కూడా ఇందుకు ఎంతగానో కష్టపడుతుంది. ఇందుకోసం ప్రభుత్వాలు ఒక ప్రత్యేక శాఖనే ఏర్పాటు చేసుకున్నాయి. ఆశాఖ ద్వారా అనేక విద్యా కార్యక్రమాలను ప్రభుత్వాలు అనాది నుండి నిర్వహిస్తున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో సమగ్ర శిక్ష పథకాన్ని విద్యాభివృద్ధిని సాధించడం కోసం నిర్వహిస్తున్నారు.ఈ పథకంలో కేంద్రం పి.యం పోషణ అభియాన్, బాలికా సంరక్షణ వంటి కొన్ని పథకాలను రూపొందించి అమలు చేస్తుండగా రాష్ట్రాలు వారి అవసరాల మేరకు అభివృద్ధిని సాధించేందుకు కొన్ని పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. వీటన్నింటిని లబ్ధిదారులకు చేరవేసేందుకు ఉద్యోగస్వామ్యం అవసరమవుతుంది. క్షేత్రస్థాయిలో వీరే కీలకంగా వ్యవహరించి లబ్ధిదారులకు అందేలా కృషిచేస్తారు.పై అధికారుల సూచనల మేరకు అన్ని వ్యవహారాలనూ నడిపిస్తారు. ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన ఉన్న అధికారులు పైస్థాయిలో ఉంటే కిందిస్థాయి ఉద్యోగులందరూ రాష్ట్రాలు నియమించుకున్న కాంట్రాక్టు ఉద్యోగులే. నియామక విషయంలో రాష్ట్రాలకే సర్వాధికారాలు ఉంటాయి. పాఠశాల విద్యలో సత్వర పర్యవేక్షణ, అధికార వికేంద్రీకరణ కోసం పాఠశాల సముదాయ విధానాన్ని తీసుకువచ్చి పథకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.కొన్ని పాఠశాలలు కలిపి కాంప్లెక్సుగా వ్యవహరించిప్రతి మండలంలో ఆరు నుండి ఎనిమిది కాంప్లెక్సులను ఏర్పాటు చేసింది. కాంప్లెక్సు స్థాయి నుండి మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఎవరి విధులను వారు నిర్వహించేలా ఏర్పాట్లు జరిగాయి. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ల నుండి ఉన్నతస్థాయిలో రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల వరకు ఎందరినో కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తున్నారు. కాంప్లెక్సు స్థాయిలో క్లస్టర్ రిసోర్సుపర్సన్లు కీలకంగా వ్యవహరిస్తారు. మండలస్థాయిలోకంప్యూటర్ ఆపరేటర్లు, యం.ఐ.ఎస్ కో ఆర్డినేటర్లు, మెసెంజర్లు ప్రత్యేక విద్యకోసం ఐ.ఇ.ఆర్.పిలు జిల్లాస్థాయిలో సహాయ ప్రాజెక్టు అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు. అదే విధంగా రాష్ట్రస్థాయిలో సహాయ అధికారులు, సిస్టమ్, ఎనలిస్టులు, అటెండర్లు, వీరుగాక కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మొదలైనవారు ఈ పథకంలో



భాగంగా పనిచేస్తున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం విద్యా శాఖలో భాగంగా ఉన్న సమగ్ర శిక్షపథకంలో గత 15 సంవత్సరాలుగా 27,168 మంది కాంట్రాక్టు-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 25,728 మంది కాంట్రాక్టు ఉద్యోగులు కాగా 1890 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరి నియామకం అంతా రాతపరీక్ష, మెరిట్‌కం-రోస్టర్‌విధానం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ జిల్లావిద్యాధికారులు సభ్యులుగా ఉన్న కమిటీ ద్వారా జరిగింది. వీరంతా పిజిలు, డిగ్రీలు, బి.ఇడి, టెట్ వంటి ఉన్నత అర్హతలు కలవారే. నియామకం నాటి నుండి నేటి వరకూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో ఈ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోమాత్రం వీరికి అతి తక్కువ వేతనాలే ప్రభుత్వం చెల్లిస్తుంది.పంజాబ్‌రాష్ట్రం జగ్జిత్‌సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం తీర్పు ప్రకారం బేసిక్ పే స్కేల్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీస వేతనాలు చెల్లించడం లేదు. తెలంగాణలో 2014కు పూర్వం ఉన్న ప్రభుత్వం ప్రతి సంవత్సరం వీరికి వేతనాలు పెంచగా 2014 నుండి వేతనాలు పెరగలేదు. కాగా 2018 తరువాత ఇచ్చిన పి.ఆర్.సిలో వీరికి కూడా ఫిట్‌మెంట్ ఇచ్చారు. కాని అది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, వేతనాన్ని పెంపుదలచేయాలని ఉద్యోగుల వాదన. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో కూడా జగన్ సర్కార్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అధికంగా పెంచి టి.ఎ చెల్లింపు, ఇంటెన్సివ్ వంటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. తెలంగాణలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేతనాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసేందుకుఆగస్టు 15 వేడుకల సందర్భంగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోని మిగతారాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేలును అమలు చేస్తూ వేతనాలు చెల్లిస్తున్నారు.2014 ఎన్నికల ముందు హామీలు గుప్పించిన ప్రస్తుత తెలంగాణ సర్కార్ గెలిచిన తరువాత వీరికి మొండి చేయి చూపింది. ఉద్యోగ బాధ్యత రీత్యా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రతిరోజూ వివిధ పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లవలసి వస్తుంది. వీరిలో అనేక మంది రోడ్డు ప్రమాదాల వలన మరణిస్తున్నారు. ఎంతోమంది వైద్యఖర్చుల కోసం అప్పులపాలయ్యారు. అందుకే వీరంతా కనీస ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా వంటి సౌకర్యాలను కోరుకుంటున్నారు. సెర్ప్, మెప్మా వంటి పథకాలు కూడా కేంద్ర,రాష్ట్ర వాటాలతో నిర్వహించే పథకాలే. ఈ పథకాలలో పనిచేసే వారిని తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ చేసి ప్రభుత్వశాశ్వత ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పిస్తుండగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రం విస్మరించింది. అందుకే వీరు పోరుబాట పట్టారు. కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలని, నగదురహిత వైద్య సదుపాయానికి అవకాశం కల్పించాలని, ఉద్యోగ బాధ్యతలలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ఇన్నేళ్లయినా ఈ కష్టాలేమిటని ప్రశ్నిస్తున్నారు. ●

# జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకుంటున్న కుకీ సంఘాలు



**ఇంఫాల్, ఆగస్టు 21:** మణిపూర్‌లో కుకీ ఆదివాసులు మరోసారి జాతీయ రహదారిని నిర్బంధిస్తున్నట్లు ప్రకటించారు. దిమాపూర్-ఇంఫాల్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను సోమవారం తెల్లవారుజాము నుంచి అడ్డుకొంటున్నారు. ఈ కారణంగా మైతేయిలు నివసించే ఇంఫాల్ లోయకు నిత్యావసర సరఫరాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్ మార్గమైన ఎన్‌హెచ్-37ను కూడా అడ్డుకొనేందుకు యత్నాలు జరుగుతున్నాయి. కుకీ-జో జాతుల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందున, పర్వత ప్రాంతాలకు నిత్యావసర సరుకుల సరఫరాలో వైఫల్యం కారణంగా జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకొని ఆందోళనలు చేస్తామని ది కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సివోటియూ) పేర్కొంది. గత వారం నాగా జాతి అధికంగా ఉండే ఉఖ్రుల్ జిల్లాలో ఓ కుకీ-జో విలేజ్ వాలంటీరు హత్యకు గురయ్యాడు. మరోవైపు చురాచాంద్‌పుర్, తెంగ్నౌపాల్ వంటి పర్వత ప్రాంత జిల్లాలకు నిత్యావసరాలను సరఫరా చేసే మార్గాన్ని మైతేయిలు మూసివేశారు. ఆగస్టు 19న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్ ముఖ్యమైన ఔషధాలు, పిల్లల టీకాలను తీసుకొని ముందుకెళ్లలేకపోయింది. దీంతో హెలికాప్టర్లలో ఔషధాలను తరలించాల్సి వచ్చింది. వీటితో పాటు కాంగ్పోక్పి, సేనాపతి జిల్లాలకు కూడా ఔషధాల తరలింపును అడ్డుకొన్నారు. దీంతో అల్లరి మూకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది.

మరోవైపు మణి పూర్ పోలీసులు మాత్రం నిత్యావసరాల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'నిత్యావసరాలతో వస్తున్న 163 ట్రక్కులకు రక్షణ ఇచ్చి పంపించాం.

సున్నితమైన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సాఫీగా ఉండేలా భద్రతా కాన్వాయ్‌ను కూడా ఇస్తున్నాం' అని వెల్లడించారు.

# దేశ ప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతున్న నారీమణులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఢిల్లీలోని మానేక్షా సెంటర్ సోమవారం నిర్వహించిన ఆర్మీవైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము నారీశక్తి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒక సైనికుడి సతీమణి, ఝార్ఖండ్ నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు తమజీవితంలో ఎదుర్కొన్న సమస్యలను గురించి పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొన్న తీరును గురించి వివరించారు. అనంతరం ముర్ము మాట్లాడుతూ ముందుగా ఎడబ్ల్యుడబ్ల్యుఎకు సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇద్దరు వీర నారీమణుల జీవిత కథలను విన్నాము. క్లిష్ట సమస్యలు ఎదురైనా వారు దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందుకే మహిళలను నారీశక్తిగా పిలుస్తున్నారు. సంగీతం నుంచి క్షిపణుల తయారీ వరకు మహిళల పాత్ర ప్రత్యేకమైనది. సమాజంలోని అసమానతలను సైతం ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారు. దేశప్రగతిలో వారి కృషి అనిర్వచనీయం. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనేది పాత సామెత. కానీ నేరు పురుషుడి పక్కనే ఆమె ఉంటోంది అని అన్నారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సతీమణి అర్చనపాండే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముర్ము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో పాటు కేంద్రమంత్రి మీనాక్షి లేఖి కూడా పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాను, కంపించిన భూమి
# కాలిఫోర్నియాలో ప్రకృతి విపత్తులు



**వాషింగ్టన్, ఆగస్టు21:** అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలోలో ప్రకృతి భయపెడుతోంది. ఇప్పటికే హిల్లరీ తుఫాను విరుచుకు పడుతుండగా నేడు భూకంపం కూడా సంభవించింది. 5.1 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా కౌంటీ షరీఫ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోను గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుఫాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6 కోట్ల మంది ఈ తుఫాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుఫాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్‌స్ప్రింగ్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. సోమవారం ఈ తుఫాను ఉత్తర దిశగా కదిలి నెవాడాకు చేరుతుందని అంచనావేశారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అంచనావేస్తున్నారు. దీంతో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ఒరెగాన్, ఇదాహుల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మెక్సికోలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మృతిచెందాడు. లాస్ ఏంజెలెస్ యూనిఫైడ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌ను తెరవరని ప్రకటించారు. అమెరికాలోని రెండో అతిపెద్ద స్కూల్ డిస్ట్రిక్ట్ ఇదే. ఇక్కడ ప్రధానమైన మూడు రహదారులను మూసివేశారు. పామ్‌స్ప్రింగ్స్‌లో దాదాపు ఆరెనెలల్లో కురిసే వర్షం కేవలం ఆరు గంటల్లో కురిసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

# అత్యాచారం వల్ల తల్లికావడం కోలుకోలేని గాయమే

## 27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి



**న్యూఢిల్లీ, 21:** వైవాహిక బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా బలవంతంగా గర్భం దాల్చాల్సి రావడం కోలుకోలేని గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురై, గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లవడం అనేది ఆ దంపతులకే కాదు, వారి కుటుంబసభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ జీవితానికి హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళను తీవ్ర వేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఓ మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో బాధిత మహిళ గర్భవిచ్ఛిత్తికి గుజరాత్ హైకోర్టు అనుమతించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ వ్యథ, వైద్య రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. రేపే ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ, విచ్ఛిత్తి ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంక్యుబేషన్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.

# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను
## ట్రంప్ నోట మళ్లీ అదే మాట



**వాషింగ్టన్, ఆగస్టు 21:** అమెరికా పాలనా పగ్గాల కోసం పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌తో సుంకాల' తెరపైకి తీసుకొచ్చారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక పన్నులు విధిస్తోందని ఆరోపించిన ఆయన 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే ఢిల్లీపై ప్రతీకార పన్నులు విధిస్తానని బెదిరింపులకు దిగారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన 'టారీఫ్ కింగ్' అని పేర్కొన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారత్‌కు జిఎస్‌పిని రద్దు చేశారు. ఈ హోదా వల్ల భారత్ మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు. జిఎస్‌పి (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. తాజాగా ఈ సుంకాల అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ట్రంప్, భారత పన్ను రేట్లపై మళ్లీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'హార్లే-డేవిడ్‌సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారత్ పెద్దమొత్తంలో టారిఫ్‌లు విధిస్తోంది. అక్కడ 100శాతం, 150శాతం, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే మన కంపెనీలు భారత్‌లో ఎలా వ్యాపారం చేయగలవు? మనం వారి దేశానికి వెళ్లి అక్కడే ప్లాంట్‌ను నిర్మిస్తే, మనకు టారిఫ్‌లు ఉండవు. అలా చేయాలనే భారత్ కోరుకుంటోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మన ఉత్పత్తులకు భారత్ 200 శాతం పన్నులు వసూలు చేస్తుంటే మనం మాత్రం వారి ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలు విధించకూడదా? అది సరికాదు. మనం పన్నులు కడితే వారి నుంచి కూడా వసూలు చేయాల్సిందే. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే, భారత్‌పై పరస్పర సమానమైన ప్రతీకార పన్నును విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ హయాంలో భారత్‌కు రద్దయిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్ (జిఎస్‌పి) హోదాను పునరుద్ధరించేందుకు ఇరు దేశాల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ట్రంప్, ప్రైమరీ డిబేట్లకు తాను హాజరుకాబోనని వెల్లడించారు. ఈ బుధవారం జరిగే రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ ప్రైమరీ డిబేట్‌లో తాను పాల్గొనట్లేదని తెలిపారు. భవిష్యత్తులో జరిగే డిబేట్లకు కూడా రాబోనని చెప్పారు. 'నేనెవరో ఎంత విజయవంతంగా అధ్యక్ష పదవిని నిర్వర్తించానో ప్రజలందరికీ తెలుసు. అందువల్ల నేను చర్చలు చేపట్టాల్సిన అవసరం లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. సాధారణంగా రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసే నేతల మధ్య దశల వారీగా బహిరంగ డిబేట్‌లు జరుగుతుంటాయి.

# విమానంలో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు - ప్రయాణికుడి అరెస్ట్

**బెంగళూరు, ఆగస్టు 21:** విమానాల్లో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా మాలే నుంచి బెంగళూరు బయల్దేరిన విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనపై విమానయానసంస్థ ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇండిగోఫ్లైట్ 6ఈ 1128 విమానం మాలే నుంచి బెంగళూరుకు బయల్దేరింది. విమానంలో మాల్దీవులకు చెందిన అక్రమ్ అహ్మద్ అనే ప్రయాణికుడు మద్యం కావాలని మహిళా సిబ్బందిని కోరాడు. అతనికి మద్యం గ్లాసు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆమెను అసభ్యకరరీతిలో తాకుతూ వేధింపులకు గురిచేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ్ ప్రవర్తనను గమనించి ప్రశ్నించేందుకు వచ్చిన మిగతా మహిళా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిని కూడా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. విమానం బెంగళూరు చేరుకున్న అనంతరం మహిళా సిబ్బంది సిఐఎస్‌ఎఫ్ అధికారులకు సమాచారం అందించడంతో అక్రమ్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఇండిగో సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ నుంచి ముంబయి వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా క్యాబిన్ సిబ్బందితో పాటు తోటి మహిళా ప్రయాణికులను లైంగిక వేధింపులకు గురిచేశాడు. వారిని అనుచిత రీతిలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వేధించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీస్, పౌరవిమానయాన సంస్థలకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.



# తీరానికి కొట్టుకొచ్చిన 250 కేజీల డ్రగ్స్!

**ముంబయి, ఆగస్టు21:** మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో గత వారం రోజులుగా తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొచ్చాయి. ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హాశీష్‌ను కస్టమ్స్ విభాగం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ మధ్య కర్దే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుద్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత కర్దే బీచ్‌లో ఆగస్టు 14వ తేదీన 12 కేజీల బరువున్న పది ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలించగా హాశీష్ డ్రగ్స్ అని తేలినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మిగతా బీచ్‌ల్లోనూ ఈ ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. అఫ్ఘానిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానిస్తున్నారు. విదేశీ నౌకల నుంచి ఇది సముద్రంలో పడిపోయి ఉంటుందని, లేదా ఉద్దేశపూర్వకంగా స్మగ్లింగ్ కోసం దీన్ని పడేసి వెళ్లిపోయి ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఈ మాదకద్రవ్యాలను గుర్తించిన అధికారులు ఈ ప్రాంతాల్లో మరిన్ని సోదాలు చేపడుతున్నారు. తీర ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద ప్యాకేజీలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచిస్తున్నారు.


# ఇండియా కూటమి ముంబయి భేటీకి వెళతాం
## ఆప్ కన్వీనర్ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈనెలాఖరులోజరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతామని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తెలిపారు. ముంబయి సదస్సుకు వెళతామని, సమావేశం వివరాలు కూడా మీకే చెపుతామంటూ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ సిఎం వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో ముంబయిలో ఇండియా కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికి రెండు విడతలు పూర్తయిన ఈ సమావేశం మూడోసారి ముంబయిలో జరగనున్నట్లు తేలింది. ఈ కూటమి సదస్సుకు ఈసారి ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఆతిథ్యం ఇస్తోంది. బెంగళూరు సమావేశం తరహాలోనే ముంబయి సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమా వేశంలోనే పార్టీలు తమతమ మధ్య ఉన్న అభిప్రాయభేదాలపై చర్చించుకుంటారని తెలిసింది. ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ, థాకరే శివసేనవర్గాలు సంయుక్తంగా ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియా బ్లాక్ మొదటి సమావేశం జూన్‌నెలలో పాట్నాలో జరిగింది. రెండో విడత భేటీ బెంగళూరులోజరిగిన సంగతి తెలిసిందే. బెంగళూరు సమావేశంలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అపోజిషన్ బ్లాక్‌పేరును ప్రకటించారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పేరును ప్రకటించారు. 26 పార్టీలు నాలుగు గంటల పాటు చర్చించిన అనంతరం ఈ పేరును ప్రకటిం చారు. మొత్తం 11 మంది సభ్యుల కమిటీ సమ న్వయంకోసం ఏర్పాటవుతుందని, కన్వీనం 'పేరును వచ్చే సమావేశంలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడి, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేన థాకరే, ఎస్‌పి, ఎన్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ ఆర్ఎల్డీ, ఎండిఎంకె, కొంగునాడు మక్కదీశీయ కడ్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఫార్వార్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస (జోసెఫ్)'కేరళ కాంగ్రెస్(మణి), అప్నాదళ్ (కామెరవాడి), ఎంఎంకె పార్టీలు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.



# నా భర్త రాజకీయ జీవితం కిరాతకంగా ముగిసింది:సోనియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తన భర్త రాజకీయ జీవితం అత్యంత క్రూరంగా ముగిసిందని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా వీర్ భూమిలో ఆయనకు నివాళులర్పించి ఢిల్లీలోని జవహర్ భవన్‌లో జరిగిన జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సోనియా గాంధీ. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మరికొంత మంది కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. 25వ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ గురించి మాట్లాడుతూ, నా భర్త రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా తొందరగా అత్యంత కిరాతకంగా ముగిసినప్పటికీ ఆయన ఈ కొంత కాలంలోనే ఎవ్వరికి సాధ్యం కాయాన్ని ఎన్నో ఘనతలు సాధించారన్నారు. ఆయనకు దొరికిన కొద్దిపాటి సమయంలోనే దేశం కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎంతో చేశారని జ్ఞాపకముచేశారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో వ్యవహరించడం వల్లనే ఈ రోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లోనూ, మున్సిపల్ కార్యవర్గాల్లోనూ మహిళలు సుమారు 15 లక్షల మందిద ఉన్నారన్నారు. ఇదంతా ఆనాడు రాజీవ్ గాంధీ పంచాయతీల్లోనూ, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడో వంతు స్థానం కల్పించడానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. అలాగే ఓటు హక్కును 21యేళ్ల నుంచి 18 యేళ్లకు కుదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఎజెండాగా చేసుకుంటున్నారు. వీరికి మరికొంత మంది మద్దతు తెలపడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ మత, జాతి, భాష, సంస్కృతులను సున్నితమైన అంశాలుగా చెబుతూ వీటిని అందరం కలిసి పండగలా నిర్వహించుకుంటేనే జాతి ఐక్యత సాధ్యమని నమ్మేవారన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ సద్భావనా అవార్డు 2021-22 సంవత్సరానికి గాను రాజస్థాన్‌లోని గురుకుల పాఠశాల బానస్థలి విద్యాపీఠ్ మహిళల గురుకుల సంస్థకు అందచేశారు. ఆ సంస్థ తరపున సిద్ధార్థ శాస్త్రి మాజీ ఉపరాష్ట్రపతి హామీద్ అన్సారీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.



# చిన్నారులను చిదిమేసిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్ష

**లండన్, ఆగస్టు 21:** లండన్ ఆసుపత్రిలో చిన్నారులకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి హతమార్చిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్షను విధించారు. కొత్తగా జన్మించిన ఏడుగురు పసికందులపై విషప్రయోగంచేసి హత్యచేసినందుకుగాను మాంచెస్టర్‌న్యాయమూర్తి ఈఆదేశాలు జారీచేసారు. లక్కీ లెట్‌బీ అనే నర్సు ఈ ఘాతుకానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలాంటి హేయకరమైన నేరాలకు సంబంధించి నిందితులను ఉపేక్షించడం న్యాయబద్ధం కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. ఇక జీవితకాలంలో ఆమెను ఎప్పటికీ విడుదలచేయకూడదని కూడా జడ్జి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క నేరానికి గాను నిందితురాలు తన మిగిలిన జీవితం మొత్తం జైలులోనే గడపాలనిజడ్జి జేమ్స్ గాస్‌తీర్పు చెప్పారు. 33 ఏళ్ల లెట్బీ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘోరానికి పాల్పడిందని, పైశాచిక ప్రవృత్తి ఆమెలోపేరుకుని ఉన్నదని, ఆమె చేసిననేరాలకు బాధ్యత వహించడం కూడా లేదని జడ్జి పేర్కొన్నారు. ఆమెచేతిలో చిన్నారులు తీరనిబాధ అనునభవించి ఉంటారని అన్నారు. ఈ చిన్నారులకు సంబంధించిన లెట్‌బీ మెడికల్‌రికార్డులను కూడా తస్కరించి తన వద్దనేభద్రపరుచుకుంది. పోలీసులు ఆమె ఇంట్లో తనిఖీచేసినసందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. ఆమె క్షమాపణకు అర్హురాలు కాదని, ఎలాంటి రాజీ ప్రశ్నేలేదని జడ్జి స్పష్టంచేసారు. ఈ శిక్షతోపాటే మరో 70 మంది నేరస్తులు ఇదేవిధమైన జీవితకాల శిక్షను బ్రిన్‌లో అనుభవిస్తున్నారు. అంతకుముందు మైరా హిండ్లే అనే మహిళ కూడా ఇదేవిధమైన శిక్షపడింది. 1960లో తన బాయ్‌ఫ్రెండ్‌తోకలిసి ఐదుగురు చిన్నారులను హతమార్చింది. సీరియల్ కిల్లర్స్ రోజ్‌వెస్ట్, జోన్నా డెన్ని, హిండ్లీ వంటివారు జైలులోనే 2002లో చనిపోయారు. ఒక వైద్యుడు హారాల్డ్ షిప్‌మాన్ 15 మంది రోగులను హత్యచేసారన్న అనుమానంపై ఆతడికి సైతం జీవితకాలపు శిక్ష విధించారు.

అధికారికంగా 15 అని చెపుతున్నా సుమారు 250మందికిపైగా హత్యచేసినట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.



# గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? సుప్రీంకోర్టు ఫైర్

**గాంధీనగర్, ఆగస్టు 21:** మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి హైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నారు. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ హైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తంచేసింది. గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అపార్థం వల్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతా మన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు, అత్యాచార బాధితురాలి పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పు బడుతూ సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీచేసింది.

# స్నేహితుడి కుమార్తెపై లైంగిక దాడి
## ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి, భార్య అరెస్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** స్నేహితుడి కుమార్తెను తానే సాకుతానని నమ్మబలికి తన ఇంటికి తెచ్చుకున్న ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశఖ అధికారిపై పోక్సో కేసునమోదయింది. ఢిల్లీ ప్రభుత్వశాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమోదయ్ ఖాఖా ఆతని భార్యను నిందితులుగా గుర్తించి అరెస్టుచేసారు. పదేపదే ఆమెపైలైంగిక దాడి చేయడంతోపాటు గర్భస్రావానికి ప్రయత్నించారని నిందితుడిభార్యపైనా కేసులునమోదయ్యాయి. 51 ఏళ్ల ప్రేమోదయ్‌ఖఖాతోపాటు ఆతనిభార్య సీమా రాణిని అరెస్టుచేసామన్నారు. సీమారాణికి ఈ సంఘటనలు మొత్తం తెలుసునని, అంతేకాకుండా గర్భం దాల్చిన టీనేజి యువతికి గర్భనిరోధక మాత్రలిచ్చి గర్భస్రావానికి ప్రయత్నించిందని సీనియర్ ఢిల్లీపోలీస్ అధికారి సాగర్‌సింగ్ ఖల్సి చెప్పారు. నిందితుడు కూడా స్థానిక గార్డియన్‌గా ఉన్నాడు. అరెస్టుకు ముందే ఖాఖాను తన పోస్టునుంచి సస్పెండ్‌చేసారు. అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ తాత్సారంచేస్తోందన్న విమర్శలపై పోలీస్ స్పందించి అరెస్టుచేసారు. ఖాకాను ఈ చట్టం పరిధిలో గరిష్ట శిక్ష వేయాలన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ ముఖ్యమంత్రి డిడిని సస్పెండ్‌చేసారని, ఇపుడు పోలీసులు వంతు అని పేర్కొన్నారు. పలుదఫాలుగా నిందితుడు 14 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంచేసాడని, దీనితో ఆమె గర్భవతిగా మారిందని, ఇది తెలిసిన ఖాఖా భార్య అబార్షన్ పిల్స్ ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020 నవంబరు నుంచి 2021 జనవరి మధ్యకాలంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి వైద్యులకు ఈ బాలిక తనపై జరిగిన తీరును వివరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.



# పాస్‌పోర్టును నమిలేసిన శునకం..చిక్కుల్లో పడ్డ వరుడు!

**వాషింగ్టన్, ఆగస్టు 21:** ఒక శునకం చేసిన పనికి ఏకంగా పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల్లో పెళ్లి చేసుకునేందుకు వేరే దేశానికి వెళ్లాలనుకున్న వరుడి పాస్‌పోర్ట్‌ను పెంపుడు శునకం నమిలేసింది. దీంతో ఆ వ్యక్తి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. డొనాటో ఫ్రాట్టరోలిస్ అనే వ్యక్తికి మాగ్డ మ్రజ్రీస్ అనే యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు వారు ఇటలీలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వేడుక ఏర్పాట్లలో భాగంగా బయటకు వెళ్లారు. ఈ సమయంలో డొనాటో పెంపుడు శునకం అతడి పాస్‌పోర్టును నమిలేసింది. ఇంటికి చేరుకున్న అనంతరం కుక్క చేసిన పనిని చూసి అందరూ కంగుతిన్నారు. దీంతో వరుడు స్థానిక అధికారుల దగ్గరికి పరుగులు పెట్టాడు. ప్రత్యామ్నాయం కోసం సహాయం కోరాడు. 'ఆగస్టు 31న ఇటలీలో నా వివాహం జరగనుంది.



రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డా.ఎన్.సుధాకర్‌రావు

## సిద్దిపేటలో హరీశ్ అడ్రస్ గల్లంతుచేస్తా

### మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ

### లేకుంటే స్వతంత్రంగా బరిలోకి

### మంత్రి హరీశ్‌రావుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఝలక్

**హైదరాబాద్(అల్వాల్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు. కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరికి టిక్కెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని లేకుంటే స్వతంత్రులుగా బరిలో ఉంటామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోమవారం అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మైనంపల్లి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తిరుమల శ్రీవారి సందర్శన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు వలనే ఇప్పటివరకు మెదక్ అభివృద్ధి చెందలేదని ఆ ప్రాంతం తన జాగీరుగా ఆయన వ్యవహరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి తాను స్వయంగా బరిలోకి దిగుతానని, మంత్రి హరీశ్ అడ్రస్ గల్లంతు చేస్తానన్నారు. ఉద్యమానికి ముందు నీ పరిస్థితి ఏమిటో గుర్తించాలని నేడు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తన కుమారుడు మైనంపల్లి రోహిత్ సొంత డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నియోజకవర్గంలో సేవ చేశాడని వివరించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని అధిష్ఠానం ప్రకటించింది. రెండోసారి టిక్కెట్ లభించడంపై స్థానిక పార్టీ నేతలు సంబురాలులో ఉండగా తమ నాయకుడు వ్యాఖ్యలు వారిని కలవరానికి గురి చేశాయి. మల్కాజిగిరి బిఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

## నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లకు తుదిగడువు

### 26న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. వీరికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారికి గత శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. ఇప్పటికే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. నేటితో ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు.

## అకౌంట్స్ ఆఫీసర్స్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

### 23 - 25 వరకు అభ్యంతరాలు స్వీకరణ: టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం ఈ నెల 8న పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్ 32-20222 ను డిసెంబర్ 31, 2022లో జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెస్పాన్స్ షీట్స్‌ను సెప్టెంబర్ 20 వరకు అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని తెలిపిన టీఎస్‌పీఎస్‌సీ ఆ తరువాత అందుబాటులో ఉండవని ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో.. ప్రాథమ కీపై అభ్యర్థుల నుంచి ఈ నెల 23 నుంచి 25 సాయంత్రం 5 గంటలవరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

## నేడు సిపిజిఇటి-2023 ఫలితాలు

### ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023 ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 69,377 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,443 మంది హాజరయ్యారు. కామన పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

## రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 6 రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలుల వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, వీరందరూ గగత 16 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామ్ ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని లేఖలో గుర్తు చేశారు. తెలంగాణలో కూడా తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఆశతో సెకండ్ ఏఎన్ఎంలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంతోమంది ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన తమరు సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

### యాదాద్రీశుడి బంగారు విమాన నిర్మాణానికి

# ఐదు కిలోల పసిడి విరాళం

- విరాళం సమర్పించిన త్రిదండి చినజీయర్‌స్వామి



బాలాలయం ప్రదేశంలో భూమిపూజ చేస్తున్న చినజీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి బంగారు విమాన నిర్మాణానికై శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి తరుపున 5 కేజీల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ముందుగా చిన జీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పాత్రికేయులతో చినజీయర్ స్వామి మాట్లా డుతూ .. యాదాద్రి దేవస్థాన నిర్మాణ సమ యంలో బంగారు విమాన నిర్మా ణార్థం 1 కేజీ బంగారు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ స్వామి వారికి బంగారాన్ని సమర్పించడం ఆలస్యం అయ్యింది కావున స్వామి వారికి వడ్డీతో సహా ఒక కేజీకు మరో 4 కేజీలు జోడించి 5 కేజీల బంగారాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ 5 కేజీల బంగారం మై హోం ఇండస్ట్రీస్ తరుపున 2 కేజీల బంగారం సహకరించగా, మై హోమ్ కన్స్ట్రక్షన్ తరుపున మూడు కేజీలు సహకరించారని, మొత్తం 5 కేజీల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణా ధికారికు సమర్పించడం జరిగిందని అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంగళ శాసనములు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాలలో దేవస్థానాలు నిర్మించడం వలన అసలు శ్రీస్వామి వారి జన్మప్రదేశం యొక్క దేవస్థాన ప్రాశస్త్యం తగ్గుతున్న వేళ .. ప్రాచీన శిల్ప ప్రచాణాన్ని కళ్ళకు కట్టే విధంగా నిర్మింపచేయడానికి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్య మంత్రి కేసిఆర్‌కు మరొక్కసారి మంగళశాసనములు తెలుపుతు న్నామని, అదేవిధంగా ఇతర భక్తులు కూడా బంగారు విమాన నిర్మాణానికి వారు ప్రకటించిన బంగారాన్ని సమర్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా శ్రీ స్వామి వారి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత్ భవనం నిర్మాణం తలపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాలయం ఉన్న ప్రదేశంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం నమ్మొద్దు

### కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లపై మంత్రి హరీశ్‌రావు నాతో మాట్లాడలేదు

### పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి వచ్చారు. కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లు చేయవద్దని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తనకు సూచించ లేదని డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి తనకు ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నట్టుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం కొత్తగూడెంలోనే ఉన్నానని.. అక్కడి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు గడప గడపకు గడల కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పేరు రావడంతో గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలు, మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా కొత్తగూడెంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని స్పష్టం చేసిన శ్రీనివాసరావు సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని చెప్పారు.

## మద్యం అమ్మకాల్లో తెలంగాణది మొదటి స్థానం

- మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో రాష్ట్రం కలకల
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో కలకలలాడు తుందని హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ ఎద్దేవాచేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజే శ్వరరావు తలపెట్టిన ఇంటింటికి బిజెపి పాదయాత్రలో భాగంగా 50రోజులకు చేరడంతో సోమవారం ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన డబుల్‌బెడ్ ఇండ్లు, ఫించన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫల మైందని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ సహకారంతో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం చేయించి, ఫించన్లను అందజేస్తామని తెలిపారు.

అదేవిధంగా వైద్యంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా అందించేదిశగా బిజెపికృషి చేస్తుందని, విద్యలో సైతం నాణ్యతకు ప్రాముఖ్యతను ఇస్తామన్నారు. ఎల్లమ్మబండలోని సర్వే నెంబర్ 57లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ అయ్యేలాచేసి అందులో శ్మశానవాటికను సైతం తమ స్వలాభాలకు వాడు కుంటున్న ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి ప్రాంతంలో సీనియర్ నాయకుడైన దివంగతనేత వడ్డేపల్లి నర్సింగరావు కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50 రోజులుగా బిజెపి భరోసాయాత్ర చేపట్టడం అభి నందనీయమన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు



యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

పన్నాల హరీశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాయినేని సూర్య ప్రకాశ్‌రావు, అద్వానీ సూర్యారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల జీవనోపాధులు పెంపొందిస్తాం

- డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మైనార్టీలకు 4శాతం రిజర్వేన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ 12శాతం రిజర్వేషన్ చేస్తామని ఆచరించలేదని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మైనార్టీ డిక్లరేషన్ అంశంలో చైర్మన్ షబీబర్ అలి నేతృత్వంలో సమావేశం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు రాష్ట్ర ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ మైనార్టీ చైర్మన్ సోహైల్ పాల్గొన్నారు. ముస్లిం డెవలప్మెంట్ వక్ఫ్‌బోర్డు భూములు పరిరక్షణ వంటి అంశాలపై విధానలు రూపకల్పన చేస్తామని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల కోసం కెసిఆర్ ఏవమీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనకు ఈ బాధ్యతలు ఇచ్చారని ధన్యవాదాలు షబ్బీర్ తెలిపారు.

### కెసిఆర్ చరిత్రలో పొరపాటు చేస్తున్నారు

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో ఓ పొరపాటు చేస్తున్నారని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితం అక్కడే కామారెడ్డి గడ్డపై ముగించుకోవాలని కెసిఆర్ అనుకుంటున్నారని షబ్బీర్ అలి అన్నారు. పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మొదలై సిఎంగా అభివృద్ధి చెందిన కెసిఆర్ మళ్ళీ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మారే తీర్పు కామారెడ్డి ప్రజలు ఇస్తారు మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఇవ్వలేదు ఒక్కరి ఉపాధి కల్పించబడలేదు. మైనార్టీసబ్‌ప్లాన్ నిధులు కేటాయించలేదు. కామారెడ్డికి లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని గత ఎన్నికల్లో కెసిఆర్ హామి ఇచ్చారు ఎక్కడ ఇచ్చారో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ళ నుంచి కామారెడ్డికి నీరు తీసుకొచ్చేందుకు వైఎస్ ప్రయత్నం చేశారని ఆప్రాజెక్టును నిలిపివేసిన ఘనుడు కెసిఆర్ అని ఆయన అన్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి లో కూడా సిఎం పోటీచేయడం వ్యక్తులను టార్గెట్ చేయడమేనని అన్నారు. కామారెడ్డి ప్రజలపై తనకు విశ్వాసం ఉందని కెసిఆర్‌ను అక్కడ ప్రజలు ఓడిస్తారని చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి కెసిఆర్ చేసిందేమిలేదని ఉద్ఘాటించారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతులు, నేతల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, దొంతు నర్సింహ్మంరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్‌పార్టీ మూపించిన పార్టీకి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి రాగానే 100రోజుల్లో స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. 10 సంవత్సరాల్లో రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. లక్షల టన్నుల చెరుకు క్రసింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీని పునరుద్దరించకపోగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టనప్పుడే తీవ్రమైన నిరసన వ్యక్తం చేశామన్నారు.

## బాలలతో భిక్షాటన..తాగుబోతు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బిక్షాటన చేస్తున్న వారిపై వారి వెనకాల వున్న వారిని పట్టుకు నేందుకు పోలీసుల దాడుల పరంపర కొ నసాగుతూనే వుంది. గడచిన నాలుగు రోజులుగా 60 మంది వరకు యాచకులతో పాటు వీరిచే బిక్షాటన చేయిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం నాడు ఫిలింనగర్‌లో పసిబాలల చేత వారి తల్లిదండ్రులకు తెలియకుండా యాచక వృత్తిలో దించిన తాగుబోతును కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల అదనపు డిసిపి హనుమంత రావు మీడియాకు వెల్లడించారు. ఫిలింనగర్‌లోని బసవతారక నగర్‌కు చెందిన సూర్యప్రకాష్ (36) ఓ మాజీ ఫోటోగ్రాఫర్. ఇతను ఓ తాగుబోతు. తన వ్యసనాల కోసం అతను ఫిలింనగర్‌కు చెందిన ఐదుగురు బాలురచేత బిక్షాటన చేయించ సాగాడు. ఇందుకోసం వారిని వీలువున్న సమయంలో బస్ స్టాప్‌లలో ముఖాలకు ముసుగులు ధరింపచేసి, చేతిలో తాళం వేసిన ఓ చిన్నపాటి స్టీల్ బాక్స్‌ను ఇచ్చాడు. ఈ బాక్స్‌కు క్యూ ఆర్ కోడ్ కూడా ఇచ్చాడు. ఎవరైనా డబ్బులు వస్తే బాక్స్‌లో వేసే విధంగా జాగ్రత్త పడ్డాడు. ఇదే సమయంలో ఎవరైనా ఫోన్ పే చేసినా తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశాడు. ఐదుగురు బాలలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా బిక్షాటన చేయించడం ఇతగాడి ప్రత్యేకత. పార్ట్ టైంగా ఈ బాలురు బిక్షాటన చేస్తుండగా ఇందుకుగానూ సూర్యప్రకాష్ వీరికి నిత్యం 50 రూపాయలు ఇచ్చేవాడు. నిత్యం కనీసం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వచ్చేలా చూసుకునేవాడు. సాయంత్రం నిర్ణీత గడువు ముగియగానే సూర్యప్రకాష్ వచ్చి బాలల వద్ద నుంచి బాక్స్ తీసుకుని అందులోని డబ్బు లను తీసుకునేవాడు. ఇలా కొన్ని నెలలుగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారం సాగుతోంది. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, ఫిలింనగర్ పోలీసులు సోమవారం ఉదయం దాడిచేసి మొదట ఐదుగురు బాలలను, ఆ తరువాత వీరిని ఈ వృత్తిలో దించిన సూ ర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మూడు స్టీల్ బాక్స్‌లతో పాటు అందులోని 640 రూపాయలను, ఒక స్మార్ట్ ఫోన్‌ను కాగా బిక్షాటన చేస్తున్న ఐదుగురు బా లురను సికింద్రాబాద్‌లోని అమన్‌వేదిక స్నేహ ఘర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చగా సూర్యప్రకాష్‌ను తదుపరి విచారణ నిమిత్తం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.



బాలలచే బిక్షాటన చేయిస్తూ పోలీసులకు పట్టుబడిన తాగుబోతు

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయండి

### ఇసికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ అధికార పార్టీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ సుధీర్ఘ లేఖను భారత చీఫ్ ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు రాసినారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు పెరుగుతాయని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంకు అవకాశం కల్పించకుండా ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేవలం బందోబస్తుకు మాత్రమే అవకాశం కల్పించి, అధికార కార్యక్రమాలకు మంత్రులను ఎమ్మెల్యేలను దూరంగా వుంచాలని ఆయన సూచించారు. 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేసి లిస్టు విడుదల చేసినారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రారంభోత్సవాలకు కొత్తపథకాల ప్రకటన చేయకుండా చేయాలని కోరారు.

## పోలీసుల వల్ల గాయపడిన గిరిజన మహిళ లక్ష్మికి డబుల్‌బెడ్ ఇల్లు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసు దాడిలో గాయపడిన లక్ష్మీబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించి బాధితురాలికి మూడులక్షల రూపాయల నగదు, ఒక డబుల్‌బెడ్ ఇల్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బాధిత మహిళను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్షరూపాయల నగదు ఇచ్చారని ఆయనతోపాటు మరికొంత మంది సుమారు ఐదు లక్షల నగదు జమచేసి బాధితురాలు అందజేశామని ఆయన తెలిపారు. మరొక ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదింటి పెళ్లిని ఘనంగా జరిపేలా చేయాలని మంత్రికి విహెచ్ లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సబితా ఇంద్రారెడ్డి పూనుకోవాలని ఆయన కోరారు. ఈనెల 30న ఆమె కూతురు వివాహం అన్ని పార్టీలు బాధ్యతగా తీసుకొని చేయాలని హన్మంతరావు కోరారు.

## డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్

### ఫింగర్ ప్రింట్స్, మిస్సింగ్ కేసులు, జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలపై దృష్టి సారించాలి : డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన క్రైం రికార్డు బ్యూరో విభాగాల అర్ధ వార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్ సోమవా రం జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఈ ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఆయా జిల్లాలు,



డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

కమిషనరేట్లకు చెందిన డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో డిసిఆర్‌బి, సిసిఆర్‌బిలు ఎంతో కీలకంగా వు న్నాయని అన్నారు. పోలీసు శాఖలో యూనీఫాం సర్వీస్ విషయంలో అధికారులు, సిబ్బంది రాజీలేకుండా పనిచేయాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో కేసుల విషయంలో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరించారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో మరింత తీవ్రంగా వ్యవహరించాలని ముఖ్యంగా చిన్నతనంలో కనిపించకుండా పోయిన బాలల విషయంలో దర్పన్ సహాయాన్ని తీసుకోవాలని, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించి మరింత నాణ్యత వచ్చేలా చూడాలని ఆయ న ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలు, బెయిల్‌పై వచ్చే నేరగాళ్లపై నిరంతరం నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు. ఫింగర్ ప్రింట్స్ విషయంలో మరింత దృష్టి సారించాలని, నేరాలు జరిగిన ప్రాంతంలో లభించే వేలిముద్రలను పాత నేరగాళ్ల వేలిముద్రలతో పోల్చి చూడడాన్ని తీవ్రం చేయాలని ఆయన కోరారు. వేలిముద్రల విభాగం అధికారుల పనితీరు వల్ల అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు పట్టుబడిన విషయాన్ని డిజిపి ఈ సందర్భంగా ఉదహరించారు. ఇక డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బం ది తమ విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వుండాలని ఆయన కోరారు. కోర్టు కేసులను పర్యవేక్షించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ స మావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, డిఐజి గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్లు రానివారికి వేరే అవకాశాలుంటాయి..

## మిగిలిన నాలుగు సీట్లు 4 రోజుల్లో ఖరారు: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** పార్టీ వ్యతిరేకమ కార్యకలాపాలకు పాల్పడితే వారిని సహించబోమని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తేల్చి చెప్పారు. యాంటీ పార్టీ ఎవరు పోయినా సరే... వాళ్లు ఎంత పెద్దవాళ్లైనా సరే వారిని పార్టీ నుంచి బయటకు పంపుతాం, క్రమశిక్షణ చర్యలు చిన్నచిన్నగా ఉండవని, వంద శాతం చర్యలు ఉంటాయి, పీకి అవతల పడేస్తాం, వాళ్ల ఖర్మ వారు పడుతారని కెసిఆర్ హెచ్చరించారు. బిఆర్ఎస్ అభ్యర్థుల తొలిజాబితా విడుదల అనంతరం కెసిఆర్ మీడియాతో మాట్లాడారు. శ్రావణమాసం... సోమవారం మంచి ముహూర్తం, ధనుర్ లగ్నంలో పండితులు, వేద పండితులు నిర్ణయించినటువంటి కరెక్ట్‌గా 2:38 తర్వాత అంటే... అదే ప్రకారం ఆ సమయం తర్వాత జాబితా విడుదల చేశాం' అనిపేర్కొన్నారు. తప్పకుండా పార్టీ ఘన విజయం సాధించి, తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని సర్దుబాటు చేసుకుని, మంచి అవగాహనతో జాబితా రూపొందించామని తెలిపారు.
భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి మద్దతు ఇస్తున్నారని, తాండూరులో కూడా పట్నం మహేందర్‌రెడ్డి కూడా రోహిత్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఇలా ఉన్నంతలో అన్ని సర్దుబాటు చేసుకుని, ఈ లిస్ట్ విడుదల చేశామని కెసిఆర్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల జాబితాలో ఈసారి పెద్దగా మార్పులు, చేర్పులు లేవని, కేవలం 7 మాత్రమే మారాయని వివరించారు. ఇందులోనూ కొందరు మంచి అభ్యర్థులు ఉన్నారని చెప్పారు. ఉదాహరణకు వేములవాడ ఎమ్మెల్యే అద్భుతమైన వ్యక్తి అని, అయితే ఆయన పౌరసత్వానికి సంబంధించి న్యాయవివాదం ఉన్న నేపథ్యంలో తప్పనిసరై మార్చాల్సి వస్తున్నదని తెలిపారు.
బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వైరా, కోరుట్ల, ఉప్పల్‌లో అభ్యర్థులు మారారు. కామారెడ్డిలో స్వయంగా తానే పోటీ చేస్తున్నానని కాబట్టి అది మార్పు కిందికి రాదన్నారు. కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన ఆరోగ్య కారణాల దృష్ట్యా టికెట్‌ను ఆయన కుమారుడికి ఇవ్వాలని కోరారు. ఆయన విన్నపం మేరకు డాక్టర్ సంజయ్‌కి టిక్కెట్ ఇస్తున్నామన్నారు. ఈసారి జాబితాలో మరో నాలుగు కొత్త ముఖాలు ఉన్నాయని, ములుగు జెడ్పీ ఛైర్‌పర్సన్ నాగజ్యోతి ములుగు నియోజకవర్గంలో పోటీ చేస్తారని, కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత, హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తారని వెల్లడించారు.
నర్సాపూర్, జనగామ, నాంపల్లి, గోషామహల్ పెండింగ్‌లో ఉన్నాయని, రాబోయే నాలుగు రోజుల్లో ఫైనల్ చేస్తామని తెలిపారు. సీట్లు వచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని, వారు అద్భుతమైన విజయం సాధిస్తారని, సాధించాలని కోరుకున్నారు. పార్టీ పెద్ద సముద్రం లాంటిదని, టికెట్లు రానివారికి మల్టీపుల్ అవకాశాలు ఉంటాయని, రానంత మాత్రాన చిన్నబుచ్చుకుని, హడావుడి పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.
తప్పకుండా రాబోయే రోజుల్లో అవకాశాలు వస్తాయన్నారు. మొత్తం రాజకీయ జీవితం అంటే ఎమ్మెల్యేనే కాదని, ఎమ్మెల్సీ అవకాశం ఉంటుందని, రాజ్యసభ ఎంపీ అవకాశం ఉంటదని, జిల్లా పరిషత్ ఛైర్మన్లు అయ్యే అవకాశం ఉంటదని కెసిఆర్ పేర్కొన్నారు.



సోమవారం సిఎం కెసిఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిసిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి. ఫొటో మంత్రి కొప్పుల ఈశ్వర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటర్ భయం పట్టుకుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో ఓటర్లు తన్ని తరిమేస్తారని ఆయనకు బాగా అర్థమైనట్టుందన్నారు. అందుకే ముందు జాగ్రత్త రెండో స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రికే సొంత నియోజకవర్గంలో గెలుస్తాననే దమ్ము లేదన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల దిక్కుమాలిన పాలనకు నిదర్శనం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అనడానికి సంకేతం. దొరగారు ఇన్నాళ్లు గజ్వేల్ ప్రజలను కలిసింది లేదన్నారు. వాళ్ల గోసలు తెలుసుకున్నది లేదు. వాళ్ల గోసలు తెలుసున్నది లేదు. పేరుకు ముఖ్యమంత్రి నియోజకవర్గమైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు రాలేదన్నారు. దళితబంధు ఆందకపాయ అన్నారు. కెసిఆర్ గజ్వేల్‌కి ఎమ్మెల్యే అన్ని సంగతి ఏనాడో మరిచిపోయిందన్నారు. కెసిఆర్‌కు నిజంగా దమ్ముంటే తమ పరిపాలనమీద తనకు నమ్మకం ఉంటే సొంత నియోజకర్గంలో గజ్వేల్‌నుంచే గెలిచి చూపించాలని సవాల్ చేస్తున్నామన్నారు.

## మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రాబోదని కెసిఆర్‌కు అర్థమైంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే జాబితా చూస్తుంటే, మరోసారి అధికారంలోకి రాలేమని కెసిఆర్‌కు అర్థమైనట్లు తెలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రోజురోజుకు తెలంగాణలో బిజెపికి పెరుగుతుతున్న ఆదరణ చూసి కెసిఆర్‌లో ఆందోళన మొదలైందన్నారు. గజ్వేల్‌తో పాటు ఉత్తర తెలంగాణలోని కామారెడ్డి నుంచి కెసిఆర్ పోటీ చేయాలని నిర్ణయించడం, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటుగా బిజెపికి అన్ని వర్గాల్లో పెరుగుతున్న గ్రాఫ్ కారణంగా కెసిఆర్‌లో నెలకొన్న భయానికి నిదర్శనం అన్నారు. బంగారు కుటుంబ సభ్యులు లోకసభలో మహిలలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో దొంగ దీక్షలు చేస్తారు. తెలంగాణ మాత్రం 33శాతం అంటే 3+3 కలిసి ఆరు సీట్లే మహిళలకు కేటాయిస్తారు. ఇదేనా మీ బంగారు కుటుంబానికి వచ్చే లెక్కలు ఇదేనా మహిలలకు మీరు చేయాలనుకున్న న్యాయం అన్నారు. మెజారిటి ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు ఇవ్వడం ద్వారా కెసిఆర్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించినట్లు స్పష్టమవుతుందన్నారు. ఐదు సంవత్సరాలుగా ఆ ఎమ్మెల్యేలు వాళ్ల నియోజకవర్గాల్లో చేస్తున్న అవినీతి, అక్రమాలకు పచ్చజెండ ఊపినట్లు అయిందన్నారు. నిజాయితీగా పోటీ చేస్తే ఎలాగూ గెలిచేది లేదు, అందుకు కనీసం అక్రమంగా సంపాదించిన డబ్బుతోనైనా ప్రయత్నించాలనేది కెసిఆర్ ఆలోచనగా ఉందన్నారు.

## తెలంగాణలో మొత్తం ఓటర్లు 3.06 కోట్లు

### ముసాయిదా జాబితా విడుదల చేసిన ఇసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో ఓటర్ల సంఖ్య 3.06 కోట్లకు చేరింది. ఈ మేరకు రెండో ప్రత్యేక సవరణకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,06,42,333గా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. అందులో పురుషులు 1,53,73,066 కాగా, మహిళలు 1,52,51,797 మంది, ఇతరులు 2133 మంది ఉన్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 35,356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో సాధారణ ఓటర్లు 3,06,26,996 మంది కాగా, ప్రవాసులు 2742 మంది, సర్వీసు ఓటర్లు 15,337 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారి సంఖ్య 4,76,597గా ఉన్నట్లు సీఈవో తెలిపారు. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 2,99,77,659. అప్పటి నుంచి కొత్తగా 8,31,520 మందిని ఓటరు జాబితాలో చేర్చగా... 1,00,82,183 మంది పేర్లను తొలగించారు. ముసాయిదాపై సెప్టెంబర్ 19వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు సమర్పించవచ్చని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. అర్హత కలిగి ఉండి, ఓటు హక్కు లేనివారిపైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తమ ఓటును అకారణంగా తొలగించినట్లు ఎవరైనా భావిస్తే వారు కూడా అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతివారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.

**హైదరాబాద్‌లో 40లక్షల మంది ఓటర్లు**

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 40,30,989 మంది ఓటర్లు ఉన్నట్లు వికాస్‌రాజ్ వెల్లడించారు. అందులో పురుష ఓటర్లు 22,09,972 మంది కాగా, మహిళా ఓటర్లు 20,90,727 మంది ఉన్నారు. ఇతరుల ఓట్లు 290.న అత్యధికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,56,995 మంది, అత్యల్పంగా చార్మినార్ నియోజకవర్గంలో 2,16,648 మంది ఓటర్లు ఉన్నట్లు ముసాయిదా చెబుతోంది. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈసీ వెల్లడించింది. అక్టోబర్ 4న ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు పేర్కొంది.

## బిఆర్ఎస్ జాబితాలో 40 మంది రెడ్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** బిఆర్ఎస్ తొలి జాబితాలో 115 మంది పేర్లు ఉన్నాయి. వీరిలో 40 మంది రెడ్లు ఉండగా, బీసీలు 23 మంది ఉన్నారు. వెలమలు 11 మంది(కెసిఆర్ రెండు చోట్ల పోటీ), కమ్మలు ఐదుగురు, ఎస్సీలు 20 మంది, ఎస్టీలు 12 మంది ఉన్నారు. ముస్లింలు ఇద్దరు, వైశ్యలు ఒక్కరు. బ్రాహ్మణలు ఉన్నారు, ఈ మొత్తం జాబితాలో ఏడుగురు మహిళలు ఉన్నారు.

## 45 మంది ప్రముఖులకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 21, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధరంగాల్లో విశేషమైన కృషిచేసిన ప్రముఖులను కీర్తి పురస్కారాలతో సత్కరిస్తూ వస్తోంది. దీనికి కొనసాగింపుగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 45మందిని కీర్తి పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. పురస్కారాలకు ఎంపికైన వారిలో : డా. చెన్నమనేని హన్మంతరావు ఆధ్యాత్మిక సాహిత్యం; డా. వెలుదండ వెంకటేశ్వరావు ప్రాచీన సాహిత్యం; సంగెనేని రవీంద్ర సృజనాత్మక సాహిత్యం; ఎన్. గోపాలకృష్ణ కాల్పనిక సాహిత్యం; చేవూరు సుబ్బారావు అనువాద సాహిత్యం; డా. రూప్‌కుమార్ డబ్బీకార్ అనువాదం; సంగనభట్ల చిన్నరామకిష్టయ్య బాలసాహిత్యం; రేగులపాటి విజయలక్ష్మి ఉత్తమరచయిత్రి; చలసాని వసుమతి ఉత్తమ రచయిత్రి; కె. ప్రభాకర్ వచన కవిత; చెఱకు సత్యనారాయణరెడ్డి గేయకవిత; నందాపురం బిచ్చయ్య పద్యరచన; డా. శాస్త్రుల రఘుపతి పద్యరచన; కూర చిదంబరం కథ; చుండూరు సీత నవల; రామచల్ల ఉపేందర్ హాస్యరచన; ఎన్. ఆర్. పృథ్వి వివిధప్రక్రియలు; నాగబాల సురేష్‌కుమార్ ఉత్తమ నాటకరచయిత; దొంతి జంగయ్యగౌడ్ ఉత్తమనటుడు; బెంగుళూరు పద్మ ఉత్తమనటి; అభినయ శ్రీనివాస్ నాటకరంగంలో కృషి; వెంకు జనరంజన విజ్ఞానం; డా. గుంజి వెంకటరత్నం పరిశోధన; ప్రొఫెసర్ అమరేశం రాజేశ్వరశర్మ ఛందస్సు; ప్రొ. అన్నంరాజు సుబ్బారావు సాహిత్య విమర్శ; వల్లూరి రమేష్ అవధానం; డా. సాకేభారతి మహిళాభ్యుదయం; విన్నకోట మురళీకృష్ణ లలితసంగీతం; డా. చల్లా విజయలక్ష్మి శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు; తేలు విజయ జానపద గాయకులు; వై. గంగాధర్ జానపద కళలు; డా. షేక్‌హసీన జీవితచరిత్ర; పరాంకుశం వేణుగోపాలస్వామి పత్రికా రచన; పేరిణి శ్రీనివాస్ పేరిణి నృత్యం; డా. చింతా రవిబాలకృష్ణ కూచిపూడి నృత్యం; ధనంజయ లాడె సంఘసేవ; టి. రమేష్ హేతువాద ప్రచారంలో కృషి; ప్రొ. కందిమళ్ల భారతి గ్రంథాలయ సమాచార విజ్ఞానం; వేముల శ్రీనివాసులు గ్రంథాలయకర్త–ముల్కనూరు; వేముల వెంకటేశ్వర్లు సాంస్కృతిక సంస్థ నిర్వహణ; అలీ ఇంద్రజాలం; శ్యాంమోహన్ కార్టూనిస్టు; డా. సంధ్యాలక్ష్మి జ్యోతిషం; మేకిరి దామోదర్ ఉత్తమ ఉపాధ్యాయుడు; భార్గవి చిత్రలేఖనం–మహిళ ఉన్నారు. త్వరలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఒక్కొక్కరికి కీర్తి పురస్కారంతోపాటు 5,116 రూపాయల నగదుతో ఘనంగా సత్కరిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

## 2598 మద్యం దుకాణాలకు ముగిసిన లక్కీడ్రా

### దరఖాస్తులు తక్కువ వచ్చాయని 22 దుకాణాల డ్రా నిలిపివేత

### మద్యం దరఖాస్తులతో 2,629.80 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో 2598 మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీ కోసం సోమవారం లక్కీ డ్రా నిర్వహించారు. ప్రశాతంగా లక్కీ డ్రా ముగిసింది. అబ్కారి అధికారుల సమక్షంలో ఆయా జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాలో డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబర్‌పేట రాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ లక్కీ డ్రా తీశారు. మద్యం వ్యాపారులు పోటెత్తినారు. డ్రాలో పాల్గొనే వ్యాపారులకు పాస్‌లు జారీ చేశారు. పాస్‌లు వున్నవారిని మాత్రమే డ్రా కేంద్రాల్లోకి అనుమతించారు. ఆగస్టు 2న 2023-25 ఎక్సైజ్ సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానంకు నోటిఫికేషన్ వేశారు. దుకాణా కేటాయింపులో గౌడ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఆగస్టు 3న రిజర్వేషన్ కల్పించాల్సిన దకాణాలను కలెక్టర్లు ఎంపిక చేశారు, ఆగస్టు4 నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం ముగిసింది. 2620 దుకాణాలకు గాను 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. 2,629.80 కోట్ల ఆదాయం లభించింది. సరూర్‌నగరలో 10908 దుకాణాలు శంషాబాద్‌లో 10811 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2021లో 68691 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా లక్కీ డ్రా తీసే ప్రాంతాల్లో మద్యం వ్యాపారులు పెద్ద ఎత్తున రావడంతో ట్రాఫిక్ పెరిగింది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడా తాత్కాలికంగా విధించారు. ఈసారి వాక్ ఇన్ దుకాణాలు ఎక్కువగా తెరిచే అవకాశం ఉంది. రెండు లక్షల డిడిలు తీయడానికి రద్దైన రెండువేల నోట్లు బ్యాంకులకు వచ్చి చేరాయి.

**22 దుకాణాల లక్కీ డీప్ నిలిపివేత : అబ్కారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

తెలంగాణ వ్యాప్తంగా 22 షాపులకు అతి తక్కువ దరఖాస్తులు రావడంతో వాటికి సంబంధించిన లక్కీడ్రాను నిలిపి వేస్తున్నామని అబ్కారి మంత్రి శ్రీనివాసగౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు. మద్యం దుకాణాల కేటాయింపు కోసం లక్కీ డ్రా పారదర్శకంగా సిసి కెమెరాల పర్యవేక్షణలో ఏ చిన్న పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా తప్పుచేస్తే కఠినంగా చర్యలు తీసుకంటామని హెచ్చరించారు. గతంలో ఇతర రాష్ట్రాల మద్యం వ్యాపారులు వచ్చి విచ్చలవిడిగా కల్తీ మద్యం విక్రయించేవారని మాఫియా వల్ల ఎక్సైజ్ సుంకం రాకుండా చేసే పరిస్థితి ఉండేదని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇదంతా వుండేదని తెలంగాణ ఏర్పాటు తో నకలి మద్యం కల్తీ మద్యం విక్రయాలు నిలిచిపోయాయి అని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక లక్షా 31వవేల 970 మంది మద్యం షాపులు కావాలని దరఖాస్తులు చేసుకున్నారని ఆయన తెలిపారు. 2598 షాపులకు మాత్రమే లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## కృష్ణ నీరు సాగుకు వద్దు.. తాగడానికే: కెఆర్ఎంబి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కృష్ణా నదిలో నీరు తక్కువగా ఉన్నందున సాగునీటి కోసం కాకుండా తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే వాడుకోవాలని కృష్ణా నది నిర్వహణ బోర్డు (కెఆర్ఎంబి) త్రిసభ్య కమిటీ సమావేశం పేర్కొంది. హైదరాబాద్‌లోని జలసౌధలో కెఆర్ఎంబి సమావేశం సోమవారం జరిగింది. బోర్డు సభ్య కార్యదర్శి రాయిపురే, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఈ ఎన్సీ నారాయణరెడ్డి హాజరైనారు. తెలంగాణ ఈ ఎన్సీన మురళీధర్ సమావేశంకు హాజరు కాలేదు. త్రిసభ్య కమిటీ సమావేశం వాయిదా వేయాలని మురళీధర్ రెండు రోజుల క్రితం బోర్డుకు లేఖ రాసినారు. సమావేశంకు హాజరైన నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలు వివరించారు. ఎపి అవసరాల కోసం హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ ఎడమ కాల్వాకు సంబంధించి 30 టిఎంసిల నీరు అడిగారు. కెఆర్ఎంబి త్రిసభ్య సంఘం కార్యదర్శి రాయిపురే మాత్రం నీరు తక్కువ నదిలో అందుబాటులో ఉందని చైర్మన్ సంప్రదించి నీటి కేటాయింపులు చేపడుతామని తెలిపారు. గత ఏడాది ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నీటిని వాడుకొందని ఆ నీటిని జమచేయాలని వాటిని పరిగణలోకి తీసుకొని నీటి కేటాయింపులు జరుపాలని కృష్ణా నది యాజమాన్యం బోర్డు చైర్మన్‌కు తెలంగాణ లేఖను రాసింది. ఆగస్టు 11న మురళీధర్ లేఖ రాస్తు 2022-23 సంవత్సరంలో 205 టిఎంసిలను 34:66 నిష్పత్తిలో పంచుకోవాల్సి వుండగా 51 టిఎంసిలు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వాడుకొందని ఆయన వివరించారు. ఇక వచ్చేసంవత్సరం నుంచి 50:50శాతం నీటి కేటాయింపులు వుండాలని తెలంగాణ కోరుతున్నది. 66:34 నిష్పత్తిలో బచావత్‌ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసిల నీటిని వాడుకోవడం సాధ్యం కాదని తెలంగాణ తెగేసి చెప్పింది. కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖకు లేఖలు రాస్తూ తెలంగాణ ఒత్తిడి పెంచుతున్నది.

## కావేరి వివాదంపై సుప్రీం ప్రత్యేక బెంచ్‌కు సిజె సమ్మతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** తమిళనాడు ప్రభుత్వం కావేరి రిజర్వాయర్లనుంచి 24వేల క్యూసెక్కుల జలాలను విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై ప్రత్యేకధర్మాసనం ఏర్పాటుకు సుప్రీం సీజె డివైచంద్రచూడ్ అంగీకరించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరు అత్యవసరమని అందువల్ల 24 వేల క్యూసెక్కుల జలాలు విడుదలయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయాలనికోరారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ పిటిషన్‌ను విచారించారు. కావేరి జలాల వివాదంపై విచారణకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేయాలని, ప్రస్తుతం డెల్టా జిల్లాల్లో ఉన్న పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అత్యవసరమని అన్నారు. కౌన్సెల్ విజ్ఞప్తిమేరకు బెంచ్ మరొక ధర్మాసనం ఏర్పాటుకు అంగీకరించింది.
కావేరి వాటర్‌మేనేజ్‌మెంట్ అథారిటీ ఈనెల 11వ తేదీ 15వేల క్యూసెక్కులనుంచి పదివేల క్యూసెక్కుల నీరు విడుదలచేయాలని ఆదేశించిందని, కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి వచ్చే పక్షం రోజుల్లో ఈ నీటిని విడుదలచేయాలని కోరారు. అయితే కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికీ అమలుచేయలేదన్నారు. బిల్లిగుండులు రిజర్వాయమరులో ఈనెల 11నుంచి 14వ తేదీవరకూ చూస్తే 6148, 4852, 4453, నాలుగువేల క్యూసెక్కుల నీటిమట్టం ఉందని అభ్యర్థనలో వివరించారు. కర్ణాటకనుంచి తమకు రావాల్సిన వాటా జలాలను నిక్కచ్చిగా పంపిస్తేనే సాగులో ఉన్న పంటలకు వీలవుతుందన్నారు. 14.913 లక్షల ఎకరాల సాగునీరు మెట్టూరు రిజర్వాయరుకింద సాగవుతోందని, బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే జలాలపైనే మెట్టూరు ఆయకట్టు ఆధారపడి ఉంటుందని తమిళనాడు ప్రభుత్వం వాదించింది.



కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి విడుదలచేసే జలాల ఆధారంగానే తమిళనాడుకు జలాలు అందుతాయని, నైరుతి రుతుపవనాలకాలలో భారీ ఎత్తున నీరు సాగయి ఉందన్నారు. వర్షాకాలంలో కురువాయి, సాంబా పంటలు కావేరి డెల్టాలో సాగయ్యాయని, మెట్టూరు రిజర్వాయరుకు నైరుతి రుతుపవనాల కాలంలో కీలకంగా మారతాయని తెలిపారు. 40 లక్షలమంది రైతులు ఈఆయకట్టుపై ప్రత్యక్ష పరోక్షంగా ఆధారపడి ఉన్నట్లు తమిళనాడు తరపున ముకుల్ రోహత్గి వాదించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యానే తమిళనాడుకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించిన విధంగా కర్ణాటక ప్రభుత్వం కావేరి జలాలను విడుదలచేయాలని, నెలవారీ షెడ్యూలు పూర్తిచేయాలనికోరారు. తమిళనాడు ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం సెప్టెంబరు నెలకు రావాల్సిన వాటాను కూడా విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలనికోరారు. 28.849 టిఎంసిల నీరు రావాల్సి ఉందన్నారు. తమిళనాడుకు చట్టబద్ధంగా రావాల్సిన జలాలను విడుదలచేయాలని ఆదేశించాల్సిందిగా కోరారు.

## సచివాలయంలో 25న గుడి, చర్చి, మసీదు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ సచివాలయ నూతన భవన ప్రాంగణంలో నిర్మించిన దేవాలయం, చర్చ్, మజీదులకు ఈ నెల 25వ తేదీన ప్రారంభం చేయనున్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వీటిని ప్రారంభిచనున్నారు. వీటికి సంబంధిన పనులను సోమవారం అధికారులు పరిశీలించారు. చిన్న చిన్న పనులు ఉన్నా వాటిని ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మ పెద్దలు, పూజారుల సలహాలు, చూసనలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ నుండి భక్తులకు గుడి అందుబాటులోకి రానుందని, మజీద్, చర్చి కూడా అదే రోజు ప్రారంభమవుతుందని చెప్పారు.

## 119 స్థానాల్లో ఏడుగురు మహిళలకు టిక్కెట్లు ఇచ్చారు?

### మహిళా రిజర్వేషన్‌పై ఎమ్మెల్సీ కవితకు మాట్లాడే వాక్కు లేదు: బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం నుంచి పక్కదారిన పట్టించేందుకు ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ డ్రామా ఆడారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. ఈమేరకు సోమవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ నుంచి పోటీ చేయబోయే ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ చూసాక తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 119 స్థానాల్లో ఏడుగురు మహిలలకు టికెట్ ఇచ్చిన మీకు మహిలా రిజర్వేషన్ బిల్లు కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. జనాభాలో 50శాతం ఉన్న మహిళలకు బిఆర్ఎస్ పార్టీ మూడు శాతం టికెట్ ఇస్తూ, దేశ వ్యాప్తంగా పార్టీ కమిటీలలో మహిలలకు 30శాతం రిజర్వేషన్లు ఇస్తున్న బిజెపి మీద వీళ్ల పోరాటం చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు.

## తెలంగాణలో వర్షాల కోసం రైతుల పూజలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వర్షాల పరిస్థితులు అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్న మాదిరిగా తయారయ్యాయి. దీంత అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు. ఈ ఏడాది వర్షాలు రావడమే ఆలస్యంగా వచ్చాయి. మే చివరి వారంలో విత్తుకున్నటువంటి పత్తి విత్తనాలు వర్షాలు లేక మొలకెత్తకపోవడంతో జూన్ చివరి వారంలో రైతులు మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. తొలకరి జల్లులు కురుస్తున్న సమయంలో రెండవ సారి విత్తనాలను నాటిన రైతులకు భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని చేకూర్చాయి. ఆ వర్షాలకు సైతం తట్టుకుని ఉన్న పంటలు ప్రస్తుతం నీటి తడులు లేక అల్లాడుతున్నాయి. పూత దాడిలో దశలో ఉన్న పంటలన్నీ వర్షం కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితుల నుండి తమను గట్టెక్కించాలని రైతులు దేవతలు, దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వర్షా కాలం మొదట్లో చేయాల్సిన వరదపాషాలు వరుణి దేవుడి మొక్కలు అన్నీ కూడా అగస్టు నెల వచ్చినప్పటికీ చేస్తూనే ఉన్నారు. తెలంగాణలోని అల్లంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, శాంతినగర్, మానవపాడు, అయిజ తదితర మండలాల్లో శ్రావణ తొలి శుక్రవారం నుండి రైతులు తమ గ్రామాల్లోని ఇష్ట దేవాలకు మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఎద్దుల బండలను కట్టి ఊరేగింపుగా కావిడ్లను తీసుకెళుతున్నారు. తుంగభద్ర నది నుండి మహిళలు నీటిని తీసుకువచ్చి దేవతా మూర్తులకు అభిషేకాలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో పలారం బండి బండ్లను కట్టి ఊరంతా ఊరేగించారు. భగవంతుడికి ముడుపులు కట్టారు. వర్షాలు కురిపించి తమను ఈ పరిస్థితుల నుండి గట్టెక్కించాలని రైతులు దేవుళ్లను వేడుకుంటున్నారు.

## సింగరేణి ఫ్లోటింగ్ సోలార్ పవర్‌ప్లాంట్‌కు బ్రేక్!

### అనుమతులివ్వని రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ ఏర్పాటు చేయ తలపెట్టిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్‌కు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని తోగుట మండలంలో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాట్లుకు తెలంగాణ సర్కార్ అనుమతులు ఇవ్వకపోవడం చర్చనీయాంశమైంది. ఈ రిజర్వాయర్‌ను 50 టిఎంసీల సామర్థ్యంతో నిర్మించడంతో ఇక్కడ ఫ్లోటింగ్ సోలార్ పవర ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇక్కడ 250 మెగావాటల సామర్థ్యం కలిగిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టుకు అనువైనదిగా గుర్తించి, ఆ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. దీంతో ప్రభుత్వం గత ఏడాది ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక సర్వే చేయించి ఒక నివేదికను రూపొందించింది. అయితే దీనిపై ఇంత వరకూ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా పక్కన పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే మల్లన సాగర్ రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల నిర్వసితులు దాదాపు 16 వేల మందికి పైగా గజ్వేల్ సమీపంలోని కాలనీకి తరలించారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు మల్లన్న సాగర్ రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇస్తే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అందువల్లే ప్రస్తుతం దీనికి ఎటువంటి అనుమతులు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచినట్లు వెల్లడవుతోంది.

## బలహీనపడిన రుతుపవనాలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వర్షాలు తగ్గు ముఖం పట్టాయి. నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండటంతో వర్షాలు తగ్గు ముఖం పట్టాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే ఇదే సమయంలో దట్టమైన మేఘాలు లేకపోవడంతో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కాకపోయినా, ఓ మోస్తరు వానలు కురిసే చాన్స్ ఉందని పేర్కొంది. అలాగే మెదక్, సంగారెడి తదితర జిల్లాల్లో జల్లులు పడే వీలుందని వెల్లడించింది.

## ఉల్లి 5 లక్షల క్వింటాళ్ల బఫర్ స్టాక్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఉల్లి ధరలు పెరిగినట్లయితే వాటిని అదుపులో ఉంచేందుకు 5 లక్షల టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్‌గా ఉంచాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే 3 లక్షల టన్నుల సేకరణ లక్ష్యాన్ని చేరుకోవడంతో ఈ ఏడాది ఉల్లి బఫర్ పరిమాణానిన 5 లక్షల టన్నులకు పెంచనట్లు కేంద్రం ఒక ప్రకనటలో తెలిపింది. గత వారం ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత అదనపు సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు దాదాపు లక్ష టన్నుల ఉల్లిని సేకరించానలి వినియోగదారుల వ్యవహారాల జాతీయ సమాఖ్య, నేషనల్ అగ్రికల్చరల్ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలను కూడా ఆదేశించింది.

# ఉస్తాద్ భగత్‌సింగ్ సంగతులు

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ తొలిసారి కలిసి ఇండస్ట్రీలో ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటైన గబ్బర్‌సింగ్‌ను అందించారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మరో స్పెషల్‌మూవీ



ఉస్తాద్ భగత్‌సింగ్‌తో అలరించబోతోంది.. ఈసినిమా మాసీవ్ షెడ్యూల్ సెప్టెంబర్ 5నుంచి ప్రారంభం కానుంది.. ఈ లెంగ్తీ షెడ్యూల్‌లో పవన్‌తోపాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్సులు



కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ లేటెస్ట్ యాక్షన్ మూవీ జవాన్... ఫ్యాన్స్, ప్రేఓకులు ఎంతో అతృతగా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెనా ఖంఫ్యాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి యాక్షన్ కొరియోగ్రాఫర్స్ జవాన్ సినిమాకు ఫైట్స్ డిజైన్ చేయటం టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారింది. జవాన్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవన్నీ కథలో భాగంగా ఉంటూనే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించనున్నాయి.. ఏకంగా 6గురు అత్యుత్తమ యాక్షన్ మాస్టర్స్ ఈసినిమాకు వర్క్‌చేయటం విశేషం. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు.. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

**జాతీయ పురస్కారం అందుకున్న కలర్‌ఫొటో, తెల్లవారితే గురువారం చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన చిత్రం బెదురులంక 2012.. కార్తీకేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించారు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి యువరాజ్ సమర్పకులు.. ఈ శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా బెన్నీ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

## 2012లో 21 రోజులు ఏం జరిగింది



నేను పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే..సినిమా లంటే ఆసక్తి, ప్రేమ, ఆరేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా.. తర్వాత నిర్మాతగా ఎంట్రీ అయ్యా.. ఈచిత్రం కథలో ఫియర్ (భయం) కూడ ఓ పాత్ర పోషిస్తుంది.. అందు కుని బెదురులంక 2012 అని పెట్టాం.. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది. అనేది కథ.. మేం చెప్పాలనుకున్న కథకు 2012 నేపథ్యం అవసరం. కథ వేరుగా ఉం టుంది.. 100 పర్సెంట్ ఫోకస్ అంతా 2012 మీద ఉండదు. కలర్‌ఫొటో సమయం లోనే ఈ కథను ఓకే చేశా.. కార్తికేయతో ఒక్కశాతం కూడ ఇబ్బంది లేదు. ఆయనతో మళ్లీ పనిచేయాలని అనుకుంటున్నా. కార్తీకేయ చాలా ప్రొఫెషనల్. అతనితో మరో సినిమా చేద్దామని అనుకుంటున్నాం.. తనకు నచ్చినట్టు జీవించే పాత్రలో కార్తికేయ కన్పిస్తారు. అతడ్ని సమాజం ప్రశ్నిస్తూ ఉంటుంది. హీరో ప్రేయసి పాత్రలో నేహాశెట్టి కన్పిస్తారు. క్లాక్స్ విజన్ స్క్రీన్ మీదకు రావటానికి ఎక్స్‌పీరియన్స్, టెక్నీషియన్లు అవసరం అన్పించింది. సంగీత దర్శకుడిగా మణిశర్మగారు కాంప్రమైజ్ కాలేదు..తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే.. మూడు పాజెక్టులు, ఒకే చేశాం.. ఈచిత్రం విడుదల తర్వాత అనౌన్స్ చేస్తాం.

# 'రామన్న యూత్' రిలీజ్ డేట్



అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం రామన్న యూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెర కెక్కుతున్న ఈచిత్రాన్ని ఫైర్ ఫ్లైఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం సెప్టెం బర్ 15న విడుదల కానుం ది.. తాజాగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను లోక్‌సత్తా వ్యవ స్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ విడుదల చేశారు. కార్య క్రమంలో హీరో, దర్శకుడు అజయ్ నవీన్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 15న రామన్న యూత్ చిత్రాన్ని ప్రేక్ష కులముందుకు తీసుకు రాబోతున్నట్టు తెలిపారు.

**మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు ఈమూవీని తెరకెక్కించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ నిర్మించిన ఈసినిమా ఆగస్టు 25న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ సాక్షివైద్యతో ఇంటర్వ్యూ విశేషాలు ఆమె మాటల్లోనే..**



## అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను....

ఏజెంట్ సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను ప్రవీణ్‌సార్ చూశారు.. ఈసినిమాకు కొత్త హీరోయిన్ అనుకున్నారు. ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని అనుకునానరు. అందుకే తీసుకున్నారు. మంత్రిగా నాజర్‌గారి పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కన్పించే నా పాత్ర చాలా బాగుంటుంది. ప్రవీణ్‌గారు సన్నివేశాలను తెరకెక్కించే విధానం, ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. భిన్న రకాలుగా తీస్తూ ఉంటారు.. ఆయన డైరెక్షన్ అద్భుతంగా ఉంటుంది. వరుణ్‌తేజ్ పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చారు. ఎలా ఉంటారో అని నేను భయపడుతూ ఉండేదాన్ని. కానీ ఆయనే పిలిచేవారు. మాట్లాడేవారు. ఆయనెంతో ఒదిగి ఉండేవారు.. నాకు ఈ ప్రయాణంలో ఆయన ఎంతో సాయం చేశారు. ఇపుడు తెలుగు కొంచెం కొంచెం అర్థం అవుతుంది.. ఏజెంట్ బాగా ఆడకపోయినపుడు కాస్త బాధగా అన్పించింది. నాకు పర్సనల్‌గా ఎలాంటి ఫీలింగ్ అన్పించలేదు. కానీ టీం ఎంతో కష్టపడి పనిచేసింది.. అంత కష్టపడి పనిచేసినా ఫెయిల్ అవ్వటం బాధగా అన్పించింది.. ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది.. నెక్స్ట్ సాయి ధరమ్‌తేజ్ గారి సినిమాను చేస్తున్నాను. జూలైలో ఖాళీగా ఉండటంతో ప్రైవేట్ ఆల్బమ్ చేశాను.తెలుగులోనూ అలాంటి అవకాశం వస్తే ప్రైవేట్ ఆల్బమ్‌లో నటిస్తాను. సమంత చేసి యశోద లాంటి సినిమాలు వస్తే చేయాలని ఉంది.. ప్రేమకథా చిత్రాలు కూడ చేయాలని ఉంది. ఈసినిమాకు నేను డబ్బింగ్ చెప్పుకున్నాను. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్‌ప్రసాద్‌గార్లు చాలా మంచి వారు.. బాపిగారు ఎపుడూ సెట్స్‌మీదకు వచ్చేవారు. అందరినీ పలకరించేవారు. అందరి బాగోగులు చూసుకునేవారు.. అలాంటి నిర్మాతలు ఉండటం చాలా అరుదు. తెలుగు ప్రేక్షకులు నన్ను చాలా ప్రేమిస్తున్నారు. తెలుగుభాషను నేర్చుకుని అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను. నాకు తెలుగులో అల్లు అర్జున్ అంటే ఇష్టం. రామ్‌చరణ్‌గారు నటించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుచూశా.. మా ట్రైలర్‌ను ఆయన రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది..

# 'ఉపేంద్ర గాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. అమీర్‌పేటలోని సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై తొలిసన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు



క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత మాట్లా డుతూ,మా స్వస్థలం విశాఖలో మేం నెలకొల్పిన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఇక హీరోగా నటిస్తున్న మా అబ్బాయితోనే వరుసగా తొమ్మిది సినిమాలు తీయాలని సంకల్పించినట్టు తెలిపారు. ఇప్పటికే నాలుగు నిర్మాణంలో ఉన్నాయన్నారు. కార్యక్రమం లో దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె, హీరో కంచర్ల ఉపేంద్ర,హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# 'పరాక్రమం' ప్రీటీజర్ రిలీజ్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించ బోతున్న చిత్రం పరాక్రమం.. ప్రస్తుతానికి ఈచిత్రం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉంది. .సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో తెలుగు షెడ్యూల్స్‌లో 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసి వచ్చేఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా తాజాగా ఈచిత్రం ప్రీటీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఒక నటుడిగా, దర్శకుడిగా అందరికీ సుపరిచితమే అన్నారు. ఇపుడు బిఎస్‌కె మెయిన్‌స్ట్రీమ్ అనే నా సొంత నిర్మాణ సంస్థ ద్వారా వెండితెరకు రాబోతున్నానని అన్నారు. ఫ్యామిలీ మొత్తం సినిమా హాలుకు తరలివచ్చే కథాంశంతో పరాక్రమం అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రెండు షెడ్యూల్స్‌తో 30రోజుల షూటింగ్ పూర్తవుతుందన్నారు. గొప్ప సంకల్పంతో నేను నిర్మించబోయే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.

# యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ 'వెపన్' టీజర్

ప్రముఖ నటుడు సత్యరాజ్, వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమా టీజర్‌ను మేకర్స్ రీసెంట్‌గా విడుదల చేశారు. టీజర్‌ను చూస్తుంటే



చాలా ఆసక్తికరంగా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌లో సత్యరాజ్, వసంత్ రవి పాత్రలను నెక్స్ట్ రేంజ్‌లో రూపొందించినట్టు తెలుస్తోంది. నటన పరంగా వీరిద్దరూ తమదైన విలక్షణతను చాటుకునేలా పెర్ఫామెన్స్ అందించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హీరో ఆశిష్ కొత్త చిత్రం స్టార్ట్

రౌడీ బాయ్స్ చిత్రంతో హీరోగా తెరంగేట్రం చేసి తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్ హీరో ఆశిష్.. ఇపుడు సెల్ఫిష్ చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈసినిమా 50 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసినిమాసెట్స్‌పై ఉండగానే, ఆశిష్ మూడో చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది.. రొమాంటిక్ హారర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కనుంది. ఈ ఏడాది



దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో బలగం మూవీని అందించిన యంగ్ ప్రొడ్యూసర్లు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డిలతోపాటు నాగార్జున మల్లిడి నిర్మిస్తున్నారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రారంభోత్సవానికి ప్రముఖ దర్శకడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చినబాబు, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఇతర నటీనటులు, టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# సుడిగాలి సుధీర్ 'గోట్' గ్లింప్స్

సుడిగాలి సుధీర్ ప్రస్తుతం హీరోగా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూడు చిత్రాల్లో హీరోగా నటించి తనదైన నటనతో వెండితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయన చేస్తున్న నాలుగో చిత్రం 'గోట్'.. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తు



న్నారు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు. సోమవారం ఈచిత్రం గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయింది.. రెండు పాటలు చిత్రీకరణ పూర్తయింది.



# మందారంలో జుట్టు విటమిన్లు



మందారంలో ఉండే విటమిన్లు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా కుదుళ్ల దృఢంగానూ మారుస్తాయి. మరి ఇందుకోసం ఏం చేయాలంటే..

**మందారపూల నూనె :** పది చొప్పున మందార ఆకులు, పువ్వులను తీసుకుని మీక్సీలో మెత్తగా రుబ్బి కప్పు నూనెలో వేసి మరిగించాలి. ఆపై అది సగం అయ్యాక చలారనిచ్చి ఒక గాజు సీసాలోకి తీసుకోండి. దీన్ని వారానికోసారైనా కుదుళ్ల నుంచి మొదళ్ల వరకూ పట్టించి అరగంట ఆగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.

**పెరుగు-మందార ప్యాక్ :** నాలుగు చొప్పున మందార పూలను, ఆకులను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమానికి నాలుగు టీ స్పూన్ల పెరుగు కలిపి మాడు నుంచి చివర్ల వరకూ ప్యాక్ వేసుకోవాలి. దీన్ని ఓ గంట ఉంచి గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతూ కనిపిస్తుంది.

**మెంతితో...** చుండ్రుని నివారించడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. ఒక స్పూన్ మెంతులు గుప్పెడు మందారాకులు తీసుకుని మిక్సీ పట్టి, కప్పు పెరుగులో దీన్ని కలిపి కుదుళ్లకు పట్టించి ఆరనివ్వాలి. ఆపై అరగంటాగి తలస్నానం చేస్తే సరి. చుండ్రు తగ్గుతుంది.

**గోరింటాకు వేసి :** ఇది జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. గుప్పెడు గోరింటాకు, నాలుగు మందార ఆకులు, పువ్వులు తీసుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి. దీన్ని మొదళ్ల నుంచి కుదుళ్ల వరకూ పట్టించి గంటసేపు ఆరనివ్వాలి. సాంద్రత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే కురులు పట్టు కుచ్చులా నిగనిగలాడతాయి.

**కొబ్బరిపాలు కలిపి :** కప్పు కొబ్బరి పాలల్లో రెండు స్పూన్ల పెరుగు, మందార పువ్వుల పేస్ట్. నాలుగు స్పూన్ల కలబంద గుజ్జును కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి అరగంట ఆగి తలస్నానం చేస్తే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇలా వారానికి రెండుసార్ల చొప్పున చేస్తే చక్కని ఫలితం ఉంటుంది.

**ఉసిరి-మందార ప్యాక్ :** ఉసిరిలో ఉండే సి విటమిన్ జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతుంది. పావు కప్పు ఉసిరిపొడికి, ఆరుటేబుల్ స్పూన్ల మందారపొడి, అరకప్పు పెరుగు, రెండు స్పూన్ల పాలను కలిపి తలకు బాగా పట్టించాలి. ఆరాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరిపోతుంది. నెలలో కనీసం నాలుగుసార్లైనా ఇలా చేయడం వల్ల జుట్టురాలే సమస్యను నియంత్రించవచ్చు. ❑

# దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్..



**ప్రకృతి అందాలు.. శిల్పి సృజనాత్మకత.. చిరుత చురుకుదనం.. ఇవీ రామకృప అనంతన్‌కు స్ఫూర్తి. అలాగని ఆవిడ శిల్పో, చిత్రకారిణోకాదు.. వాహనాల డిజైనర్ ! దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్ ఆవిడ! యువతకు కట్టిపడేసిన మహీంద్ర థార్, ఎక్స్‌యూవీ 700 ఆమె సృజనాత్మకతకు ప్రతిరూపాలే! ఆటోమొబైల్ రంగానికీ, ప్రకృతికీ సంబంధమేంటని సందేహమా? ఆవిడ మాటల్లోనే తెలుసుకుందాం..**

ట్రె క్కింగ్, పురాతన కట్టడాల సందర్శన, ఆలయాల్లో శిల్పకళను పరిశీలించడం నా అభిరుచులు. చిన్నప్పట్నుంచీ ఏటా ఏదోక ప్రాంతాన్ని చుట్టిరావడం అలవాటు. మాది తమిళనాడులోని మధురై. అక్కడి మీనాక్షి అమ్మవారి ఆలయం ఎన్నిసార్లు చూసినా నాకు కొత్తగానే తోస్తుంది. వెయ్యికాళ్ల మండపంలో ప్రతి స్తంభమూ ఓ కళాఖండమే. వేల ఏళ్లనాటి ఆ రాతి శిల్పాల్లో వస్త్రాలు, ఆభరణాలు చెక్కిన విధానం ఆశ్చర్యపరుస్తుంది. ట్రెక్కింగ్ చేసేటప్పుడు ప్రకృతి వర్ణాలు, వన్యమృగాలను పరిశీలించడం నా ఇష్టమైన వ్యాపకం. వీటన్నింటినీ కారు డిజైనింగ్‌లో ఉపయోగిస్తుంటా.

ఆటోమొబైల్ రంగంలో అడుగు పెట్టాలనేది చిన్నప్పటి కల. బిట్స్-పిలానీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్, ఐడిసి స్కూల్ ఆఫ్ డిజైన్, ఐఐటి-ముంబయి నుంచి డిజైనింగ్ కోర్సులు చేశా. 1997లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరి.. బొలెరో, స్కార్పియో వంటి కార్లకు ఇంటీరియర్ డిజైనింగ్ చేశా. కారు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండాలి. చూడగానే మనసు దోచేయాలి. అనేవి సూత్రాలుగా పెట్టుకున్నా.

**నూతన శకానికి...** ఆటోమొబైల్ డిజైనర్‌లో ఓ కళాకారుడు ఉండాలి. అప్పుడే అభిరుచి, సృజనాత్మకతలను మేళవించగలం, వినియోగదారుడిని ఆకట్టుకోగలమని నమ్ముతాన్నేను. అందుకే నింగిలో మారే రంగులే నేను డిజైన్ చేసే వాహనాల వర్ణాలవుతాయి. శిల్పి సృజనాత్మకత, చిరుత వేగం, చురుకైన దాని కళ్లు. వంటివన్నీ నా డిజైన్లలో ప్రతిఫలిస్తాయి. హెడ్‌లైట్లు, హ్యాండిల్స్, వెనుక టెయిల్ సహా అన్నింటికీ చిరుతను స్ఫూర్తిగా తీసుకుంటా. అవే నాకు ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. 2019 నుంచి రెండేళ్లపాటు మహీంద్రాలో చీఫ్ డిజైనర్‌గా సేవలం దించి, దేశంలోనే తొలి మహిళా డిజైన్ చీఫ్‌నయ్యా, 2021 బయటికొచ్చి సొంతంగా 'కక్స్ స్టూడియో' ప్రారంభించా. ఆటోమొబైల్ పరిశ్రమలో నూతన శకాన్ని ఆవిష్కరించాలన్నది నా లక్ష్యం. అందుకే మైక్రో మొబిలిటీ విధానంలో 'టీడబ్ల్యూఓ 2' వాహనాలను డిజైన్ చేశా. ఆటోమొబైల్ పరిశ్రమలోని వృథానే వీటికి ఆధారం. ప్రస్తుతం వీటిని అభివృద్ధి చేసే పనిలోఉన్నా. ఓలా ఎలక్ట్రిక్‌లో హెడ్ ఆఫ్ డిజైనర్‌గానూ చేస్తున్నా. నేను డిజైన్ చేస్తున్న ఎలక్ట్రిక్ కారు, బైకు త్వరలో మార్కెట్‌లోకి విడుదలవనున్నాయి. తాము తక్కువన్న భావనతో అమ్మాయిలు కొత్త ప్రయత్నానికి జంకుతారు. ఇంట్లో చూపే భేదభావమూ దానికి కారణమే! వాటిని పక్కనపెట్టి మీ ప్రత్యేకతను గుర్తించండి. ఆ దారిలో సవాళ్లెన్ని ఎదురైనా ధైర్యంగా సాగండి. ఏ అడ్డంకులూ మిమ్మల్ని ఆపలేవు.

**ఆ దారులే.. తెలిపాయి..** మొదటిసారి వాహనాన్ని డిజైన్ చేసే అవకాశం వచ్చినప్పుడు అద్భుతంగా చేసి, నిరూపించుకోవాలనుకున్నా. ఎన్నో ఆలోచనలు చేశా. మహీంద్రా సంస్థ కూడా యువత ఏం కోరుకుంటోందన్న దానిపై సర్వే నిర్వహించింది. అది తెలిసి, నేనూ భాగస్వామిని అవుతానన్నా. అందులో భాగంగానే పర్వత ప్రాంతాలకు ఎలాంటి వాహనాలు అనువైనవో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలనిపించింది. అక్కడి రోడ్డు మార్గాన్ని పరిశీలించడానికి మనాలి నుంచి శ్రీనగర్‌కు దాదాపు 15 గంటలు బజాజ్ అవెంజర్ బైకుపై ప్రయాణించా. ఆ అనుభవం అలాంటి ప్రాంతాల్లో ఏవిధమైన కారు అనువైనదో తెలుసుకునేలా చేసింది. అలా మొదలైన నా మొదటి ప్రాజెక్టుకు నాలుగేళ్లు పట్టింది. వందల డిజైన్లు, 20 మంది బృందంతో రాత్రనకా పగలనకా కష్టపడి 2011లో ఎక్స్‌యూవీ 500 డిజైన్ చేశా. మార్కెట్‌లో అదో హిట్ డిజైన్‌గా నిలిచింది. ఆ తర్వాత చేసిన మహీంద్ర బొలెరో నియో, ఎక్స్‌యూవీ 300, ఎక్స్‌యూవీ 700లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ వచ్చింది 'థార్' విజయంతో గుర్తింపూ తెచ్చుకున్నా. ❑

# ముఖానికి కొత్త కాంతి !

ఐస్‌క్యూబ్స్ ముఖాన్ని మెరిపిస్తాయి. ఆ క్యూబ్‌కి కొన్ని పోషకాలను జోడిస్తే.. చర్మ ఆరోగ్యమూ మెరుగుపడుతుంది..

చిక్కని కాఫీ డికాక్షన్‌ను ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచి ప్రతిరోజు ఉదయం ఈ క్యూబ్‌తో ముఖాన్ని రుద్దాలి. ఆ తర్వాత మంచినీటితో కడిగితే రోజంతా ముఖం తాజాగా, కాంతిమంతంగా



కనిపిస్తుంది. అలాగే గుప్పెడు కీరదోస ముక్కలను మిక్సీలో వేసి గుజ్జుగా చేసుకోవాలి. దీనికి రెండు చెంచాల నిమ్మరసాన్ని కలిపి క్యూబ్స్‌లో నింపి ఫ్రీజర్‌లో ఉంచితే చాలు. ఉదయాన్నే దీంతో ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ముఖచర్మం పొడిపారకుండానూ ఉంటుంది.

**తులసిలో..** గుప్పెడు తులసి ఆకులను మెత్తని ముద్దగా చేసి, అందులో రెండు చెంచాల కలబంద గుజ్జు కలిపి ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచాలి. దీంతో రాత్రి నిద్రపోయే ముందు ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ఎండ వల్ల కమిలిన భాగమంతా శరీరఛాయలో కలిసి పోతుంది. ఇందులోని యాంటీబయాటిక్ గుణాలు మొటిమలు రాకుండా కాపాడతాయి. ❑

## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# బ్రెడ్ పిజా



**కావల సినవి :** బ్రెడ్ స్లైసులు - ఆరేడు, ఉప్పు కలపని వెన్న - రెండు చెంచాలు, ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికం- ఒక్కోటి చొప్పున, చీజ్ తురుము- అరకప్పు, టిమాటో కెచప్ లేదా పిజా సాస్- పావుకప్పు, ఉప్పు, మిరియాలపొడి- తగినంత.

**తయారీ విధానం :** ముందుగా ఉల్లిపాయ, టొమటో, క్యాప్సికంలను సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఒక బ్రెడ్‌స్లైసు తీసుకుని కొద్దిగా వెన్నరాసి దానిపై టొమాటో కెచప్ లేదా పిజా సాస్‌ని టాపింగ్‌లా రాయాలి. పైన తరగి పెట్టుకున్న కూరగాయ ముక్కలు పరిచి, కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి చల్లాలి. దానిపైన తగినంత చీజ్‌ని పరవాలి. ఇలా మిగిలిన స్లైసులను కూడా చేసుకోఆలి. వీటన్నింటినీ ఓవెన్‌లో ఉంచి మూడు నాలుగు నిమిషాలు బేక్ చేస్తే సరిపోతుంది. పైన కావాలనుకంఉటే మరికాస్త మిరియాలపొడి చట్టుకోవచ్చు. ఈ పిజాలు వేడివేడిగా తింటేనే ❑

# గాలి తగిలేలా..

**తాజా పండ్లను తీసుకొచ్చి భోజనాల బల్లపై ఉంచుతాం. అవేమో రెండు రోజులకే అడుగునవి మెత్తబడుతుంటాయి. దుంపలు, ఉల్లి వంటివి ఒకే ట్రేలో సరిత్తే కుళ్లి పోతుంటాయి. ఇలా కాకూడదంటే గతంలోనే ఉట్టి విధానం సరైనదంటున్నారు ఇంటీరియల్ నిపుణులు.**

అరటిపండ్లను ఫ్రిజ్‌లో ఉంచడానికి వీలుండదు. అలాగని వేరే పండ్లతో కలిపి ఉంచితే త్వరగా పాడవుతాయి. వీటి కోసంప్రత్యేకంగా హ్యాంగింగ్ రోప్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. అలమరలకు పక్కగా గోడలకు ఏర్పాటు చేయడానికి హుక్కులు కూడా జతగా వస్తున్నాయి. అలా తగిలించిన రోప్స్‌కు అరటిపండ్ల హస్తాన్ని వేలాడదీస్తే చాలు. త్వరగా పాడవకుండా ఎక్కువ



రోజులుండే అవకాశం ఉంటుంది. అలాగే యాపిల్, నారింజ వంటివాఇని ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు ఎక్కువ చల్లదనానికి కొన్నిసార్లు మెత్తబడుతుంటాయి. కొన్నిసార్లు ఫ్రిజ్‌లో ఉంచి మర్చిపోతుంటాం. అటువంటప్పుడు పండ్లన్నీ వృథా అవుతాయి. అలాకాకుండా కంటికి ఎదురుగా కనిపిస్తే తాజాగా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు. వీటికోసం ప్రస్తుతం మార్కెట్లో ఊయల్లా అనిపించేలా ఊలుతో చేసిన క్రోషెట్స్ వస్తున్నాయి. వీటికి రెండు వైపులా ఉన్న రింగులను గోడకున్న మేకులకు తగిలిస్తే చాలు పండ్లను సర్దడానికి వీలుగా ఉంటుంది. ఇందులో ప్రతి పండుకు గాలి తగులుతూ ఉంటుంది. దీంతో ఎక్కువరోజులు తాజాగా ఉంటాయి.

**కూరగాయలను..** ఉల్లిపాయలు, టొమాటో.. బంగాళ దుంప, కంద వంటివాటిని ట్రేలో ఒకదానిపై మరొకదాన్ని ఉంచినా త్వరగా మెత్తబడతాయి. చినుకులు పడుతున్న ఈ సమయంలో ఉల్లి పాయలు త్వరగా పాడయ్యే ప్రమాదమూ లేక పోలేదు. ఇటువంటివాటిని గాలి తగిలేలా భద్రపరచే క్రోషెట్స్ వస్తున్నాయి. బాస్కెట్, లేదా సీసా ఆకారంలో వస్తున్న వీటిలో విడివిడిగా దుంపలను సర్ది వంటింట్లో వేలాడదీస్తే చాలు. ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఈ క్రోషెట్‌ఖు ఎకో ఫ్రెండ్లీగా అనిపిస్తూ వంటింటి అలంకరణలోనూ భాగమవుతాయి. ❑

# నిద్రతో ఒత్తిడి దూరం

**మానసిక ఒత్తిడిని జయించి.. ఉత్సాహంగా ఉండా లంటూ రోజూ చక్కగా నిద్రపోవాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు.**

- రాత్రిపూట ఆలస్యంగా పడుకుని ఉదయాన పొద్దెక్కాక ఆలస్యంగా లేచేవారికన్నా.. రాత్రి త్వరగా పడుకుని తెల్లవారగానే లేచేవారు ఉత్సాహంగా పనులన్నీ పూర్తిచేసుకుంటారు.
- సరైన నిద్ర మనసును శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల ఒత్తిడి దరిచేరదని వైద్యులు సూచిస్తున్నారు.
- ప్రతీరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకేసమయానికి నిద్రలేవడం అలవాటుచేసుకోవాలి. ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవాలి. దీంతో మానసిక,శారీరక సమస్యలు దరిచేంవంటున్నరు పరిశోధకులు. ❑

# తడిసినా పాడవదు !



ఆరోగ్యంపై శ్రద్ధ, ఫ్యాషన్.. ఏదైతేనేం..స్మార్ట్ వాచ్‌లను ఎంచుకుంటున్న అమ్మాయిలే ఎక్కువ. అసలే వర్షాకాలం! ఏ క్షణంలో చినుకులు పలకరిస్తాయో తెలియదు. వర్షంలో పొరపాటున తీసి, బ్యాగులో పడేయడం మర్చిపోయామో పాడైనట్లే, అంతంత ధరలు పెట్టి కొన్న వస్తువు పాడైతే ఎవరికైనా బాధే కదా! అందుకే వచ్చాయీ వాచ్ ప్రొటెక్టివ్ కవర్లు టెంపర్డ్ గ్లాస్ ఉన్న ఈ చిన్న పెట్టెలాంటి పరికరాన్ని వాచ్‌కి అవరిస్తే చాలు. నీటి నుంచి గడియారానికి రక్షణ కవచంలా మారుతుంది. పొరపాటున తడిసినా ప్రమాదం ఉండదు. భిన్న రంగుల్లోనూ దొరుకుతున్నాయి. కావాలనిపిస్తే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

# ఇంట్లోనే వ్యాయామం ..

**స్పాట్ జాగింగ్ ..** జాగింగ్ తెలుసు కదా! దాన్ని ఒకే ప్రదేశంలో నిల్చొని చేయడమన్న మాట. కాళ్లతోపాటు చేతులనీ కదపాలి. దీన్ని అరగంట చేస్తే 215 కేలరీలు కరుగుతాయట.

**యోగా..** దీంతో శరీరంతోపాటు మానసిక ఆరోగ్యం అదనం. శరీరమూ ఫ్లెక్సిబుల్‌గా తయారవుతుంది. పైగా ఇంట్లోనే చేయొచ్చు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలను ప్రయత్నించండి. ఆరోగ్యం, రోజంతా ఉల్లాసం.



**స్ట్రెంత్ ట్రైనింగ్..** రెండు లీటర్ వాటర్ బాటిళ్లను నీటితో నింపేయండి. రెండు చేతుల్లో వాటినిపైకి ఎత్తి ఉంచండి. కుర్చీలో కూర్చున్నట్లుగా ఉండి రెండు చేతులతో రెండు బాటిళ్లను కాళ్లపై పెట్టకుండా 30 సెకన్ల పాటు ఉండండి. ఇవీ ఎముకల్నీ దృఢపరిచేవే! రోజు మొత్తంలో ఎప్పుడు వీలు కుదిరినా చేస్తుంటే 200 కేలరీల వరకూ ఖర్చు అవుతాయట.

**ప్లాంక్ :** బోర్లా పడుకోవాలి. మోచేతులు, అరి కాళ్లను ఆధారంగా చేసుకొని శరీరం మొత్తాన్నీ పైకి లేపి ఉంచాలి. 30 సెకన్లు అలా ఉండటానికి ప్రయత్నించాలి. ఓ పది సెట్లు చేయాలి! రోజులు గడిచేకొద్దీ సమయాన్ని క్రమంగా పెంచు కుంటూ వెళితే సరి. 100 కేలరీలు కరుగుతాయి. అదనంగా పొట్ట వద్ద కొవ్వు కరుగుతుంది. వెన్నెముక గట్టి పడుతుంది.



**తాడాట :** ఎముకలకే కాదు.. గుండె ఆరోగ్యానికీ ఇది మేలంటారు నిపుణులు. పిరుదులు, నడము దగ్గర పేరుకున్న కొవ్వునీ కరిగించేస్తుంది. 30 నిమిషాలు చేస్తే 280 కేలరీలు దూరం చేసుకోవచ్చు. ❑

# ఆంజనేయుడికి సిందూరం

ఆంజనేయుడికి చేసే అర్చనలో భాగంగా స్వామి విగ్రహ దేహానికి సిందూరం పూసే ఆచారం బాగా ప్రచారంలో ఉంది. సిందూరం ఆంజనేయుడికి ఎందుకు ప్రీతిపాత్రమనే విషయాన్ని రామాయణగాథ మనకు తెలియ జేస్తుంది. రామరావణ సంగ్రామం జరుగుతున్నప్పుడు ఓ సందర్భంలో.. శ్రీరాముడు ఆంజనేయుడి భుజాలపై ఎక్కి యుద్ధం చేశాడు. ఆనాటి యుద్ధంలో రావణుడు సంధించిన బాణాలు ఆంజనేయుడికీ తగిలాయి. హనుమ ఒళ్లంతా రక్తసిక్తమైంది. అయినా ఏ మాత్రం చలించకుండా ధృడదీక్షతో నిలబడ్డాడు హనుమ. ఆ సమయంలో ఆంజనేయుడి దేహం 'పూచిన మోదుగచెట్టు వలె ఉంద'ని వాల్మీకి మహర్షి వర్ణించారు. తన స్వామికోసం రక్త మోడటం హనుమకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తినీ కలిగించింది. అర్చనలో భాగంగా భక్తులు తనకు సిందూరం పూస్తే ఆనాటి సంఘటన తలపులోకి వచ్చి పవనసుతుడు ఎంతగానో ప్రసన్నుడు అవుతాడట. అందుకే ఆంజనేయునికి 'సిందూరం'పూసే 'ఆచారం' లోకంలో ప్రచారమైంది. అంతేకాదు, ఎర్రని రంగు పరాక్రమానికీ, పవిత్రతకూ, త్యాగానికి సంకేతం. ఈ గుణాల సమ్మేళనమే హనుమంతుడు. కనుక అర్చన చేసే సమయంలో సిందూరం పూసే విధానం వాడుకలోకి వచ్చింది. ❑



ఆధ్యాత్మికం

# వర్షాకాలంలో పిల్లల జాగ్రత్తలు

**చిరు జల్లులతో పాటు బోలెడు వ్యాధులను కూడా తనతో తీసుకొస్తుంది వర్షాకాలం. వాతావరణంల తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. మన సంగతి పక్కన పెడితే రోగనిరోధక శక్తి తక్కువగ ఉన్న పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. మరోవైపు కరోనా కాచుక్కూర్చున్న ప్రస్తుత తరుణంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్యులు.**

**పిల్లలను ఇలా కాపాడుకుందాం !**

వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తే ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

- పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్ ఎక్కువగా తినిపించాలి.
- కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.
- మసాలాలు, ప్రాసెస్డ్, ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి. వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారనికే ప్రాధాన్య మివ్వాలి.
- భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి.
- ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.
- దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.
- కూలర్లు, పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.
- ఇంట్లోని చెత్తను ఏ రోజుకారోజు బయట పడేయాలి.
- తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.
- ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.
- వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంట్యూ, న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు.
- కరోనా నుంచి రక్షణ పొందేందుకు మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలను పిల్లలు పాటించేలా చేయాలి. ❑





# అల్కరాజ్‌పై జకోవిచ్ విక్టరీ

## చొక్కా చించుకుని మరీ జకో సంబరాలు

**సిన్సినాటి:** టెన్నిస్ దిగ్గజం వరల్డ్ నంబర్2గా ఉన్న టెన్నిస్ ప్లేయర్ సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్ సంహాగర్జనచేసాడు. చొక్కా చింపేసుకుని మరీ విజయం సంబరాలుచేసుకున్నాడు. సిన్సినటి ఓపెన్ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించిన అనంతరం జకో ఈ తరహా వేడుకలు చేసుకున్నాడు. 35 రోజులకిందట వింబుల్డన్ 2023 ఫైనల్‌లో అల్కరాజ్‌చేతిలో ఎదురైన పరాభవాన్ని గుర్తుచేసుకుంటూ విజయానందంతో ఊగిపోయాడు. 3గంటల 49 నిమిషాలు సాగిన ఫైనల్‌లో జకోవిచ్ 5-7, 7-6, 78-6 తేడాతో అల్కరాజ్‌ను ఓడించి తన ఏటిపి మాస్టర్స్ 1000 టైటిల్స్ సంఖ్యను 39కి పెంచుకున్నాడు. ఈమ్యాచ్ ఐటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా రికార్డయింది. రోజర్ ఫెదరర్ మార్డీ ఫిష్ మధ్య 2010లో జరిగిన మ్యాచ్ 2.49 నిమిషాలుజరిగింది. మ్యాచ్‌కు ముందువరకూ ఎటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా ఉంది. జకోవిచ్, అల్కరాజ్ కొదమ సింహాల్లా పోరాడి అభిమానులకు అసలుసిసలు టెన్నిస్ మజాను అందించారు. జకో ఛాంపియన్‌షిప్ పాయింట్‌వరకూ వచ్చి వెనకబడిపోయాడు. అయితే ఎట్టకేలకు విజయం జకోనే వరించింది. ఓటమి అనంతరం వరల్డ్‌నంబర్ ప్లేయర్ అల్కరాజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. అదేసమయంలో జకోవిచ్ విజయగర్వంతో ఊగిపోయాడు.

# డిడిసిఎకు కెకెఆర్ కెప్టెన్‌నితీష్‌రాణా గుడ్‌బై

## యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టిన యువ బ్యాటర్



**కోల్‌కత్తా:** టీమిండియా క్రికెటర్ ఐపిఎల్ 2023లో కెకెఆర్‌ఫ్రాంఛైజీ కెప్టెన్, 29 ఏళ్ల నితీష్‌రాణా సంచలన నిర్ణయం ప్రకటించాడు. తన సొంత రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఢిల్లీఅండ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌తో పదేళ్ల అనుబంధాన్ని తెంచేసుకున్నాడు. తదుపరి దేశవాళీ సీజన్‌నుంచి యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టాలని నిర్ణయించుకున్నాడు. ఆతడికి డిడిసిఎ నుంచి నిరభ్యంతర ధృవీకరణ కూడా లభించింది. రాణాకు ఢిల్లీ అసోసియేషన్‌తో అధికారికంగా అనుబంధం తెగిపోయినట్లయింది. త్వరలోప్రారంభం అయ్యే యుపిటి20 లీగ్‌తో రాణా యుపి క్రికెట్‌అసోసియేషన్‌తో జతకడుతున్నాడు. ఈ లీగ్ ప్రారంభసీజన్‌లో రాణా నోయిడబా సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. టీమిండియా తరపున ఒక వన్డే, రెండు టి20లు ఆడిన రాణా 2011లో ఢిల్లీ తరపున అరంగేట్రంచేసి 40కిపైగా ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు, 50కిపైగా లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 100కిపైగా టి20లు ఆడాడు. రాణా తన దేశవాళీ కెరీర్‌లో మొత్తం తొమ్మిదిసెంచరీలు, 46 అర్థసెంచరీలుసాధించాడు. ఢిల్లీ అసోసియేషన్‌తో తనకు సహకరించిన ప్లేయర్లు,సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాళ్లకోసం సన్‌రైజర్స్ టాలెంట్ హంట్!




**చెన్నై:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెడీ అవుతోంది. టీమ్‌నుప్రక్షాళన చేస్తున్న ఆరెంజ్ ఆర్మీ డిసెంబరులోజరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. కొత్త హెడ్‌కోచ్,న్యూజిలాండ్ డేనియల్ వెటోరి పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకుభారం అయిన ఆటగాళ్లను వదిలేస్తున్న ఆరెంజ్ ఆర్మీ రిలీజ్‌చేసే వారి జాబితాను ఇప్పటికే రెడీచేసింది. హ్యారిబ్రూక్‌తోపాటు మయాంక్ అగర్వాల్‌ను వదులుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధం అవుతోంది. ఇద్దరినీ వదులుకుంటే ఆరెంజ్ ఆర్మీకి 21.5 కోట్ల డబ్బు ఆదా అవుతోంది. టీమిండియా యువ స్టార్లపై ఆతను కన్నేసినట్లు జట్టు ప్రతినిధులు చెపుతున్నారు. హైదరాబాద్ స్టార్ తిలక్‌వర్మతోపాటు శుభ్‌మన్‌గిల్, పృథ్వీషాలను కొనుగోలుచేసేందుకు వెటోరి వ్యూహం అమలుచేస్తున్నాడు. ముగ్గురిలో ఒకరిని తీసుకున్నా జట్టుకు ఎంతో ఉపయోగమని చెపుతున్నాడు. శుభ్‌మన్‌గిల్,పృథ్వీషాలు తమ ఫ్రాంఛైజీలు వీడతారని ప్రచారం వస్తోంది. వీరికి భారీ ఆఫర్‌ఇచ్చి జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. శుబ్‌మన్‌గిల్‌కెప్టెన్సీ ఆఫర్‌కోసంచూస్తున్నాడు. దీనితో అలర్ట్ అయని సన్‌రైజర్స్ ఆతడిని రప్పించేందుకు ప్రయత్నాలుచేస్తోంది. అయితే సన్‌రైజర్స్‌కు పంజాబ్‌కింగ్స్‌నుంచి పోటీ వస్తోంది. గిల్ పంజాబ్ వ్యక్తికావడంతో లోకల్‌సెంటిమెంట్‌తో ఆతడిని జట్టులోకి తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ట్రేడింగ్ విండోద్వారా ఈ ఇద్దరి ఆటగాళ్లకోసం సన్‌రైజర్స్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. తిలక్‌వర్మ స్టార్‌క్రికెటర్‌గా రాణించడంతోముంబయి ఇండియన్స్ వదులుకోదు. వెటోరీ సత్తాకలిగిన కుర్రాళ్లకోసం టాలెంట్‌హంట్ చేస్తున్నాడు.

# ఐర్లాండ్ సిరీస్‌లో త్రీ ఇండియన్స్ వేస్ట్!

## ఆటతీరుపై నెటిజన్ల ఫైర్




**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరిగిన టి20 సిరీస్‌లో భారత్‌జట్టు అద్భుతంగా ఆడింది. ఇంకోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో మ్యాచ్‌లో కొందరుటీమిండియా ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. వాషింగ్టన్‌సుందర్ ఏమాత్రం రాణించలేకపోయాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వచ్చిన ఆతడు ఈ సిరీస్‌లో కీలకం అనుకుంటే నిరాశపరిచాడు. ఇక శివమ్‌దూబె పరిస్థితి కూడా అంతే. రెండో టి20లో దూబెకు టీమిండియా కొంత అన్యాయంచేసింది. స్పిన్ సమర్థంగా ఎదుర్కొనే దూబేను చివరివరకూ బ్యాటింగ్‌కు దింపలేదు. చివరిలోపేసర్లు వచ్చాక ఆతడు బరిలోకి దిగాడు. అప్పటికీ బ్యాట్‌తోరాణించాడు. కొంతముందు వస్తే క్రీజులో చెలరేగేవాడే. బౌలింగ్‌లో దూబే ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రెండు సిక్సర్లుఇచ్చిన తర్వాత తడబడ్డాడు. రెండు విభాగాల్లో మరింతగా రాణించాల్సి ఉంది. విండీస్‌టూర్‌లో అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐర్లాండ్‌లో మాత్రం చతికిల బడ్డాడు. తొలిమ్యాచ్‌లో గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు రెండో మ్యాచ్‌లో కూడా పెద్దగా రాణించలేదు. ఒకే ఒక్కపరుగుచేసి ఔట్ అయ్యాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ షార్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. ఆతడి ఆటతీరుచూసిన ఫ్యాన్స్ ఆతడికి జట్టులో చోటు దండగ అని పోస్టులుపెట్టారు. షార్ట్ బాల్స్ ఫేస్‌చేయడంలో తిలక్ కొంతకాలంగా తడబడుతున్నాడు. ఆసియా కప్‌కు ఎంపికైన ఆనందంలో అయినామూడో మ్యాచ్‌లో తిలక్‌సత్తా చాటతాడేమో చూడాలి.



# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

## జట్టును ప్రకటించిన బిసిసిఐ సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. ఈమెగా ఈవెంట్‌కు 17 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్‌నేతృత్వంలోని సెలక్షన్ కమిటీప్రకటించింది. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, అయ్యర్‌లకు ఆసియాకప్‌కోసం ఎంపికచేసిన జట్టులో చోటుకల్పించారు. అంతేకాకుండా ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తిలక్‌వర్మను కూడా తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్ సిరీస్‌లో ఉన్న ప్రసిద్‌కృష్ణకు కూడా జట్టులో స్థానం దక్కింది. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్‌కు మాత్రం జట్టులో స్థానం లభించలేదు. ఆతడిని స్టాండ్‌బై ప్లేయర్‌గాఎంపికచేసారు. సోమవారం ఢిల్లీలోజరిగిన సెలక్షన్‌కమిటీ సమావేశంలో ఆసియాకప్ పాల్గొనే జట్టును ఖరారుచేసారు. ఈ ఏడాది ఆసియాకప్ శ్రీలంక, పాకిస్తాన్ వేదికలుగా ఆసియాకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఆగస్టు 30 పాకిస్థాన్‌నేపాల్‌మధ్య మ్యాచ్‌తో టోర్నీ షురూ అవుతుంది. టీమిండియా తన తొలిమ్యాచ్ శ్రీలంక వేదికగా సెప్టెంబరు రెండున పాక్‌తో తలపడుతుంది. ఇక టీమ్‌పరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, హార్థిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, కుల్‌దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణ, స్టాండ్‌బై ప్లేయర్‌గా సంజూశాంసన్‌లను ఎంపికచేసినట్లు సెలక్షన్‌కమిటీ ప్రకటించింది.

# ఎమోజీలతో స్పిన్నర్ చాహల్ ఉద్వేగం!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023లో చోటు దక్కకపోవడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భిన్నంగా స్పందించాడు. సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తంచేసాడు. ఎమోజీలతోనే తనబాధను వ్యక్తంచేసిన చాహల్ సెలక్టర్లతోపాటు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు సవాల్ విసిరాడు. కారుమబ్బులను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయిస్తాడని ఎమోజీలతో గుర్తుచేసాడు. తాను కూడా నేలకు కొట్టిన బంతిలా జట్టులోకి దూసుకొస్తానని సవాల్ విసిరాడు. ఆసియాకప్ 2023కోసం ఎ ంపికచేసిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత్‌సెలక్షన్‌కమిటీప్రకటించింది. తిలక్‌వరక్మతోపాటు గాయాలతో రికవరీ అయి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయష్‌అయ్యత్, కేఎల్‌రాహుల్‌కు ప్లేస్ ఇచ్చిన సెలక్టర్లు చాహల్‌ను మాత్రం పక్కనపెట్టారు. చాహల్‌పై వేటువేసి అక్షర్‌పటేల్‌నెంపికచేసారు.స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటిచ్చారు. చీఫ్ సెలక్టర్ అగార్కర్‌మాట్లాడుతూ బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన అక్షర్‌పటేల్‌ను ఎంపికచేసేందుకు మణికట్టు స్పిన్నర్‌ను పక్కనపెట్టామన్నాడు. పటేల్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోకూడా సత్తాచూపించాడని అందుకే ఆతడిని ఎంపికచేసామని అగార్కర్ చెప్పాడు. రోహిత్‌శర్మ మాట్లాడుతూ చాహల్‌తోపాటు అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లకు టీమిండియా తలుపులు తెరిచే ఉన్నాయన్నాడు. చాహల్‌కోసం ఒక పేసర్‌ను పక్కనపెట్టలేని పరిస్థితి. ఆసియాకప్ 2023జట్టులో 17 మందికిమాత్రమే చోటుంది. అందుకే చాహల్‌ను తీసుకోలేకపోయామని చెప్పాడు. చాహల్ పోస్టును 2018లో రోహిత్‌కూడా ఇలాగే ట్వీట్‌చేసాడని ఫ్యాన్స్ రెండు పోస్టులతో మళ్లీ రీపోస్టులు పెట్టారు.

# చైనాలో 40 యేళ్ల వృద్ధి రివర్స్‌గేర్

**చైనా, ఆగస్టు 21:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న చైనా ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అనేక నివేదికలు పేర్కొంటున్న విషయం విదితమే. అమెరికా మీడియా సంస్థ వాల్‌స్ట్రీట్ జనరల్ కూడా తాజాగా ఇదే విధమైన అంచనా వేసింది. సిద్ధంగా ఉన్న 'టైమ్ బాంబు'లా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన తరుణంలోనే ఈ కథనం వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలోకి ప్రవేశిస్తోందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జనరల్ తన ప్రత్యేక కథనంలో పేర్కొంది. ప్రతికూల జనాభా సరళి, అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలతో సంబంధాలు దెబ్బ తినడం వంటి అంశాలు వాణిజ్యం, విదేశీ పెట్టుబడులను ప్రమాదంలో పడేస్తున్నాయని డబ్ల్యూఎస్‌జె అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థ బలహీనత ప్రభావం దీర్ఘకాలం ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశ 'ఆర్థిక నమూనా' పేలిపోయిందని తెలిపింది. చైనా ఆర్థిక చరిత్రలోనే అత్యంత భారీ మార్పును చూస్తున్నామని ఆర్థిక సంక్షోభాల వ్యవహారాల్లో నిపుణులైన కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అడమ్ టూజ్ పేర్కొన్నట్లు డబ్ల్యూఎస్‌జె పేర్కొంది. బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ డేటా ప్రకారం,



ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని 40యేళ్లుగా కొనసాగిస్తోన్న వృద్ధి నమూనా విఫలమైపోయిందని పేర్కొంది. జనాభా, ఆర్థిక సమస్యలు, చైనాను 'పేలడానికి చైనా ప్రభుత్వం దాని ఆధీనంలోని సంస్థలు కలిపి తీసుకున్న రుణాలు ఆ దేశ జిడిపిలో 300 శాతానికి పెరిగాయని తెలిపింది. పవర్ కారిడార్ల విషయానికి వస్తే, గత దశాబ్ద వృద్ధి నమూనా దాని పరిమితులకు చేరుకుందని సీనియర్ అధికారులు గుర్తించినట్లు పేర్కొంది.

# రికార్డుస్థాయికి ఇపిఎఫ్ఒ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జూన్ నెలలో అత్యధికంగా వీరి సంఖ్య ఉన్న సంస్థ ప్రకటించింది. ఆగస్టు 2022 తర్వాత అత్యధికంగా మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య జూన్ నెలలో 11 లక్షలు చేరినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంఖ్య మే నెలలో 9.2 లక్షల మంది ఉద్యోగులు ఇపిఎఫ్‌లో చేరారు. ఇక్కడ విశేషం ఏమిటంటే, ఇపిఎఫ్ఒలో తొలిసారిగా 0.28 మిలియన్ల మంది మహిళా సభ్యులు చేరినట్లు డేటా వెల్లడించింది. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన కొత్త మహిళా సభ్యుల శాతం గత 11 నెలల్లో అత్యధికంగా ఉంది. ఇపిఎఫ్ఒ పేరోల్ డేటా ఆర్థిక వ్యవస్థలో అధికారిక రంగ ఉద్యోగ సృష్టికి అధిక ఫ్రీక్వెన్సీ కొలతగా పరిగణించబడుతుంది.




2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్ధభాగంలో ఇపిఎఫ్ఒలో కొత్తగాప్రవేశించిన వారి సంఖ్య 10 లక్షల కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా చేరిన సభ్యుల్లో 18–25 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నెలలో జోడించబడిన మొత్తం కొత్త సభ్యుల్లో 57.87శాతం ఉన్నారు. వీరు దేశంలోని సంఘటిత రంగ వర్క్‌ఫోర్స్‌లో చేరిన మొదటిసారి ఉద్యోగార్థులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇపిఎఫ్ఒ జూన్ 20123లో 17.8లక్షల మంది సభ్యులను నికరంగా జోడించింది. అలాగే డేటా ప్రకారం సుమారు 12.6 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. వీరు ఇపిఎఫ్ఒ సరికొత్త రికార్డులు తమ ఉద్యోగాలను మార్చుకున్నారని ఇపిఎఫ్ఒ వెల్లడించింది. 3,491 సంస్థలు ఈ నెలలో తమ మొదటి ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రసీదుని పంపడం ద్వారా తమ ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతను పొడిగించాయని డేటా వెల్లడించింది.

# 22 యాప్‌లపై గూగుల్ వేటు

**వాషింగ్టన్, ఆగస్టు 21:** మాల్‌వేర్ దాడుల నుంచి యూజర్లకు భద్రత కల్పించేందుకు డెవలప్ పాలసీని పాటించని యాప్‌లను ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే మరో 22 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు గూగుల్ ప్లేస్టోర్ నిబంధనలకు విరుద్ధంగా డేటా సేకరించడంతోపాటు, యూజర్ అనుమతి లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసి ప్రకటనలు స్క్రోల్ చేయడం వంటివి చేస్తున్నారని మెకాఫే సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. దీనివల్ల యూజర్ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా తగ్గిపోవడంతో పాటు, మొబైల్ డేటా కూడా ఖాళీ అవుతుందని వెల్లడించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి తొలగించిన వాటిలో లైవ్ టివి, మ్యూజిక్ డౌన్‌లోడ్, డిజిటల్ గిఫ్టింగ్, కొరియన్ లైవ్ టివి, ఆన్‌లైన్ లైవ్ టివి, ఉచిత మ్యూజిక్ రింగ్‌టోన్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ కేటగిరి యాప్‌లు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు ఈ యాప్‌లను సుమారు 2.5 మిలియన్ మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్‌ల నుంచి వీటిని తొలగించాలని సూచించింది. ప్లేస్టోర్ నుంచి తొలగించిన యాప్‌ల వివరాలు కంపోజ్ మ్యూజిక్ విత్ ఇన్‌స్ట్రుమెంట్స్, ట్రాట్ మ్యూజిక్ బాక్స్, ఏటి ప్లేయర్, మ్యూజిక్ ప్లేయర్-ఆడియో ప్లేయర్, పబ్‌జీ మొబైల్, ఎమ్‌మ్యూజిక్, ఆన్‌ఎయిర్ ఎయిర్‌లైన్ మేనేజర్, లైవ్‌ప్లే, స్క్రీమ్‌కర్ లైవ్ స్ట్రీమింగ్, వాచ్ రియల్‌టైమ్ టివి డిఎంబి, కామ్ ఆన్‌ఎయిర్, ఆల్ ప్లేయర్, రింగ్ టోన్ ఫ్రీ మ్యూజిక్, బారో, న్యూలైవ్, బారోటివి, బారో, మ్యూజిక్ డౌన్‌లోడర్, మ్యూజిక్ బడా, జిహో సాఫ్ట్ మొబైల్ రికవరీ యాప్, డిఎంబి యాప్‌లున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై,ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, కొనుగోళ్ల మద్దతుతో సోమవారం రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావం మన మార్కెట్లపై పడింది. దేశీయంగా ఐటి సహా అన్ని రంగాల షేర్లూ రాణించాయి. దీంతో సెన్సెక్స్ 65వేల పాయింట్ల ఎగువన ముగియగా, నిఫ్టీ 19,400 స్థాయికి కాస్త దూరంలో ముగిసింది. చివరికి సెన్సెక్స్ 267.43 పాయింట్లు లాభపడి 65,216.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 83.45 పాయింట్లు లాభపడి 19,393.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.11గా ఉంది.




బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్ ఎక్చేంజీల్లో సోమవారం లిస్ట్ అయింది. ఉదయం బిఎస్ఇలో 1.20 శాతం పెరిగి రూ.265 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.262 వద్ద ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత ఇంట్రాడేలో 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌కు చేరింది. చివరికి బిఎస్ఇలో రూ.251.75 వద్ద, ఎన్ఎస్ఇలో 248 రూపాయల వద్ద షేర్లు ముగిసాయి.

# 120% పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఈ యేడాది రెండో త్రైమాసికంలో దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి 120శాతం నమోదైంది. హైబ్రిడ్ వాహనాలు 400 శాతం పెరిగాయని సోమవారం ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సిబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) నివేదిక ప్రకారం వాహనాల్లో అత్యాధునిక టెక్నాలజీ అయిన అడ్వాన్స్‌డ్ డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఎడిఎఎస్) వినియోగం గతేడాది కంటే 350శాతం అధికంగా ఉండడం వల్ల ఈవీల వృద్ధిగణనీయంగా పెరుగుతోందని సిఎంఆర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో కనెక్టెడ్ ఫీచర్ల వినియోగం భారీగా పెరగడం కూడా ఇందుకు దోహదపడింది. ఇదే సమయంలో కార్ల తయారీ కంపెనీలు కూడా వేగంగా కొత్త మోడళ్లను విడుదల చేస్తూ వినియోగదారులను ఈవీ వైపు మారేందుకు సహకారం అందిస్తున్నాయి. ఇటీవల కార్లతయారీ




కంపెనీ లు లెవల్-2 ఎడిఎఎస్ ఈవీలను మార్కెట్లో విడుదల చేయడంపై దృష్టి సారించాయి. ఇందులో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ సెంటరింగ్, ఆటోమేటెడ్ లే ఛేంజ్ వంటి కొత్త ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు టయోటా, మారుతీ సుజుకి, హోండా మోటార్స్ సహా పలు కంపెనీలు హైబ్రిడ్ వాహనాలను విడుదల చేస్తూ మెరుగైనవృద్ధిని సాధిస్తున్నాయి. ఈ యేడాది చివరి నాటికి 5 శాతానికిపైగా ప్యాసింజర్ వాహనాలు పూర్తి ఎలక్ట్రిక్ విభాగంలో ఉండనున్నాయని నివేదిక పేర్కొంది.

# వాణిజ్యం

## ఢిల్లీ హైకోర్టులో గూగుల్‌కు ఊరట..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** గూగుల్ అందిస్తున్న సేవల్లో వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే ఓ విభాగం పేమెంట్‌సర్వీసెస్. 'గూగుల్ పే' ద్వారా ఇండియాలో యుపిఐ ఉపయోగించి చెల్లింపులు జరిపేందుకు యూజర్స్‌ను ఈ యాప్ అనుమతిస్తోంది. అయితే గూగుల్ పే ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. గోప్యతా నిబంధనలను గూగుల్ పే ఉల్లంఘిస్తోందంటూ ఢిల్లీ హైకోర్టులో రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలయ్యాయి. అయితే వీటిని న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో టెక్ దిగ్గజానికి ఉపశమన లభించినట్లయింది. పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా గూగుల్ పే అనధికార




కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అభిజిత్ మిశ్రా అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. పిఎస్ఎస్ సహా ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారం పొందిన ఎంటిటీల జాబితాలో గూగుల్‌పే లేదని వాదించారు. తద్వారా ఈ సేవలు అందించేందుకు అవసరమైన పూర్తిస్థాయి పర్మిషన్ కూడా లేదన్నారు. అయితే ఈ పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు. గూగుల్ పే అనేది కేవలం థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్ మాత్రమేనని పేర్కొన్నారు. అందువల్ల దీనికి చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం ప్రకారం ఆర్‌బిఐ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. కాబట్టి ఈ పిటిషన్ పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెప్పారు. భాగస్వామ్య బ్యాంకులకు పెద్ద మొత్తంలో కస్టమర్ బేస్‌ను అందించేందుకు గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ రూపొందించబడినట్లు ధర్మాసనం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.